



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 308 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | బుధవారం 13 ఆగస్టు 2025 | పేజీలు : 12 | వెల : 2/-




# రైతుల సమస్యలకు పరిష్కారం

- రిటర్నబుల్ ప్లాట్లపై ఇబ్బందుల్లేకుండా చర్యలు
- మాస్టర్‌ప్లాన్ ప్రభావితం కాకుండా ఆయా సమస్యలు పరిష్కరించండి
- అధికారులకు చంద్రబాబు ఆదేశం... రాజధాని నిర్మాణాలపై సమీక్ష
- పెద్ద ప్రాజెక్టులు సీబీఎన్ సమర్థవంతంగా మాత్రమే చేయగలరని ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి గడ్కరీ చెప్పారు.. విశ్వసనీయతను నిలబెట్టుకోవాలని అధికారులకు సూచన

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

'రిటర్నబుల్' ప్లాట్ల విషయంలో రాజధాని రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. అమరావతి రాజధాని కోసం భూములిచ్చిన రైతుల సమస్యలను ప్రస్తావిస్తూ 'ఆంధ్రజ్యోతి' ఇటీవల వరుస కథనాలు ప్రచురించింది. వీటిపై సీఎం చంద్రబాబు స్పందించారు. రిటర్నబుల్ ప్లాట్ల విషయంలో రైతుల విజ్ఞప్తులను పరిశీలించాలని, అయితే.. మాస్టర్ ప్లాన్ ప్రభావితం కాకుండా వాటిని పరిష్కరించాలని స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి నారాయణ.. వారం రోజుల్లోగా ఈ అంశాన్ని ఒక కొలిక్కి తెస్తామని సీఎంకు వివరించారు. గత వైసీపీ హయాంలో రాజధాని పనులు జరగకపోవడంతో నిర్మాణానికి తెచ్చిన ఇనుము, సామగ్రి తుప్పుపట్టిపోయిందని కాంట్రాక్టర్లు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. నిర్మాణం కోసం సేకరించిన ఇసుక - మిగతా2లో



# డ్రాగన్‌తో మళ్లీ విమాన బంధం!

- చైనాకు నేరుగా భారతీయ విమాన సర్వీసులు
- త్వరలో సేవలు పునరుద్ధరించనున్న ఎయిర్‌ఇండియా, ఇండిగో ఎయిర్‌లైన్స్!
- ఎట్టకేలకు నాలుగేళ్ల తర్వాత మొదలుకానున్న పౌరవిమాన సేవలు

6



# ఆధార్, ఓటర్ ఐడీలు పౌరసత్వ రుజువులు కావు!

- సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- ఇతర ధ్రువీకరణలు తప్పనిసరి
- జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యలు
- ఈసీ వాదనకు పూర్తి సమర్థన



## మహిళా ప్రయాణికుల పట్ల
# మర్యాదగా వ్యవహరించాలి
### ఆర్టీసీ అధికారులకు సీఎం దిశానిర్దేశం



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

రాష్ట్రంలోని మహిళలకు కూటమి ప్రభుత్వం అందిస్తోన్న ఉచిత ప్రయాణం (స్త్రీ శక్తి) అమలులో ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా జాగ్రత్త పడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు ఆదేశాలిచ్చారు. మహిళా ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలని స్పష్టం చేశారు. - మిగతా2లో

# ఇక పార్టీపై ఫోకస్

- నేడు టీడీపీ కేంద్ర కార్యాలయానికి చంద్రబాబు, లోకేశ్
- సంస్థాగత నిర్మాణంపై రాష్ట్ర అధ్యక్షుడు పల్లాతో చర్చలు
- మిగిలిన నామినేటెడ్ పదవుల భర్తీపైనా దృష్టి
- కార్యకర్తల పేర్లు పంపని ఎమ్మెల్యేలెవరో తనకు తెలియజేయాలని నిర్దేశం

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ ఇక నుంచి పార్టీ కార్యకలాపాలపై దృష్టి సారించనున్నారు. వారిద్దరూ బుధవారం మధ్యాహ్నం 2.30కి టీడీపీ కేంద్ర కార్యాలయానికి వస్తున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో పార్టీ కార్యకలాపాలపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించనున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి తర్వాత పొలిట్‌బ్యూరో సమావేశాలకు.. పార్టీ చేపట్టే కార్యక్రమాలపై నేతలకు దిశానిర్దేశం చేసేందుకు మాత్రమే వీరు పార్టీ కార్యాలయానికి వచ్చారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు, లోకేశ్.. సీఎంగా, మంత్రిగా పూర్తిగా ప్రభుత్వ వ్యవహారాలపైనే దృష్టి సారించడంతో సంస్థాగత పదవుల భర్తీ, నియామకాల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. మహానాడు పూర్తయి మూడు నెలలైనా సంస్థాగత ప్రక్రియ కొలిక్కి రాకపోవడం.. అటు నామినేటెడ్ పదవుల భర్తీ కూడా సాగుతుండడంతో టీడీపీ శ్రేణుల్లో ఒకింత అసంతృప్తి నెలకొంది. ఇది తెలిసి ఇక పార్టీపై - మిగతా2లో



# సభలో కొనసాగిన నిరసన సమరం

- మింతా దేవి టీషర్టులతో ప్రియాంక, ఆర్. సుధ
- విపక్షాల నినాదాలు, విమర్శలతో స్తంభించిన పార్లమెంట్
- ఆందోళనల నడుమే పలు బిల్లులకు మోక్షం..
- బిహార్‌లో 35 ఏళ్ల మహిళా ఓటరు వయసును 124 ఏళ్లుగా ఎస్‌ఐఆర్‌లో ఈసీ పేర్కొనడంపై పార్లమెంట్ ప్రాంగణంలో విపక్ష ఎంపీల నిరసన

6

## ఏజెంట్లు లేకుండానే
# ఎన్నికలు
### వైసీపీ ఏజెంట్లపై టీడీపీ నేతల దాష్టీకం

- పులివెందుల పరిధిలోని అన్ని బూత్‌లలో అరాచకం
- ఇళ్లల్లోకి చొరబడి ఏజెంట్ ఫారాలు చించివేత
- కేంద్రాల వద్దకు రానివ్వకుండా ఎక్కడికక్కడ అడ్డగింత
- బూత్‌ల్లో ఉన్న ఏజెంట్లు బయటకు గెంటివేత
- పోలీసుల సమక్షంలోనే విచక్షణారహితంగా దాడులు



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

అధికార పార్టీ ఆగడాలు.. స్వయంగా మంత్రి, ఎమ్మెల్యే అరాచకాలు.. అధికార దుర్వినియోగం.. పోలీస్ యంత్రాంగం స్వామి భక్తి సాక్షిగా ప్రజాస్వామ్యం నడివీధుల్లో అపహాస్యం పాలైంది! రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడుస్తూ.. ప్రజాస్వామ్య విలువలు, మౌలిక సూత్రాలను కాలరాస్తూ టీడీపీ కూటమి సర్కారు అక్రమాలకు పాల్పడింది. ప్రత్యర్థి పార్టీ ఏజెంట్లే లేకుండా ఏకపక్షంగా ఎన్నికలు నిర్వహించుకోవాలన్న తలంపుతో బరి తెగించింది. ఎక్కడికక్కడ ఏజెంట్లను అడ్డుకుని - మిగతా2లో

# మరో 31 నామినేటెడ్ పదవుల భర్తీ



- ఓసీలకు 6, బీసీలకు 18, ఎస్సీలకు 4,ఎస్టీకి ఒకటి, మైనార్టీలకు రెండు పదవులు
- టీడీపీకి 25, జనసేనకు 3, బీజేపీకి 2
- అమరావతి బహుజన జేఏసీకి ఒక పదవి

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఎట్టకేలకు మరో విడత నామినేటెడ్ పదవులను రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసింది. తాజాగా 31 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమిస్తూ కూటమి ప్రభుత్వం మంగళవారం జాబితా విడుదల చేసింది. ఈ జాబితాలో అమరావతి బహుజన జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ)కి ఒక పదవి దక్కింది. ఈ ఏడాది మేలో భర్తీ చేసిన నామినేటెడ్ పదవుల్లో అమరావతి జేఏసీకి రెండు పదవులు ఇచ్చారు. ప్రస్తుతం భర్తీచేసిన 31 పదవుల్లో టీడీపీకి 25, జనసేనకి 3, బీజేపీకి 2, అమరావతి బహుజన జేఏసీకి ఒకటి దక్కాయి. సామాజిక వర్గాల వారీగా చూస్తే.. బీసీలకు అత్యధికంగా 18 పదవులు దక్కాయి. - మిగతా2లో

## దక్షిణ కోస్తా, రాయలసీమలో
# భారీ వర్షాలు
### నేడు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం

2



# ఇక పార్టీపై ఫోకస్

-మొదటిపేజీ తరువాయి

పూర్తిస్థాయిలో దృష్టి సారించేందుకు చంద్రబాబు సిద్ధమయ్యారు. మంగళవారం పల్లా శ్రీనివాసరావు, టీడీ జనార్ధన్ తదితరులతో సంస్థాగత ఎన్నికల ప్రక్రియపై చర్చించారు. ఇప్పటి వరకు క్లస్టర్, యూనిట్, బూత్(సీయూబీ) స్థాయి నుంచి పార్లమెంటు స్థాయి వరకు ఎన్నికల ప్రక్రియ ఎంత వరకు వచ్చిందో వివరాలు సమర్పించాలని ఆదేశించారు. సంస్థాగత ఎన్నికల ప్రక్రియలో ఎక్కడ ఇబ్బంది వస్తోంది.. ఏ నియోజకవర్గంలో ఎమ్మెల్యేకు, పార్టీ నేతలకు సమన్వయం లోపించిందనే సమగ్ర వివరాలు తీసుకురావాలని పల్లాను ఆదేశించినట్లు సమాచారం. దీంతోపాటు నామినేటెడ్ పదవుల భర్తీలో జాప్యానికి కారణాలను కూడా బుధవారం నాటి భేటీలో చంద్రబాబు చర్చించనున్నారు. నామినేటెడ్ పదవుల కోసం ఇప్పటి వరకు పేర్లు పంపని ఎమ్మెల్యేలెవరో తనకు తెలియజేయాలని కూడా సూచించారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం జరిగిన తీరును ఆయన సమీక్షించనున్నారు. ఏ ఎమ్మెల్యే ఎన్ని రోజులపాటు తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఎమ్మెల్యేలు లేని చోట్ల ఏయే నేతలు పాలుపంచుకున్నారు.. ఎన్ని రోజులు పాల్గొన్నారనే వివరాలను కూడా తీసుకురావాలని పల్లాను కోరారు.

**మూడు సార్లే పదవిపైనా చర్చ**

గ్రామ, మండల స్థాయిలో వరుసగా మూడు సార్లు పదవులు చేపట్టిన వారిని ఆ పదవిలో కొనసాగించకూడదన్న నిర్ణయంపై కూడా పార్టీ నేతలతో చంద్రబాబు, లోకేశ్ చర్చించనున్నారు. ఈ నిర్ణయం ద్వారా వైసీపీ హయాంలో పార్టీ కోసం పోరాడిన వారికి పదవులు దక్కకుండా పోయే పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఈ నిర్ణయాన్ని అమలు చేయాల్సి వస్తే పదవులు కోల్పోయేవారికి ఇతర పదవులు తప్పనిసరిగా దక్కేలా చూడాలని, దానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో చర్చించనున్నారు.

**వినూత్నంగా జనంలోకి..**

కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యం ఇస్తూ ముందుకెళ్తోందనీ.. కానీ వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు వెనుకబడుతున్నారని చంద్రబాబు పలు సందర్భాల్లో అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చేసే మంచిని జనంలోకి తీసుకెళ్లేందుకు 'మీకోసం.. మీతో' అనే కార్యక్రమానికి రూపకల్పన చేసేందుకు టీడీపీ పెద్దలు సిద్ధమవుతున్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమానికి భిన్నంగా దీనికి రూపకల్పన చేయాలన్నది వారి ఆలోచన. అదెలా ఉండాలన్న అంశంపై బుధవారం చర్చించనున్నారు. ఈ ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటుపైనా చంద్రబాబు దృష్టి సారిస్తున్నట్లు సమాచారం.

**ఢిల్లీ బీసీ సభకు టీడీపీ మద్దతు**

టీడీపీకి బీసీలే వెన్నుముక అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఏపీ ఇన్‌చార్జి యలగాల నూకాలమ్మ యాదవ్, రాష్ట్ర అధ్యక్షుడు వై.నాగేశ్వరరావు యాదవ్ మంగళవారం అమరావతిలో సీఎంను కలిశారు. బీసీల హక్కుల సాధనకోసం ఈ నెల 18, 19 తేదీల్లో ఢిల్లీలో నిర్వహించే ఉద్యమానికి మద్దతివ్వాలని వారు సీఎంను కోరారు. మంత్రులు, ఎంపీలను కార్యక్రమానికి పంపాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన చంద్రబాబు.. బీసీల హక్కుల సాధనకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సెక్రటరీ జనరల్ వెంకట రమణరాజు, రాష్ట్ర కన్వీనర్ తిరుమలేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెంట్లు లేకుండానే ఎన్నికలు

-మొదటిపేజీ తరువాయి

పోలింగ్ బూత్‌ల దరిదాపుల్లోకి కూడా రానివ్వకుండా కట్టడి చేసి పోలీసుల సహకారంతో దాడులకు తెగబడింది. చివరకు నిస్సిగ్గుగా మహిళా ఏజెంట్లపై కూడా దౌర్జన్యాలకు ఒడిగట్టింది.

**ఏజెంట్ల ఇళ్ల వద్ద మోహరించి..**

పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఎన్నికల్లో మునుపెన్నడూ చూడని విష సంస్కృతికి అధికార టీడీపీ తెర తీసింది. దేశ చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో అసలు ఏజెంట్లే లేని ఎన్నికలు నిర్వహించి టీడీపీ పెద్దలు ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచారు. ఎన్నికల సంఘంతో పాటు పోలీసులు కూడా కళ్లు మూసుకోవడంతో ఎన్నికల నిర్వహణ పూర్తిగా తమ గుప్పెట్లో పెట్టుకున్నారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం బరిలో నిలిచిన అభ్యర్థులు తమ తరఫున పర్యవేక్షించేందుకు జనరల్ ఏజెంట్లతో పాటు బూత్‌కొకరు చొప్పున పోలింగ్ ఏజెంట్లను నియమించుకుంటారు. వీరు తమకు కేటాయించిన పోలింగ్ బూత్‌లలో ఎన్నికల నిర్వహణను పర్యవేక్షిస్తుంటారు. రిగ్గింగ్ జరగకుండా అడ్డుకోవడం, బోగస్ ఓట్లు పడకుండా నివారించడం వీరి ప్రధాన విధి. పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఎన్నికల్లో ఓటమి భయంతో వణికిపోయిన టీడీపీ పెద్దలు ఓ పథకం ప్రకారం వైఎస్సార్‌సీపీ ఏజెంట్లను పోలింగ్ బూత్‌లలోకి రానివ్వకుండా అడ్డుకున్నారు. అడుగడుగునా పోలీస్ యంత్రాంగాన్ని మోహరించి తెల్లవారుజామున 5 గంటల సమయంలో ఏజెంట్ల ఇళ్లకు వెళ్లి వారి వద్ద ఉన్న ఫారాలను చించివేసి గృహ నిర్బంధాలకు పాల్పడ్డారు. కొన్ని చోట్ల సోమవారం రాత్రి నుంచే ఏజెంట్ల ఇళ్ల వద్ద కర్రలతో పహారా కాస్తూ బయటకు రాకుండా తిష్ట వేశారు. ఎలాగోలా బూత్‌లకు చేరుకున్న ఏజెంట్లపై దాడులకు తెగబడ్డారు. బూత్‌లలో ఉన్న ఏజెంట్లను బయటకు ఈడ్చుకొచ్చి దౌర్జన్యాలకు పాల్పడ్డారు. పులివెందుల జెడ్పీటీసీ పరిధిలో 15 పోలింగ్ బూత్‌లుండగా ఏ ఒక్క చోట కూడా ఏజెంట్‌ను లోపలకు వెళ్లనివ్వలేదు. పోలీసుల సమక్షంలోనే టీడీపీ ముష్కరులు దాడులకు తెగబడుతున్నా అడ్డుకునే యత్నం చేయలేదు. కొన్ని చోట్ల అయితే పోలీసులే దగ్గరుండి వైఎస్సార్‌సీపీ ఏజెంట్లను బయటకు పంపించేశారు.

ఏకంగా అభ్యర్థినే ఇంట్లో బంధించి..

పులివెందుల వైఎస్సార్‌సీపీ జెడ్పీటీసీ అభ్యర్థి హేమంత్‌రెడ్డి స్వగ్రామమైన తుమ్మలపల్లెలో ఆయన ఇంటి చుట్టూ 150 మందికిపైగా టీడీపీ మూకలు పోగై కర్రలతో బెదిరిస్తూ బయటకు రాకుండా అడ్డుగించారు. పోలీసులు వారికి కొమ్ము కాస్తూ.. హేమంత్‌రెడ్డి బయటకు రావొద్దని, వస్తే గొడవలు అవుతాయంటూ హెచ్చరించడం విస్మయం కలిగిస్తోంది.

పోలింగ్ బూత్ ముద్దకు వెళ్లేందుకు సైతం అనుమతించలేదు. పోలింగ్ జనరల్ ఏజెంట్ బలరామిరెడ్డిది కూడా అదే పరిస్థితి. ఆయన్ను కూడా బయటకు రానివ్వలేదు. పోలింగ్ కేంద్రం వద్దకు చేరుకోవాలంటే దాదాపు 300 మందిని దాటుకొని వెళ్లాల్సిన పరిస్థితి తలెత్తింది. పోలీసులు పూర్తిగా టీడీపీ నేతలకు సరెండర్ అయ్యారు.

**బూత్‌ను ఆక్రమించి 'ఆది' అరాచకం..**

' నల్లపురెడ్డిపల్లెలో జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నేతలు బూత్‌లను ఆక్రమించారు. వైఎస్సార్‌సీపీకి చెందిన ఏజెంట్లను కూర్చోనివ్వకుండా పోలీసులు బలవంతంగా బయటకు పంపేశారు. ఏజెంట్ల ఫారాలను లాక్కుని చించేశారు.

' కనంపల్లెలో బూత్‌లలోకి ఏజెంట్లు వెళ్లకుండా వారి ఇళ్ల వద్ద టీడీపీ గూండాలు కర్రలు, రాడ్లతో మోహరించారు. ఇ.కొత్తపల్లిలో రెండు బూత్‌లను ఆక్రమించి ఏజెంట్లను అడ్డుకున్నారు.

' మోట్నూతలపల్లిలో టీడీపీ మూకలు పోలింగ్ బూత్‌కి 2 కి.మీ ముందే వాహనాలను వెనక్కి పంపేశాయి. పోలింగ్ బూత్‌లను ఆక్రమించి గ్రామంలోకి ఎవరినీ రానివ్వలేదు. వైఎస్సార్‌సీపీ ఏజెంట్లను బూత్ లోపలికి వెళ్లనివ్వలేదు. ఈ అక్రమాలను అడ్డుకున్న గ్రామస్తులపై పోలీసులు లాఠీఛార్జి చేశారు.

**మంత్రి రాంప్రసాద్‌రెడ్డి సమక్షంలో ఏజెంట్‌పై దాడి**

' ఒంటిమిట్ట మండలం చినుకొత్తుపల్లిలో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి నిబంధనలకు విరుద్ధంగా బూత్‌లోకి చొరబడ్డారు. మంత్రి హోదాలో ఉంటూ ఓ గూండా మాదిరిగా పార్టీ కార్యకర్తలతో కలిసి వైఎస్సార్‌సీపీ ఏజెంట్‌ను బయటకు లాక్కొచ్చి బట్టలూడదీసి చావబాదారు. పక్కనే ఉన్న పోలీసులు అడ్డుకోకుండా ప్రేక్షక పాత్ర వహించారు. ఇదే మండలం గాండ్లపల్లి బూత్‌లో పోలింగ్ మొదలు కాకముందే వైఎస్సార్ సీపీ ఏజెంట్లను పోలీసుల సమక్షంలోనే బయటకు గెంటేశారు. ' పులివెందుల మండలం చింతరాజుపల్లెలో ఎన్నికల బూత్‌లో వైఎస్సార్‌సీపీ ఏజెంట్‌పై దాడి చేసిన టీడీపీ నాయకులు చితకబాది బయటకు గెంటేశారు.

' నల్లగొండువారిపల్లెలోని బూత్‌లోకి వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు వెళ్లకుండా టీడీపీ గూండాలు అడ్డుకున్నారు. ఓటర్లను భయభ్రాంతులకు గురి చేస్తూ బూత్ బయట కర్రలతో స్వైర విహారం చేశారు.

' బీటెక్ రవి తమ్ముడు భరత్ ఎర్రిపల్లె పోలింగ్ బూత్‌లోకి ఏజెంట్లను రానివ్వకుండా అడ్డుకుంటున్నా పోలీసులు చోద్యం చూశారని మహిళా ఏజెంట్ వాపోయారు. ' అచ్చివెల్లిలో వైఎస్సార్‌సీపీ ఏజెంట్లను అడ్డుకున్న టీడీపీ నాయకులు బూత్‌ల నుంచి బలవంతంగా పంపేశారు. కొత్తపల్లె పోలింగ్ బూత్‌లలోకి వైఎస్సార్‌సీపీ ఏజెంట్లను అనుమతించలేదు. తుమ్మలపల్లెలో పోలింగ్ బూత్‌లను టీడీపీ నాయకులు ఆక్రమించుకొని ఏజెంట్లను బయటకు పంపేశారు.

# కోలాహలంగా తీరంగా యాత్ర






విజయవాడ, మహానగర్

స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తితో ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తి చాటుకోవాలని బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్, బీజేపీ రాష్ట్ర మైనార్టీ మోర్చా సెక్రటరీ షేక్ బాజీ, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, ఊర్మిళా నగర్ మండల అధ్యక్షులు పగడాల కృష్ణ పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు నిర్వహిస్తున్న తిరంగా యాత్ర జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం రామరాజ్యనగర్, కబేళా ఉర్దూ జూనియర్ కళాశాల నుంచి ప్రారంభమైన యాత్ర ప్రధాన రహదారి గుండా సితార వరకు సాగింది. బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్, బీజేపీ మైనార్టీ మోర్చా సెక్రటరీ షేక్ భాష, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, ఊర్మిళా నగర్ మండల అధ్యక్షులు పగడాల కృష్ణ, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, బీజేపీ నేతలు త్రివర్ణ పతాకాలు చేతబూని భారతమాతాకు జై అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర సెక్రెటరీ షేక్ భాష మాట్లాడుతూ అజాది కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా ప్రధాని మోదీ పిలుపు మేరకు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించు కొని ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా హర్ ఘర్ తిరంగా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయవచ్చన్నారు. వలస పాలనలో స్వేచ్ఛ భారతం, త్రివర్ణ పతాక రెపరెపల కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధుల ధైర్యాన్ని, కృషిని గుర్తు చేశారు. దేశ జనాభాలో 20 శాతం గా ఉన్న ముస్లిం, మైనారిటీలు ప్రధాని మోడీ పాలనలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించారని తెలిపారు. ఊర్మిళా నగర్ మండల అధ్యక్షులు పగడాల కృష్ణ మాట్లాడుతూ దేశానికి స్వా తంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా అజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ నివాసాలపై జాతీయ జెండాను ఎగరవేసి దేశభక్తిని, స్వాతంత్ర స్ఫూర్తిని, జాతి సమైక్యతను చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బీ వెంకన్న, స్టాఫ్ కృష్ణ కిషోర్, రఫీక్ ,బీజేపీ నేతలు వై విశ్వేశ్వరరావు , దేవిన హరిప్రసాద్, పచ్చిపులుసు శివప్రసాద్, రెడ్డిపల్లి రాజు, పైలా సురేష్, కందుల సుబ్రహ్మణ్యేశ్వరరావు, బెన్నా భక్తుల సోమేశ్వరరావు, దుర్బేసుల హుస్సేన్, దుర్బేసుల మీరావలి, నున్నా కృష్ణ,లింగాల అనిల్, పిట్టల గోవిందు, పెదపాటి చంద్రశేఖర్, జ్ఞాన బాలన్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలకు పరిష్కారం

-మొదటిపేజీ తరువాయి

నిల్వల్ని కూడా గత పాలకులు ఎత్తుకెళ్లారని తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం ఆ ఇసుకను భర్తీ చేయాలని మైనింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం సచివాలయంలో రాజధాని నిర్మాణ పనుల పురోగతి సహా వివిధ సంస్థలకు చేసిన భూకేటాయింపుల అంశాలపై సీఆర్‌డీఏ, ఏడీసీ అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు.

**రికార్డు టైమ్‌లో నిర్మాణం**

రికార్డ్ టైమ్‌లో రాజధాని అమరావతి నిర్మాణ పనులు పూర్తి కావాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. నిర్దేశిత గడువుకంటే ఆరు మాసాల ముందే పనుల్ని పూర్తిచేయాలని సూచించారు. ప్రపంచంలో అత్యుత్తమ నివాస నగరంగా అమరావతి నిర్మాణం జరగాలని స్పష్టం చేశారు. రాజధాని ఎల్పీఎస్ లేఅవుట్లలో అభివృద్ధి పనుల పురోగతి సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, ఉద్యోగులు, న్యాయమూర్తుల నివాస భవనాలు, రహదారులు, డక్టులు లాంటి ట్రంక్ ఇన్‌ఫ్రా, వరద నియంత్రణ పనులు జరుగుతున్న తీరుపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. రాజధానిలో ప్రస్తుతం రూ.50,552 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచామని, 74 పనులు ప్రారంభమయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. కాంట్రాక్టు సంస్థలు ఆయా పనుల్ని పరుగులు పెట్టించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అయితే, నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదని తేల్చిచెప్పారు. రాజధానిలో చేపడుతున్న నిర్మాణ పనుల పురోగతిపై సమీక్ష చేస్తానని సీఎం అన్నారు. రియల్ టైమ్‌లో పనుల పురోగతిని కూడా పర్యవేక్షిస్తామన్నారు. ఆటోపైలట్ మోడ్‌లో పనులు జరగాలని సూచించారు.

**వేగంగా అనుమతులు**

రాజధానిలో కార్యాలయాల నిర్మాణాలు చేపట్టనున్న వివిధ సంస్థలకు అనుమతులు వేగంగా ఇవ్వాలని సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. బిట్స్ పిలానీ, ఎక్స్ ఎల్ఆర్ఐ తదితర సంస్థలకు త్వరితగతిన భూమిని కేటాయించాలని సూచించారు. అలాగే, ఇప్పటి వరకు రాజధాని ప్రాంతంలో భూములిచ్చిన 72 సంస్థలు ఏ మేరకు నిర్మాణాలు చేపడుతున్నాయో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అమరావతిలో స్పోర్ట్స్ సిటీ, పర్యాటక ప్రాజెక్టులు, ఎయిర్‌పోర్టు, బయోటెక్నాలజీ, విద్యాసంస్థలు, ఆసుపత్రులు ఇలా వివిధ రంగాల్లో పెట్టుబడులు రావాల్సి ఉందన్నారు.

గాలి నాణ్యతకు ప్రాధాన్యం

కేవలం భవనాల అభివృద్ధితో మాత్రమే రాజధాని నగరం పూర్తి కాదని, ఆర్థిక కార్యకలాపాలు కూడా పెద్దఎత్తున రావాల్సి ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. నిర్మాణాలను పూర్తిచేసి రాజధాని నగరంగా విజిబిలిటీ వస్తే పెట్టుబడిదారులు వచ్చి ఆర్థికంగా పరిపుష్టం అవుతుందన్నారు. దేశంలోని అత్యుత్తమ 10రియల్ ఎస్టేట్ కంపెనీలను కూడా ఆహ్వానించి ఇక్కడ ప్రాజెక్టులు చేపట్టేందుకు అవకాశం కల్పించాలని సీఎం సూచించారు. రాజధాని నగరాన్ని గ్రీన్ ఎనర్జీ కారిడార్‌గా మార్చేందుకు విద్యుత్ వాహనాల(ఈవీ)ను ప్రోత్సహించాలన్నారు. సీడ్ క్యాపిటల్, క్యాపిటల్ సిటీ, క్యాపిటల్ ఏరియా ప్రాంతాల్లో గాలి నాణ్యత ఎలా ఉందో కూడా నమోదు చేసి వివరాలు ప్రదర్శించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

## మహిళా ప్రయాణికుల పట్ల మర్యాదగా వ్యవహరించాలి

-మొదటిపేజీ తరువాయి

రద్దీ నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలని, ముఖ్యంగా మహిళల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. శుక్రవారం నుంచి ఏపీఎస్ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం అమలుపై మంగళవారం ఆర్టీసీ అధికారులతో సీఎం సమీక్షించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు, యువతులు, థర్డ్ జెండర్లు ఉచిత ప్రయాణానికి అనుమతిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఆధార్ కార్డు చూపించి కండక్టర్ జారీ చేసే జీరో ఫేర్ టికెట్‌తో ప్రయాణించవచ్చు. స్త్రీ శక్తి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ఏపీఎస్ఆర్టీసీ యాజమాన్యం కసరత్తు పూర్తి చేసింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న బస్సులతో మొదలు పెట్టి, అవసరం మేరకు భవిష్యత్తులో కొత్త బస్సులు సమకూర్చుకోనున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. డ్రైవర్ల కొరత ఉండటంతో ఆన్ కాల్ డ్రైవర్లను నియమించుకుంటామని తెలిపారు. 'స్త్రీ శక్తి అమలులో ఎదురయ్యే సమస్యల్ని ఎప్పటికప్పుడు పరిష్కరించే వ్యవస్థను ఏర్పాటు చేయండి. బస్ స్టేషన్లన్నీ శుభ్రంగా ఉంచాలి. బస్సులు బ్రేక్ డౌన్ రాకుండా చూసుకోవాలి. జీరో ఫేర్ టికెట్లు సిద్ధం చేసుకోండి' అని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. మరోవైపు ఆటో డ్రైవర్లకు కేంద్ర ప్రభుత్వం అందిస్తోన్న పథకాలేంటి? వాటితో కలిపి రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా సహకారం అందించేందుకు సమగ్రంగా అధ్యయనం చేయాలని రవాణా శాఖ అధికారుల సమీక్షలో సీఎం ఆదేశించారు.

## దక్షిణ కోస్తా, రాయలసీమలో భారీ వర్షాలు

అమరావతి

ఉపరితల ఆవర్తనం ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. మంగళవారం ప్రకాశం జిల్లా మద్దిపాడులో అత్యధికంగా 9.3 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. కాకినాడ జిల్లా కోటనందూరులో 7.6, సామర్లకోటలో 7.2, అల్లూరి సీతారామరాజు జిల్లా కరిముక్కిపుట్టిలో 6.8, ప్రకాశం జిల్లా కొత్తపట్నంలో 5.9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. వాయవ్య బంగాళాఖాతంలో బుధవారం అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో వచ్చే రెండు రోజులు కోస్తాంధ్రలో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని.. శనివారం వరకు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లకూడదని హెచ్చరించింది. పిడుగులతో కూడిన వర్షాల నేపథ్యంలో ప్రజలు చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, హోర్డింగుల వద్ద ఉండవద్దని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. ఇప్పటికే ప్రభావిత జిల్లాల అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. బుధవారం పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, తూర్పుగోదావరి, నంద్యాల జిల్లాల్లో కొన్నిచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలకు ఆస్కారముందన్నారు.

## మరో 31 నామినేటెడ్ పదవుల భర్తీ

-మొదటిపేజీ తరువాయి



ఎస్సీలకు నాలుగు, మైనార్టీలకు రెండు, ఎస్టీలకు ఒకటి కేటాయించారు. గతేడాది జూన్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల తర్వాత తొలి విడతగా సెప్టెంబరు 24న నామినేటెడ్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టింది. తొలి విడతలో 20 కార్పొరేషన్లకు ఛైర్మన్లను నియమించింది. 2024 నవంబరులో 59 కార్పొరేషన్లకు, 2025 మే 11న మరో 22 కార్పొరేషన్లకు ఛైర్మన్లను నియమించింది. తాజా నియామకాలతో కలిపి ఇప్పటివరకు 132 కార్పొరేషన్లకు ఛైర్మన్లను నియమించినట్లయింది.

# విశ్వ వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

బుధవారం 13 ఆగస్టు 2025






www.viswamvoice.com

# ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత
- సమష్టి కృషితో యూనివర్సిటీ విలువలు కాపాడదాం
- వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ
- నన్నయ వర్సిటీలో యాంటీ ర్యాగింగ్ వీక్

**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆనందంగా జీవితాన్ని గడపాలని, ఇతరులను ఇబ్బందికి గురిచేయాలని, బాధపెట్టాలనే మానసిక రుగ్మతే ర్యాంగింగ్ అని, ర్యాగింగ్ కు పాల్పడితే చర్యలు తప్పవని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత అన్నారు. మంగళవారం ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎన్టీఆర్ కన్వెన్షన్ సెంటర్ లో యాంటీ ర్యాగింగ్ వీక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత, వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ హాజరై విశ్వవిద్యాలయ ప్రాంగణంలో మొక్కను నాటారు. జ్యోతి ప్రజ్వలన చేసి, నన్నయ విగ్రహానికి పూలమాల వేసి యాంటీ ర్యాగింగ్ వీక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో విద్యార్థులతో మమేకం కావడం ఎంతో ఆనందంగా ఉందని, విద్యార్థులకు చట్టలపై అవగాహన కల్పించడానికి, విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపడానికి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలియజేశారు. విద్యాలయాల లో చక్కని ఆనందకరమైన వాతావరణం ఉండాలని, దానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. సీనియర్ విద్యార్థులు మీ జూనియర్లకు ఆదర్శప్రాయులుగా ఉండాలన్నారు. మీ మార్గదర్శకత్వం వారి విద్యా ప్రయాణాన్ని రూపొందిస్తుందని చెప్పారు. భయం







ద్వారా కాదు, స్నేహం ద్వారా ముందుకు సాగాలన్నారు. కలుపుగోలుతనం, పరస్పర గౌరవం యొక్క సంస్కృతిని పెంపొందించడానికి ప్రతి ఒక్కరు ప్రయత్నించాలన్నారు. తన జీవితంలో ఎదురైన సమస్యలను అధిగమించి తాను చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకున్న నేపథ్యాన్ని విద్యార్థులకు వివరించి స్ఫూర్తిని నింపారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తారని, అందరి కుటుంబ నేపథ్యం ఒకే విధంగా ఉండవని, తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి ఉన్నత విద్యలో రాణించాలన్నారు. అలాగే ర్యాగింగ్ కు పాల్పడిన వారికి విధించే శిక్షలు, చట్టాలపై అవగాహన కల్పించారు. లైంగిక నేరాల నుండి చిన్నారులకు రక్షణ కల్పించే భారతీయ చట్టాలలో పోక్సో చట్టం ఎంతో కీలకమైనదని అన్నారు. 2012 నుండి ఈ చట్టం అమలు లోనికి వచ్చిందని, పోక్సో చట్టం ద్వారా లైంగిక వేదింపులపై మరింత కఠినమైన చర్యాలు ఉంటాయని హెచ్చరించారు. భారతీయులంతా నా సహోదరులు అంటూ చిన్నతనంలో చేసిన ప్రతిజ్ఞను జీవితమంతా గుర్తుపెట్టుకొని ఆనందంగా జీవించాలని సూచించారు. వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఈ నెల 12వ తేదీ నుండి 18వ తేదీ వరకు యాంటీ ర్యాగింగ్ వీక్ ను నిర్వహిస్తున్నామని, నూతనంగా విశ్వవిద్యాలయంలో ప్రవేశించే విద్యార్థులకు చక్కని వాతావరణాన్ని నెలకొల్పు తున్నామని చెప్పారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం జ్ఞానం, ఐక్యత మరియు గౌరవానికి ఒక దీపస్తంభంగా నిలుస్తుందని, విలువలను నిలబెట్టడం మా సమిష్టి విధి అని పెర్కొన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత ను వీసీ సాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి, స్టూడెంట్ అఫైర్స్ డీన్ ఆచార్య ఎన్ ఉదయభాస్కర్, యూనివర్సిటీ లీగల్ ఆఫీసర్ నందెపు నాగేంద్రరావు, సీనియర్ అడ్వకేట్ వెంట్రప్రగడ ఉమామహేశ్వరి, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ సైనికుడి నుంచి లంచం.. రెవెన్యూ అధికారిపై కలెక్టర్ కఠిన చర్యలు

రూ.14 లక్షల అవినీతి -డిప్యూటీ తహశీల్దార్ సస్పెన్షన్
అనధికార భూ రికార్డుల మార్పులు
ఇద్దరు వీఆర్ఏలపై క్రమశిక్షణా చర్యలు
- కలెక్టర్ పి ప్రశాంతి

**కొవ్వూరు, విశ్వంవాయిస్ న్యూస్:** మాజీ సైనిక ఉద్యోగి నుండి లేని భూమి ఉన్నట్లు చూపించి రూ.14 లక్షలు లంచం వసూలు చేసిన ఘటనపై తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ %ఆ% జిల్లా మేజిస్ట్రేట్ పి. ప్రశాంతి కఠిన చర్యలు చేపట్టినట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలియచేసారు. గోపాలపురం మండలం ఎలక్షన్ డి టి ప్రస్తుతం కొవ్వూరులో డిప్యూటేషన్ రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ ఎస్. కృష్ణపై విచారణ పెండింగ్‌లో ఉంచి సస్పెండ్ చేయడమే కాకుండా, ఈ ఘటనలో భాగం అయిన సంబంధిత వీఆర్ఏలు జి. మనోహార్




(కరగపాడు), పి. నాని (గోపాలపురం) పై కూడా క్రమశిక్షణా చర్యలు ప్రారంభించేందుకు గోపాలపురం తహసిల్దార్ కు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ ను కలిసి మాజీ సైనికులు ఇచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్(కె ఆర్ ఆర్ సి) కె భాస్కర్ రెడ్డి సమగ్ర విచారణ చేసి నివేదిక అందచేయాలని ఆదేశించడం జరిగిందనీ పేర్కొన్నారు. సదరు దర్యాప్తు అనంతరం ఎస్ డి సి అందచేసిన నివేదికలో రెవెన్యూ రికార్డుల్లో అనధికార మార్పులు చేసి, నకిలీ పట్టాదారు పాస్‌బుక్ జారీ చేసినట్లు నివేదికలో స్పష్టమైందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజా ప్రయోజనం దృష్ట్యా సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం, అవినీతి తీరు వంటి వాటిని ఉపేక్షించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఈ క్రమంలో క్రమశిక్షణ చర్యలు విధానాన్ని కొనసాగిస్తూ, దర్యాప్తులో పాక్షికతకు అవకాశం లేకుండా కఠిన చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు.

# రాజమండ్రి జిజిహెచ్‌ను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతాం

సెప్టెంబర్ నుంచి కొత్తగా క్యాన్సర్ సర్వే
జిజిహెచ్ లో పిల్లల ఐసీయూ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి సత్యకుమార్ యాదవ్, కలెక్టర్, ప్రజా ప్రతినిధులు

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** సెప్టెంబర్ నుంచి కొత్తగా క్యాన్సర్ సర్వే నిర్వహించనున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి (జిజిహెచ్) తల్లి,పిల్లల ఆరోగ్య కేంద్రం (మదర్ అండ్ చైల్డ్ హెల్త్ సెంటర్) లో రెండవ,మూడవ అంతస్తులను జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, శాసన పరిషత్ సభ్యులు సోము వీర్రాజు, శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బత్తుల బలరామకృష్ణతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.... రొమ్ము క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ వంటి క్యాన్సర్లను గుర్తించేందుకు వచ్చే నెల నుంచి కొత్తగా ఎన్సిడి 3 సర్వే(అసాంక్రమిక వ్యాధుల సర్వే)ను నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ క్యాన్సర్ల నివారణకు ప్రముఖ ఆంకాలజిస్ట్ డాక్టర్ నోరి దత్తాత్రేయుడు సలహాలు, సూచనలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య రంగాన్ని పటిష్ట పరచడానికి కూటమి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని, ఆ చర్యలు నేడు సత్ఫలితాలు ఇస్తున్నాయని చెప్పారు. రాజమహేంద్రవరం ఆసుపత్రిలో ఓపి కౌంటర్లను నాలుగు నుంచి 22 కు పెంచామని, చక్రాల కుర్చీలను (వీల్ చైర్స్) ఏర్పాటు చేశామని, మరుగుదొడ్ల నిర్వహణ మెరుగుపరిచామని చెప్పారు. ప్రస్తుతం ప్రారంభించిన రెండు, మూడు అంతస్తులు పిల్లల ఆరోగ్య సంరక్షణకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. స్థిరాస్తుల పై పెట్టుబడి కై రాష్ట్రాలకు అందించు ప్రత్యేక సహాయం (స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్



ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్)(ఎస్ ఏ ఎస్ సి ఐ) కింద 11 కోట్ల నిధులతో వీటిని నిర్మించినట్లు చెప్పారు. ఇందులో రెండవ అంతస్తులో పి ఐ సి యు (పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్), ఎన్ఐసీయూ (నియోనాటల్ ఇంటెన్స్ కేర్ యూనిట్), స్టెప్ డౌన్ హెచ్ డి యు విభాగాలు,25 పడకలు గల రెండు వార్డులు,మూడవ అంతస్తులో నవజాత శిశువుల సంరక్షణ కై ఉద్దేశించిన ఎస్ ఎన్ సి 1, ఎస్ ఎన్ సి2 (స్పెషల్ న్యూ బోర్న్ కేర్), తల్లుల వార్డు, ఈ ఎన్ టి, చర్మవ్యాధుల కేంద్రం ఉన్నట్లు తెలిపారు. . పిల్లల వార్డులో 75 పడకలు ఉండగా, తల్లుల వార్డులో 25 పడకలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.
కార్పొరేట్ వైద్యశాలకు దీటుగా కోటి రూపాయల వ్యయంతో సెంట్రలైజ్డ్ ఎయిర్ కండిషన్ తో అన్ని అధునాతన పరికరాలను, నవజాత శిశువుల కోసం అన్ని ఐసీయూలు ఏర్పాటు చేసామని చెప్పారు. కంటి చూపు సమస్యగల చిన్నారులకు రెటినోపతి ద్వారా చికిత్స అందించి, చూపు వచ్చేలా చేసామన్నారు. ఎమ్ ఎమ్ ఆర్ ను 45 నుంచి 5 కు, ఐ ఎమ్ ఆర్ ను 23 నుంచి 2 కు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. ఆసుపత్రులతోపాటు వైద్య కళాశాలల అభివృద్ధికి కూడా కృషి చేస్తున్నామని, పాడేరు, పిడుగురాళ్ల, మచిలీపట్నం వైద్య కళాశాలలకు 352 కోట్లు విడుదల చేశామని చెప్పారు. పీహెచ్సీలు, సిహెచ్సి లను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో సూపర్ స్పెషాలిటీ విభాగాలలో 59 శాతం ఖాళీలు ఉన్నాయని, ఆయా విభాగాలలో డాక్టర్ల కొరత ఉందని, దీనిని అధిగమించడానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. బ్లాకుల ప్రారంభోత్సవంలో మంత్రి ప్రతి గదిని తిరిగి పరిశీలించారు. రోగులు, వైద్యులతో మాట్లాడి వారి ఇబ్బందులు, అవసరాలు తెలుసుకున్నారు. పై కప్పు లో పగుళ్లు గుర్తించి, వీటిని సరి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పాల్గొన్న నగర శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ రెండు బ్లాకులు పూర్తవుతాయా లేదా అనే సందేహం ఉండేదని అయితే ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్ని విధాలుగా సహాయమందించారని, ఆయన సహకారం వల్లే ఈరోజు ఈ కొత్త బ్లాకులను ప్రారంభించు కోగలిగామని చెప్పారు. అధికారంలోకి వచ్చేనాటికి అవుట్ పేషెంట్ల సంఖ్య ఎనిమిది వందలు ఉండగా, ఈరోజు అది 1800 లకు చేరిందని చెప్పారు. సి ఎస్ ఆర్ నిధులతో 80 లక్షల రూపాయలు విలువైన అధునాతన వైద్య పరికరాలను (హై ఎండ్ మెడికల్ ఎక్విప్మెంట్) ఏర్పాటు చేశానని చెప్పారు.రాజమండ్రి జిజిహెచ్ ను ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, వైద్య విద్య సంచాలకులు డాక్టర్ వెంకటేష్,ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి రాజశేఖర్ కెనడి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి సౌభాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## జననీలో న్యాయవాది యినుమర్తి ప్రభాత్ పుట్టినరోజు సేవలు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ జిల్లా:** న్యాయవాది యినుమర్తి ప్రభాత్ పుట్టినరోజు వేడుకను స్థానిక లాలాచెరువు హౌసింగ్ బోర్డు కాలనీ జనని మానసిక వికలాంగుల ఆశ్రమ పాఠశాల నందు మంగళవారం యినుమర్తి ప్రభాత్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి చిన్నారుల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు భోజనాలను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో పీఎంపీ జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, జల్సా రాము,గణేష్ కాము,సాయి కాము,పిచ్చుక గణపతి, దొంతంశెట్టి సాయిబాబు, ఉట్ల రాజేష్, బళ్ళ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పురుషోత్తపట్నంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామంలోని పాఠశాలల్లో, అంగన్వాడీ సెంటర్లలో ఒకటి నుండి 19 ఏళ్ల పిల్లలకు ఆల్బెండజోల్ మందు వేయిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాఠశాల సిబ్బంది, స్థానిక నాయకులు మండ రాంబాబు, షేక్ మీరా షరీఫ్, మండ వెంకటరమణ, వేములపల్లి గంగరాజు,ఎం ఎల్ హెచ్ పి, ఆశాలు పాల్గొన్నారు

## ముంపు నివారణకు తక్షణ చర్యలు

- శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ కుదుపూడి సత్తిబాబు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** వరద నీరు నిల్వ ఉండకుండా నివారణకు తక్షణం చర్యలు తీసుకోవాలని ఏపీ శెట్టి బలిజ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కుదుపూడి సత్తిబాబు సూచించారు. సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఆయన మంగళవారం మధ్యాహ్నం స్థానిక 3 వ వార్డులో పర్యటించారు. రాజేంద్ర నగర్, సుబ్బారావుపేట, కడలి వారి వీధి, రచ్చబండ తదితర ప్రాంతాల్లో ఆయన పర్యటించి, ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో డ్రైన్లలో మురుగు నిల్వ ఉండకుండా క్రమ బద్ధం అయ్యేలా చూడాలని సచివాలయ ఆరోగ్య విభాగం సిబ్బందిని ఆదేశించారు. డ్రైన్ల పై శ్లాబు మెస్ లో ఖాళీలు లేకుండా చూడాలని,తద్వారా ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.సుబ్బారావు పేటలో కల్వర్టు మూసుకు పోవడంతో వర్షపు నీరు ప్రవాహం ఆగిపోయి,వీధి అంతా ముంపునకు గురవుతోందని నివాశితులు ఆయన దృష్టికి తీసుకు రాగా, వెంటనే ఇంజనీరింగ్ విభాగం సిబ్బందితో మాట్లాడారు. వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజలు డ్రైన్లలోకి చెత్తా చెదారాలను విసిరేస్తుండంతో అవి పూడుకు పోయి, వర్షం నీరు క్రమ బద్ధం కావడం లేదని సత్తిబాబు ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. ఈ పరిస్థితుల్లో పారిశుధ్యం క్షీణించి,సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణం పారిధ్యాన్ని మెరుగు పరచాలని ఆయన అధికారులను కోరారు.

# సిబిఐ స్వాధీనంలో ఉన్న భూములు కొనుగోలు చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవు

**ఎం ఎల్ సి కుడిపూడి**

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అమలాపురం మండలం విత్తనాల వారి కాలవగొట్టు దగ్గరలో పిండ ప్రదానాలు చేసే ప్రాంతంలో కొందరు అడ్డుకుంటున్నారని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో స్థానికులు ఫిర్యాదు చేశారని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు అన్నారు.. అయినా ఏ విధమైన స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ప్రాంతంలో సిబిఐ స్వాధీనం చేసుకున్న భూముల లో కొందరు గృహాలు నిర్మించుకోగా. మరికొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని అన్నారు. సిబిఐ స్వాధీనంలో ఉన్న భూములు కొనుగోలు చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తుతాయని ఎమ్మెల్సీ అన్నారు. వంద సంవత్సరాల క్రితం నుండి ఆ ప్రాంతంలో వివిధ కులాలకు చెందిన వారు ఎవరైనా మరణిస్తే ఆ ప్రాంతంలో తలనీలాలు ఇవ్వడం.



పక్షులకు ఆహార పదార్థాలు పెట్టడం వంటివి చేస్తూ ఉంటారని అన్నారు. నేడు హిందూఇతరులు ఆ ప్రాంతంలో అటువంటి కార్యక్రమాలు చేయకూడదంటూ అనడం సరికాదని అన్నారు. రెండు నెలల క్రితం ఆ ప్రాంతంలో స్థానికులతో సమావేశం ఏర్పాటు చేసామని ఆ తర్వాత జిల్లా కలెక్టరేట్లో ఈ సమస్యపై వినతిపత్రం అందజేసినా ఏ అధికారి వచ్చి చర్యలు తీసుకోలేదని అన్నారు. ఆ ప్రాంతంలో భూ విక్రయాలపై త్వరలో సిబిఐ అధికారులను కలవడం జరుగుతుందని ఎమ్మెల్సీ అన్నారు.

## బి జె పి అధ్వర్యంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అంబేద్కర్ కోనసీమ జిల్లా భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో అమలాపురం పట్టణం లో పట్టణ బీజేపీ అధ్యక్షులు అయ్యల భాషా ఆద్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం హర్ ఘర్ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమలాపురం పట్టణంలో ఉన్న సర్ సివి రామన్ స్కూల్ విద్యార్థులతో కలిసి 150 మీటర్ల జాతీయ జాతీయ జెండా తో శుభ కలశం వద్ద నుంచి గడియార స్తంభం, హై స్కూల్ సెంటర్ నుండి తిరిగి సర్ సివి రామన్ వరకు భారీ ర్యాలీ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, జాతీయ కౌన్సిల్ మెంబర్, మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ వేమా, జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు, హర్ ఘర్ తిరంగా ప్రోగ్రామ్ జోనల్ ఇంచార్జి నల్లా పవన్ కుమార్, సర్ సివి రామన్ స్కూల్ అధినేత రవణం వేణుగోపాల్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోనం సత్తిబాబు, లయన్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు సుధా గణపతి, ఛాంబర్ కార్యదర్శి కొమ్మూరి ప్రసాద్, మేడిచర్ల త్రిమూర్తులు, అయినవిల్లి మండల బీజేపీ అధ్యక్షులు యనమదల వెంకటరమణ, డీవీఎస్ రాజు, సంసాని రత్నకుమార్, పావులూరి వెంకట్, చిట్టూరి రాజేశ్వరి, యనమదల రాజ్యలక్ష్మి, మోకా ఆదిలక్ష్మి, కొండేటి జయలక్ష్మి, ఎస్.సాదిక్, స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఎడిటర్ వాయిస్

## సేవాభావానికి ప్రతిరూపం నైటింగేల్

అవివాహితలు ఇంటి పనులు, చర్చి పనులే చేయాలనీ ఆంక్షలు విధించ బడిన రోజులవి. స్త్రీలు ఇంటి పట్టునే ఉండాలన్న కట్టుబాట్లను ఆమె ఛేదించింది. ఆ రోజుల్లోనే ఒక విధంగా సంఘం మీద తిరగ బడింది. పేదలకు, అనాథలకు సేవ చేయాలన్న అభిలాషతో, ఇంటా, బయటా ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నా, లక్ష్య సాధనలో మొక్కవోని ధైర్యాన్ని ప్రదర్శించింది. రోగుల పాలిటి దేవతగా వెలుగొందింది. ఆమే విశ్వ విఖ్యాత ఫ్లోరెన్స్ నైటింగేల్. నైటింగేల్ ఎంతో గొప్పింటి పిల్ల అయినా నర్సుగా సేవలు అందించడానికే నిశ్చయించుకుంది. ఫ్లోరెన్స్ నైటింగేల్ 1820, మే 12న ఇటలీలో జన్మించింది. 1853న లండన్ లోని ఓ స్త్రీల ఆస్పత్రిలో సూపరింటెంట్‌గా చేరిన నైటింగేల్, 1854లో క్రిమియా యుద్ధంలో టర్కీలో గాయపడిన సైనికులకు సేవలు చేయడానికి నర్సుల బృందాన్ని తీసుకొని వెళ్ళింది. “ది లేడీ విత్ ది లాంప్” గా పిలువబడే ఫ్లోరెన్స్ నైటింగేల్, ఒక బ్రిటిష్ నర్సు, సామాజిక సంస్కర్తగా, గణాంక నిపుణురాలిగా, ఆధునిక నర్సింగ్ స్థాపకురాలుగా ప్రసిద్ధి గాంచింది. వైద్య రంగంలో కీలకమైన నర్సు వృత్తికి గౌరవాన్ని, హుందాతనాన్ని తీసుకొచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టినరోజు సందర్భంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా జరుపు కుంటారు. ప్రజల ఆరోగ్య రక్షణలో నర్సులు అందించిన తోడ్పాటును ఈ దినోత్సవం నాడు గుర్తు చేసుకుంటారు. ఆ రోజుల్లో ఆస్పత్రులు అధ్వాన్న స్థితిలో ఉండేవి. శుచి, శుభ్రత, ఏమాత్రం ఉండేవికావు. అయినాకూడా ఫ్లోరెన్స్ నైటింగేల్ నర్సింగు పని చేయడానికే నిర్ణయించుకుంది. తన తల్లి సాహితి ప్రపంచంలో ధ్రువతారగా వెలగాలని కోరినా, ఫ్లోరెన్స్ నైటింగేల్, జర్మనీలో కైసర్ సంస్థను గూర్చి విని, అక్కడే పని చేయాలనీ నిర్ణయించుకుంది. ఇద్దరు బిడ్డల్ని దత్తత తీసుకుని పెంచడం మొదలు పెట్టింది.1852 లో ఐర్లాండ్ వెళ్ళింది. అక్కడి ఆసుపత్రులను చూడగానే వాటిల్లో విప్లవాత్మకమైన మార్పులను తేవాలి అనుకున్నది. 1853 లో సిస్టర్స్ ఆఫ్ చారిటికి వెళ్ళింది. తిరిగి లండన్ వచ్చి, తన నాయనమ్మకు సేవ చేయడానికి రాగా అక్కడ కలరా వ్యాపించింది. వెంటనే ఆసుపత్రులకు వెళ్లి రోగులకు, పగలు, రాత్రి అనక సేవలందించింది. పరిశుభ్రతకు ప్రాధాన్యమిచ్చి రోగులకు మంచి ఆహారం అందించింది. 1854-56 లో క్రిమియాలో ఘోర యుద్ధం జరిగింది. ఫ్లొరెన్స్ వచ్చి తోటి నర్సులను కూడగట్టుకొని యుద్ధంలో గాయాలైన సైనికులకు నిరుపమాన సేవలందించింది. ధైర్యం చెప్పింది. సాటి నర్సులు విసుక్కునేవారు. ఏ పని దొరక్క ఈ పనికి వచ్చాం అనేవారు. కానీ ఎంతో ధనిక కుటుంబం లోనుంచి వచ్చిన ఆమె ఏరి కోరి పనిని ఎంతో శ్రద్ధతో, ఇష్టంతో చేసేది. గుండె నిబ్బరంతో, చిమ్మ చీకట్లో కూడా చిరు దీపం వెంట తీసుకుని వెళ్లి సేవలు చేసేది. అందుకే ఆమె లేడీ విత్ ది లాంప్ గా వాసికెక్కింది. మొదట్లో ఆమెను చూసి అధికారులు జ్వలించి పోయేవారు. తరువాత ఆమె నిరుపమాన సేవకు ముగ్ధులయ్యారు. వారికి రోజూ, రోగులకు కావాల్సిన మందులు పరికరాలను పంపమని అభ్యర్ధనలు పంపి, పలుమార్లు స్వంత డబ్బు ఖర్చు పెట్టి అన్ని తెప్పించేది. ఆసుపత్రులలో చోటు సరిపోకపోతే, అధికారులను ఒప్పించి పాత ఇళ్ళను, భవంతులను ఆసుపత్రులుగా మార్చేది. రాత్రులలో రెండు, మూడు గంటలే పడుకుని అహర్నిశలు పని చేసేసరికి ఆమె చిక్కి పోయింది. అయినా రోగులకు ఆమె ఆరాధ్య దైవం. ఆమె నడచిన దారి అతి పవిత్రం. వారు విక్టోరియా రాణి మరణిస్తే ఫ్లొరెన్స్ ను రాణి చేస్తామని” అనేవారట. ఆమె ఎక్కడికి వెళ్ళినా సైనికులు అడవి పూలతో పుష్ప గుచ్చాల నిచ్చేవారట. అది చూసి తోటి డాక్టర్లు, నర్సులు అసూయ చెందేవారట. అయినా ఆమె తన సేవలను మానకుండా చేస్తూండగా ఒకనాడు స్పృహ తప్పి పడిపోయింది. సైనికులకు వచ్చిన జ్వరమే ఆమెకు వచ్చింది. కాసిల్ ఆసుపత్రిలో ఆమెను రోగిగా చేర్చుకున్నారు. ఆమెను చూసి మిగతా రోగులు కన్నీరు కార్చారు. అయినా ఆరోగ్యం మెరుగు పడగానే, తిరిగి క్రిమియా, స్కుటారి ఆసుపత్రుల మధ్య తిరుగుతూ రోగులకు సేవలందించింది. గ్రంథాలయాలు, చదువుకునే గదులు అందరికి అందుబాటులో ఉండేటట్లు చూసి అక్షరాస్యతను పెంచింది. ఆమె నోట్స్‌ఆన్ హాస్పిటల్స్, నోట్స్ ఆన్ నర్సింగ్, అనే గ్రంథాలను వ్రాయడమే కాకుండా, విక్టోరియా రాణికి, ప్రభుత్వ అధికారులకి హాస్పిటల్స్ బాగు కొరకు అభ్యర్థనలను పంపింది. అప్పటి నుంచే నర్సులకు తప్పనిసరిగా శిక్షణను ఇవ్వడం ప్రారంభమైంది. 1860 జూన్ 24 న నైటింగేల్ ట్రైనింగ్ స్కూల్ ఫర్ నర్సెస్ అనే సంస్థను లండన్‌లో స్థాపించారు. ఆమెను' మదర్ ఆఫ్ మోడరన్ నర్సింగ్' గా గుర్తించారు. భారత దేశానికి కూడా ఆమె ఇతోధిక సేవలనందించింది. 1859 లో విక్టోరియా రాణి ఆరోగ్య సంస్కరణల కొరకు ఒక కమిషన్ ను నియమించింది. చెన్నై నగరపు మేయర్ ఆడ నర్సులకు శిక్షణను ప్రోత్సహించారు. 1859లో 'నోట్స్ ఆన్ నర్సింగ్' అనే పుస్తకాన్ని ప్రచురించిన నైటింగేల్, ప్రపంచంలోనే మొదటి నర్సుల శిక్షణ కాలేజీని కూడా స్థాపించింది. నైటింగేల్ సేవలను గుర్తించిన 'ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ నర్సెస్' సంస్థ 1965 నుండి నైటింగేల్ పుట్టిన రోజైన మే 12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా ప్రకటించారు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# మాటలలో సమానత్వం... చేతలలో విఫలం



తెలంగాణ రాజకీయాలలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు ఓ పాత అనుమానానికి కొత్త ప్రాణం పోశాయి. బీసీ వర్గానికి చెందిన నేతలపై పార్టీల తీరు ఒకే కొలమానం కాదా? లేదా వారి పట్ల 'సవతి తల్లి' తీరులోనే వ్యవహరిస్తున్నాయా? సంఘటనలు చూస్తే సమాధానం చేదుగా ఉంది. మాట కఠినమై ఉంటే నిజం అంతకంటే కఠినం. ఇటీవలి కొన్ని పరిణామాలు, ముఖ్యంగా బీసీ వర్గానికి చెందిన నేతలపై తీసుకున్న పార్టీల నిర్ణయాలు, ఒకవైపు కఠిన చర్యలు – మరోవైపు ఉపేక్ష, మద్దతు – వంటి విరుద్ధ ధోరణులు మళ్లీ చర్చకు వచ్చాయి. తెలంగాణ ప్రస్తుత రాజకీయ వాతావరణంలో ఒక అసమానత క్రమంగా స్పష్టమవుతూ వస్తోంది. బీసీ వర్గానికి చెందిన నేతలపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవడంలో రాజకీయ పార్టీల తీరు వేగంగా, నిర్దాక్షిణ్యంగా ఉంటే, ఇతర ప్రభావశీల వర్గాల నేతల విషయంలో మాత్రం విచారణలు, హెచ్చరికలు, సమీక్షల పేరుతో చర్యలు వాయిదా పడుతున్నాయి. ప్రభావం తక్కువగా ఉన్న నేతలపై వెంటనే కఠిన చర్యలు తీసుకోగా, బలమైన ఓటు బ్యాంకు, మీడియా ఆకర్షణ కలిగిన నేతల విషయంలో మాత్రం ఉపేక్ష కనిపిస్తుంది. ఈ ధోరణి కేవలం ఒకటి రెండు సంఘటనలకు పరిమితం కాదు. గత కొన్ని సంవత్సరాలుగా చోటుచేసుకున్న అనేక ఉదంతాలు దీనికి సాక్ష్యం చెబుతున్నాయి. తీన్మార్ మల్లన్న సస్పెన్షన్ నుంచి రాజా సింగ్–రాజీనామా వరకు, కోమటిరెడ్డి–వివాదాలు, కవితా–న్యాయ పరిణామాలు – ఇవన్నీ ఒక సామూహిక సందేశాన్ని పంపు తున్నాయి. తెలంగాణ రాజకీయాల్లో బీసీ సమస్యలను పార్టీలు గణనీయంగా గుర్తిస్తున్నప్పటికీ, నాయకులపై తీసుకునే చర్యల్లో అసమానతల భావన, రాజకీయ ప్రయోజనం, కేంద్ర–హై–కమాండ్ ల అలసత్వ ధోరణులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. తాజాగా కాంగ్రెస్ పార్టీ తీన్మార్ మల్లన్నను క్రమశిక్షణా ఉల్లంఘన ఆరోపణలతో ఒకే రోజు లోపల సస్పెండ్ చేసింది. పార్టీకి నష్టం కలిగించేలా వ్యాఖ్యానించారని ఆరోపణలు రావడంతో కఠిన చర్య తీసుకున్నామని హైలైట్ చేసింది. అదే సమయంలో గతంలో కాంగ్రెస్‌లోనే అసంతృప్తి స్వరం ఎత్తిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై మాత్రం ఎటువంటి కఠిన చర్యలు తీసుకోలేదు. ఆయన వ్యాఖ్యలు, పార్టీకి వ్యతిరేక వైఖరి కూడా అందరికీ తెలిసిన విషయమే అయినా, ఆర్థిక, రాజకీయ, కుటుంబ ప్రాధాన్యం కారణమో కానీ పార్టీ తీరు గణనీయంగా మృదువుగా మారింది. ఇదే పోలిక బీజేపీలోనూ కనిపించింది. 2022లో టి. రాజాసింగ్ చేసిన మతపరమైన ఉద్రిక్తతలకు దారితీసిన వివాదాస్పద వ్యాఖ్యలపై పార్టీ సస్పెన్షన్ ప్రకటించినా, కొద్ది నెలల్లోనే తిరిగి చేర్చుకుంది. ప్రస్తుతం ఆయన్ను సస్పెండ్ చేసినప్పటికీ, ఆయన ఏ ఇతర పార్టీలలో చేరనని, భాజపా అధిష్టానం ఎప్పుడూ పిలిచినా వెళతాననడం బట్టి, ఈ పరిణామం క్రమశిక్షణ కంటే ఓటు బ్యాంకు లెక్కలు ఎంత బలంగా పనిచేస్తాయో చూపిస్తుంది. బీఆర్ఎస్ విషయంలోనూ ఇదే కథ. ఎమ్మెల్సీ కవితపై కేంద్ర ఏజెన్సీలు విచారణలు జరుపుతున్నా, ఆమె అరెస్టయి జైలుకు వెళ్ళినా, పార్టీ లోపల ఆమె స్థానానికి ఏమాత్రం ముప్పు రాలేదు. వ్యక్తిగత సంబంధాలు, కుటుంబ ప్రభావం, రాజకీయ అవసరాలు అన్నీ కలిసి ఆమెకు రక్షణ కవచంగా నిలిచాయి. మరో వైపు, రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవిలో మార్పులు కూడా ఈ సమీకరణల ప్రభావాన్నే ప్రతిబింబించాయి. బండి సంజయ్ బీసీ వర్గానికి చెందిన నాయకుడు. కేంద్రంపై పూర్తి విశ్వాసం, విధేయత ఉన్నప్పటికీ పదవి నుంచి తప్పించి కిషన్ రెడ్డికి అప్పగించారు. ఇటీవల రామచంద్రరావుకు అప్పగించిన బాధ్యతలు కూడా వర్గాల లెక్కలు, రాజకీయ గణితం ఆధారంగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సమీకరణాలు కొత్తవి కావు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడే బీసీ, మాదిగ, గౌడ, ముస్లిం నేతలపై కఠినత, ప్రభావశీల వర్గాలపై ఉపేక్ష అనే పద్ధతి ఉండేది. తెలంగాణ ఏర్పాటయినా ఆ పాత పద్ధతే కొనసాగుతోంది. ఫలితంగా బీసీ వర్గం తరచుగా తక్కువ ప్రాధాన్యం పొందుతున్న భావన బలపడుతోంది. బీసీ సమస్యలను కేవలం ఎన్నికల వ్యూహంలో ఒక అంశంగా కాకుండా, సమగ్ర రాజకీయ అజెండాలో భాగం చేయడం ఇప్పుడు అత్యవసరం. అలా కాకుండా ఈ ధోరణి కొనసాగితే బీసీ నేతల్లో అసంతృప్తి మరింత పెరుగుతుంది. వ్యక్తిగతంగా కాకుండా సమైక్యంగా ఈ వర్గం స్పందించే పరిస్థితి వస్తే రాష్ట్ర రాజకీయ సమీకరణాలు ఒక్క రాత్రిలో మారిపోవచ్చు. కొత్త రాజకీయ శక్తుల ఎదుగుదలకు ఇది బంగారు అవకాశం అవుతుంది. ప్రజాస్వామ్యంలో సమానత్వం ప్రధాన సూత్రం. క్రమశిక్షణ, నిబంధనలు, నిర్ణయాలు అందరికీ ఒకే విధంగా వర్తించాలి. ఒకే తప్పుకు ఒకరికి విద్యుదాఘాతం, మరొకరికి పూలహారం అందించే ధోరణి కొనసాగితే బీసీ వర్గం ఓటు మాత్రమే ఇస్తూ గౌరవం పొందని వర్గంగా మిగిలిపోతుంది. ఈ ప్రశ్న కేవలం బీసీ వర్గానికే సంబంధించినది కాదు, సమానత్వాన్ని నమ్మే ప్రతి ఒక్కరికీ ఆందోళన కలిగించాల్సిన అంశం. ఏ పార్టీ అయినా ఈ అసమానతను పట్టించుకోకపోతే, పార్టీల సమీకరణాలు కాదని, ప్రజాభిప్రాయం ఎప్పుడో ఒకరోజు రాజకీయ గణితాన్ని పూర్తిగా మార్చేస్తుంది.

# అవయవ దానమే పవిత్ర ప్రాణదానం



భారత్‌లో ప్రతి రోజు 20 మంది రోగులు అవయవ దాతలు దొరక్క చనిపోవడం జరుగుతోంది. ప్రతి 10 నిమిషాలకు ఒక రోగి అవయవ దాన జాబితాలోకి చేరుతున్నారు. ఒక ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా తన అవయవాలను మరొకరి ప్రాణాలు నిలపడానికి చట్టబద్ధంగా ముందుకు రావడం, దాత అవయవాలను రోగికి ఒక ప్రత్యేక వైద్య విధానం ద్వారా అమర్చడాన్ని “అవయవ దానం” లేదా “ఆర్గాన్ డొనేషన్” అని అంటున్నాం.రోగుల మరణాలకు ఒక పెద్ద కారణంగా అవయవ వైఫల్యం నిలుస్తూ, సరైన సమయంలో అవయవ దాతలు ముందుకు రాకపోవడంతో ప్రాణాలు కూడా పోతున్నాయి. ఒక వ్యక్తి శరీరంలోంచి గుండె, మూత్రపిండాలు, కాలేయం, ఊపిరితిత్తులు, క్లోమము లేదా పాంక్రియాస్, ప్రేగులు, చేతులు, ముఖం, కణజాలం, ఎముకల మజ్జ లేదా బోన్ మ్యారో, స్టెమ్ సెల్స్ లాంటి పలు రకాల అవయవాలు తొలగించి, రోగి శరీరంలో అమర్చడంతో ఆ రోగి ప్రాణాపాయం నుంచి బయట పడతాడు. ప్రపంచవ్యాప్తంగా అవయవ దాతలకు, అవయవ అవసర రోగులకు మధ్య అంతరాలు అధికంగా ఉన్నాయి. అవయవ దానం పట్ల ప్రజల్లో అవగాహన లేకపోవడం, అపార్థాలు చుట్టు ముట్టడంతో దాతలు ముందుకు రావడం లేదు. ఈ గంభీర సమస్యను గుర్తించిన అంతర్జాతీయ పౌర సమాజం అవయవ దానం పట్ల సంపూర్ణ అవగాహన కల్పించడానికి ప్రతి ఏట 13 ఆగస్టు రోజున “ప్రపంచ అవయవ దాన దినం” లేదా “వరల్డ్ ఆర్గాన్ డొనేషన్ డే” పాటించడం ఆనవాయితీగా మారింది. 2025 ప్రపంచ అవయవ దాన దినం ఇతివృత్తంగా “పిలుపుకు సమాధానం ఇద్దాం (ఆన్సరింగ్ ది కాల్)” అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా 2021లో 1,44,302 అవయవ దానాలు జరిగాయి. భారత్‌లో 12,259 అవయవ దానాలు జరిగాయని, ప్రపంచ అవయవ దానాల్లో 8 శాతం ఇండియాలోనే జరుగుతున్నట్లు తేలింది. అవయవ దానం రెండు రకాలుగా వర్గీకరించబడింది. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి చేసే అవయవ దానంతో పాటు చనిపోయిన వ్యక్తి శరీరం నుంచి సేకరించే అవయవ దానం అనబడు రెండు రకాల అవయవ దానాలు ఉన్నాయి. 1954లో రోనాల్డ్ లీ హెరిక్ అను వ్యక్తి తొలిసారి తన మూత్రపిండాన్ని దానం చేయడంతో ఆయన సోదరుడి ప్రాణాలు నిలిచాయి. ఈ తొలి అవయవ మార్పిడిని విజయవంతంగా పూర్తి చేసిన వైద్యుడిగా డా: జోసెఫ్ ముర్రే అవయవ దాన చరిత్ర పుటల్లో సుస్థిరంగా నిలిచిపోయారు. ఈ విప్లవాత్మక వైద్య ప్రక్రియను సుసాధ్యం చేసిన ముర్రేకా నోబెల్ బహుమతి కూడా వరించడం జరిగింది. ప్రాణాల మీద ఆశ కోల్పోయిన రోగికి అవయవ దానం ద్వారా ప్రాణాలను పోయడమనే దైవ కార్యంగా అవయవ దానాన్ని గుర్తించారు. 18 ఏండ్లు దాటిన ఆరోగ్యవంతులు ఎవరైనా అవయవ దానం చేయవచ్చు. అవయవ దాతల కొరత విపరీతంగా ఉన్నది. కేవలం 10 శాతం రోగులు మాత్రమే సకాలంలో అవయవ మార్పిడితో బాగుపడుతున్నారు. ఒక మిలియన్ జనాల్లో ఒక్కరు మాత్రమే దానానికి ముందుకు రావడం చూస్తున్నాం. ప్రపంచ అవయవ దాన దినం వేదికగా అవయవ దాతలను గుర్తించడం, వారి అనుభవాలను ప్రచారం చేయడం, దాతలుగా ముందుకు రావడాన్ని ప్రోత్సహించడం, పౌర సమాజాన్ని జాగృత పర్చడం లాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలి. అవయవ దాతల కొరత లేకుండా జాగ్రత్త పడాలి. అవయవ మార్పిడి అందక ప్రాణాలు కోల్పోవడాన్ని వ్యతిరేకించాలి.

## అతి పెద్ద భూతల జంతువు ఏనుగు

ఇంద్రుడి వాహనంగా ఐరావతమనే ఏనుగు ఉండడం మనకు తెలుసు. గణేషుడి శిరస్సు కూడా గజ రాజుదే. నేటికీ పలు దేవాలయాల్లో ఏనుగులను దేవుళ్ల ఊరేగింపుల్లో వినియోగించడం జరుగుతున్నది. గజ రాజును చూస్తేనే ఏదో తెలియని ప్రశాంతత అనుభవంలోకి వస్తుంది. గజము, హస్తి, కరేణువు, దంతి, మాతంగం, కుంజరం, వారణం, సింధువు అనబడే పలు పేర్లు కూడా ఉన్నాయి. ఆకారంలో పెద్దది, ప్రజాదరణ కలిగినది, ప్రశాంతతను ప్రసాదించేది, నిదానంగా మనుగడ సాగించేది, భూతలంపై ఆకారంలో అతి పెద్దది అయిన ఏనుగు కూడా నేడు మనుగడ సాధించడం ఒక సవాలుగా మారింది. ఏనుగులు గుంపులు గుంపులుగా నివసిస్తాయి. రోజులో అధిక సమయం విశ్రాంతి తీసుకునే ఏనుగులను అధిక ఆహారం తినే జంతువుగానే కాకుండా ఎక్కువ పేడను వేస్తూ ఎరువును అందించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ఒర రోజు దాదాపు 600 పౌండ్ల ఆహారం తిరగలిగానో ఏనుగులు రోజుకు 250 పౌండ్ల పేడను వేస్తాయి. ప్రతి రోజు 200 లీటర్ల వరకు నీటిని తాగుతుంది. ఏనుగుల మనుగడను ప్రధాన అవరోధంగా మానవుడు నిలవడం విచారకరం. టూరిజం, వినోదం, దేవాలయాల్లో సేవల రూపంలో ఏనుగుల ఉనికికే ప్రమాదకరంగా మారుతున్నాడు నవ్య నరుడు. ప్రతి ఏట అక్రమ వేట రూపంలో వేల ఏనుగులను చంపడం కొనసాగుతున్నది. వీరప్పన్ లాంటి సమూహాలు అక్రమ వేటతో ఏనుగులను చంపి వాటి దంతాలను చీకటి బజారులో అధిన ధనానికి అమ్మడం జరుగుతున్నది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 40,000 నుంచి 50,000 వరకు ఏనుగుల జనాభా ఉన్నట్లు అంచనా. ఏనుగులు మూడు జాతులుగా కనిపిస్తున్నాయి. ఆఫ్రికన్ సవన్న, ఆఫ్రికన్ ఫారెస్ట్, ఏసియన్ అను మూడు రకాల ఏనుగులు ఉన్నాయి. ఏనుగుల ఆవాసమైన అడవులను నరికి వేయడం, ఆహార వనరుల కోసం పోరాటం, రాజకీయ అస్థిరత, అక్రమ వేట, సాదు జంతువులుగా వాచి స్వేచ్ఛను హరించడం, మానవుడు – ఏనుగు మధ్య సంఘర్షణ లాఒమటి కారణాలతో గజరాజుల జనాభా క్రమంగా తరుగుతోంది. క్రమంగా ఏనుగుల జనాభా తగ్గుతూ అంతరించే జంతువుల జాబితాలోకి చేరనున్న గజరాజులను కాపాడుకోవడం మన కనీస కర్తవ్యమని నినదించడానికి ప్రతి ఏట 12 ఆగష్టు రోజున “ప్రపంచ ఏనుగు దినం” పాటించడం ఆనవాయితీగా మారింది. ఏనుగులు జీవ వైవిధ్యాన్ని పరిరక్షించే జంతువులుగా సామాన్య ప్రజలకు అవగాహన ఏర్పరచడంతో పాటు వాచి రక్షణకు ఏనుగుల అభయారణ్యాలను నిర్వహించడం తక్షణ అవసరంగా తీసుకోవాలి.

విశ్వంవాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్
బుధవారం 13 ఆగస్టు 2025
www.viswamvoice.com


# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** రైతుల అభ్యున్నతి వ్యవసాయ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే చాంబర్ లో ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఏసిఎస్) సభ్యులు, అధికారులతో ఎమ్మెల్యే వేగుళ్ళ సమావేశం నిర్వహించారు.తొలుత ఆయా సొసైటీలలో రైతులకు ఇచ్చిన రుణాలు, పెండింగ్ బకాయిలు, వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ రైతులకు కావలసిన రుణాలు, ఎరువులు సకాలంలో ఇచ్చే ఏర్పాటు



చేయాలన్నారు. 21 సొసైటీ లలో ఎన్ని సొసైటీ లు ఎరువులు అందిస్తున్నాయని ప్రశ్నించగా 8 సొసైటీ లు తప్ప మిగిలిన అన్నీ సొసైటీ లు అందిస్తున్నా యని సొసైటీ సి.ఇ.ఓ లు సమాధానమిచ్చారు. ఆ ఎనిమిది సొసైటీలలో కూడా ఎరువులు ఇచ్చే ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఏప్రియల్ 2019 కి దాన్యం కమీషన్ సొమ్ము ఎంత రావలసి వుందని జులై 2025 కి ఎంత రావలసి వుందని వాటి వివరాలు తనకు ఇవ్వాలన్నారు. కొన్ని వాణిజ్య బ్యాంక్ బ్రాంచ్ లలో అప్రైజర్ ఉన్నప్పటికీ బంగారు రుణం జారీ లో కొన్ని తప్పిదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అందువల్ల గోల్డ్ రుణాలు ఇవ్వవద్దన్నారు. రైతులు సొసైటీల ద్వారా తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి తద్వారా సొసైటీల అభివృద్ధికి తోడ్పాటు అందించాలనీ కోరారు. వెలగతోడు పిఏసిఎస్ కు సంబంధించి బకాయిలు మొత్తం వసూలు చేసిన సిఇఒ వంక కృష్ణమూర్తి ని అభినందించి, సత్కరించారు. అనంతరం మాజీ డిసిఎంఎస్ చైర్మన్ రెడ్డి ప్రసాద్ మాట్లాడుతూ కొత్తగా నియమితులైన పిఏసిఎస్ సభ్యుల అందరూ తమ సొసైటీ పై పూర్తి అవగాహన పెంచుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు బకాయిలు వసూలు చేయించటమే కాకుండా, రైతులకు అందుబాటులో ఉంటూ సొసైటీలకు మంచిపేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమం లో డి.సి.ఓ రాధాకృష్ణ, రామదాసు కోపరేటివ్ ట్రైనింగ్ సెంటర్ లెక్చలర్ ఎ.వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ రిజిస్టరర్లు, ఆయా మండలాల అగ్రికల్చర్ ఎ.ఒ లు, ఆయా సోసైటీ ల సి.ఇ.ఓ లు, త్రిమెన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వైసిపి ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్‌పై జనసేన నేతలు ఆగ్రహం

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి చిక్కాల సతీష్, సంయుక్త కార్యదర్శి చిక్కం భీముడు ఆధ్వర్యంలోఅమలా పురం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో బొమ్మి ఇజ్రాయిల్ పై విరుచుకుపడ్డ జనసేన నేతలు.ఈ సందర్భంగా గండి స్వామి మాట్లాడుతూ బొమ్మి ఇజ్రాయిల్ నువ్వు అనాధ పిల్లల పెళ్లిళ్ళు చేస్తామన్న పేరుతో డబ్బులు దోచుకున్నది నువ్వు కాదా ఎం ఎల్ సి అయ్యాక పోలీస్ జాబులు ఇప్పిస్తామని ఈ రాష్ట్రంలోని యువతీ యువకుల దగ్గర లక్షల రూపాయలు వసూలు చేసినది నిజం కాదా రోళ్లపాలెం ల్యాండ్ సెటిల్మెంట్‌లో నీ స్వంత సామాజిక వర్గానికి చెందిన వారినే పీడించి డబ్బులు వసూలు చేసిన సాక్ష్యాలు బయట పెట్టమంటావా వై జంక్షన్ దగ్గర ఏడు సెంట్ల భూమి భయపెట్టి కేవలం 18 లక్షలకే లాక్కున్నది నువ్వే కదా ఒక పెద్దాయనతో కూటమి ప్రభుత్వం ఏర్పడితే వర్గీకరణ చేస్తే పార్టీ మారతా అన్న మాట నీ నోటినుండి వచ్చింది కదా,పాయకరావుపేట ఎమ్మెల్యే టికెట్ ఆశించిన వారిని పిలిచి సంప్రదింపులు జరిపి ఎంత దోచుకున్నావో చెప్పమంటావా, 2022



డిసెంబర్ 11న వనభోజనాలు పెట్టిన నువ్వు 2023 డిసెంబర్ 11న మళ్లీ పెట్టి బ్యానర్లలో మందకృష్ణ మాదిగ ఫోటో పెట్టవద్దని హుకుం జారీ చేయలేదా, 2024 డిసెంబరులో వనభోజనాలు పెట్టకపోవడానికి నీ స్వంత సామాజిక వర్గం నుంచే వ్యతిరేకత రాలేదా, లేక ఎమ్మెల్సీ కుర్చీ వచ్చాకా మర్చిపోయావా, మాదిగ జాతి గౌరవం కోసం ప్రాణం పెట్టి పోరాడుతున్న మందకృష్ణ మాదిగ ని మాఫియా అని పిలిచే నీచత్వం నువ్వు చూపించావు!
నీ దోపిడీలు నీ ద్రోహాలు లెక్కేస్తే జాబితా అంతులేదు.
అలాంటి నువ్వు పవన్ కళ్యాణ్ ని విమర్శించే అర్హత ఏంటి,ప్రజలుకు మేలు చేస్తారని నమ్మి నీకు అప్పగించిన బాధ్యతను నిర్వర్తించకపోతే నువ్వు మోసగాడివే మరొక్కసారి పవన్ కళ్యాణ్ గురించి అవమానక రంగా మాట్లాడితే ఈ ప్రజలు నీకు తగిన మూల్యం చెల్లింపజేస్తారు గుర్తుంచుకో బొమ్మి ఇజ్రాయిల్ ఇది హెచ్చరిక అంటూ జనసేన నేతలు వీర మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గండి దేవి హారిక స్వామి, ఎంపీటీసీ తాళ్ల నరసాయమ్మ, పిండి గణపతి, తాళ్ల రవి, దూలం వరలక్ష్మి, గనిశెట్టి లలిత, నాగులపల్లి రాజు, మేకల దొరబాబు, గుమ్మల తాతకాపు, నవ్వుంద్రు జానీ, సత్తి శ్రీనివాస్, గుండుమోగుల బాలరాజు, దందర్తి ప్రసాద్, నేదునూరి నాని, చాట్ల దుర్గారావు, తత్తరముడి దుర్గ, ఉత్తరముడ, శేఖర్, నేదునూరి నవీన్, చాట్ల దుర్గారావు, చాట్ల ప్రసాద్, జనపిల్ల ప్రవీణ్ , జన సైనికులు వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నులిపురుగుల వలన పిల్లలలో శారీరక, మానసిక ఎదుగుదల మందగిస్తుంది

**సోమేశ్వరం గ్రామంలో నేషనల్ డివార్మింగ్ డే ప్రోగ్రాం**
**స్థానిక కూటమి నాయకుల సహకారం**
**గ్రామంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు**
**ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ**

**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, మంగళవారం రాయవరం మండలం, సోమేశ్వరం గ్రామంలో స్థానిక కూటమి నాయకులు, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు శాకా నాగేంద్ర, ఎల్లే కిషోర్ సహకారంతో, అన్ని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు (ఆల్బెండజోల్ 400ఎమ్.జి) ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది ఎమ్.ఎ.ఎన్.ఎమ్ రామలక్ష్మి, ఎం.ఎన్.ఎమ్ రమాదేవి ఆధ్వర్యంలో మింగింపచేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలలో నులిపురుగుల తో శారీరక, మానసిక ఎదుగుదల మందగిస్తుందని, తల్లిదండ్రులు పిల్లల శుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు, గోర్లు పెరగకుండా కత్తిరిస్తూ, భోజనానికి ముందు, మల,మూత్ర విసర్జన అనంతరం చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, తినే ఆహార పదార్థాలపై మూతలు వేసి ఉంచాలని, రోడ్ల ప్రక్కన దొరికే అపరిశుభ్రమైన తినుబండారాలు తినకూడదని విద్యార్థులకు సూచించారు, ఈ నులి పురుగులు వలన రక్తహీనత, మతిమరుపు లాంటి లక్షణాలు ఉంటాయని, అల్బెండజోల్ మాత్రలు వేయడం వల్ల వాటిని నివారించవచ్చన్నారు.1-3 సంవత్సరాల లోపు పిల్లలు 200%ఎగ్ర%, 3-19 సంవత్సరాల లోపు వారికి 400%ఎగ్ర% వేసుకోవడం ద్వారా పిల్లలలో రక్తహీనత తగ్గి, హిమోగ్లోబిన్ శాతం పెరగడంతో పాటు



ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్.ఎల్.హెచ్.పి సుగుణ, హెచ్.ఎ గణేష్ , ఆశా కార్యకర్తలు వరలక్ష్మి, భాగ్యలక్ష్మి, కనకదుర్గ, బుజ్జి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పైడితల్లి అమ్మవార్ని దర్శించుకున్న ఎమ్మెల్యే వేగుళ్ళ

**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా,రాయవరం మండలం, సోమేశ్వరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర



సందర్భంగా రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు మంగళవారం గ్రామంలోని శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయాన్ని సందర్శించి, అమ్మవారి దర్శనం పొందారు.తొలుత ఆలయ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు ఎమ్మెల్యే వేగుళ్ళ కు ఘనస్వాగతం పలికగా, అనంతరం అమ్మ వారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ రెడ్డి ప్రసాద్, వై.ఆర్.కె.పరమహంస, కనకాల సత్యనారాయణ, జగ్గిన రాజు, గెడా శ్రీనివాసరావు, అంబవరపు సత్యనారాయణ, శాక శ్రీనివాస్, బొల్లి లక్ష్మణ్, నాగదేవర శివ శంకర్, మన్ని నారాయణమూర్తి, శాకా నాగేంద్ర, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జింక్ ధాతు లోపం ఉన్న పంట భూములకు ప్రభుత్వ సహకారం

**890 నమూనాల సేకరించి పరీక్షించగా 532 పంట భూముల్లో జింక్ లోపం**
**రైతులకు తమ భూసార పరీక్ష ఫలితాలు వెల్లడి**

**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** రైతు సేవా కేంద్రం ద్వారా వివరాలు సేకరించి, వ్యవసాయ భూమిలో జింక్ ధాతు లోపం ఉన్న రైతులకు ప్రభుత్వం నుండి జింక్ పంపిణీ చేస్తారని మండల వ్యవసాయ



అధికారి కెవిఎన్ రమేశ్ కుమార్ తెలిపారు. రాయవరం మండలం చెల్లూరు గ్రామంలోని రైతులకు ఆయన సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. రాయవరం మండలంలో 2024 తొలకరి లో 890 వ్యవసాయ క్షేత్రాల మట్టి నమూనాలు సేకరించి, పరీక్షించగా మట్టి నమూనాల ఫలితాలలో 532 నమూనాలు జింక్ ధాతువు 0.6 పి.పి.ఎమ్ కన్నా తక్కువగా ఉన్నాయన్నారు, భూసార పరీక్ష ఆధారంగా జింకు ధాతువు లోపం ఉన్న పొలాలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. జింక్ ధాతు లోపం ఉన్న రైతులకు, ప్రభుత్వం నుండి జింక్ పంపిణీ చేస్తారని, వివరాలు రైతు సేవా కేంద్రంలో సేకరిస్తామని తెలిపారు. చెల్లూరు గ్రామంలోని రైతులకు తమ,తమ భూసార పరీక్ష ఫలితాలను క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ కడిమి బాబురావు, వ్యవసాయ విస్తరణాధికారి ఎ.శివ శంకర్, చెల్లూరు గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన నారా రోహిత్

**సంక్షేమ పథకాలకు ఆద్యుడు**
**నందమూరి తారకరామారావు**



**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-**తెలుగు ప్రజల గుండెచప్పుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని ప్రముఖ సినీ నటులు యువ నాయకులు నారా రోహిత్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ లు మంగళవారం ఆవిష్కరించారు. రామచంద్రపురం బైపాస్ రోడ్డు సెంటర్లో పసలపూడి వద్ద తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం సుమారు తొమ్మిది లక్షలు వెచ్చించి ఈ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.ఆవిష్కరణ అనంతరం నారా రోహిత్ పార్టీ నాయకుల నుద్దేశించి మాట్లాడుతూ తెలుగు ప్రజల కీర్తిని ప్రపంచ నలు దిశలా వ్యాపింపజేసిన నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహం ఆవిష్కరించడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. పరిపాలనలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే రాష్ట్రంలో కూటమి పాలన సాగుతుందని అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను అమలు చేస్తూ సీఎం చంద్రబాబు నాయుడు మంచి పరిపాలన అందిస్తున్నారన్నారు. రామచంద్రపు రంలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రశంసించారు.రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీను స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి తెచ్చి రికార్డు సృష్టించిన మహానేతగా అభివర్ణించారు.తెలుగు ప్రజల ఆరాధ్య నటుడిగా, అన్ని రకాల పాత్రలు పోషించిన మహానటుడుగా కీర్తింపబడ్డారన్నారు.కిలో రెండు రూపాయలు పథకం,పేదలకు పింఛన్ వంటి పథకాలను ప్రవేశ పెట్టి రాష్ట్ర పాలనలో అనేక సంస్కరణలు ప్రవేశ పెట్టి తెలుగు జాతి ఖ్యాతిని చాటి చెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని,ఆయన చేసిన సేవలు చిరకాలం నిలిచిపోతాయన్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం,ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్,గంధం పల్లంరా జు, కూటమి పార్టీ నాయకులు, మహిళా నాయ కులు, తెలుగుదేశం పార్టీ ఆయా మండలాల అధ్యక్షా కార్యదర్శులు, అభిమానులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.అనంతరం నారా రోహిత్ ను,మంత్రి సుభాష్ ను,శిల్పి వడయార్ ను కూటమి నాయకులు సత్యం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

# విద్యార్థులకు నులు పురుగు మాత్రలు వేసిన ఆరోగ్య శాఖ సిబ్బంది

**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-** రామచంద్రపురం పట్టణంలో గల పలు ప్రభుత్వ,ప్రయివేట్ పాఠశాలలు మరియు కళాశాల లకు చెందిన విద్యార్థిని,విద్యార్థులకు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది నులు పురుగు మాత్రలు వేశారు.మంగళవారం స్థానిక గరల్స్ హైస్కూల్ లో మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి బాలికలకు నులు పురుగులు మాత్రలు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.విద్యార్థిని, విద్యార్థులందరూ తప్పని సరిగా నులు పురుగు మాత్రలు వేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీదేవి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు డాక్టర్ గోపి కృష్ణ,డాక్టర్ శివారెడ్డి,డాక్టర్ సుధీర్, హెల్త్ సూపర్ వైజర్



మరియమ్మ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఏఎన్ ఎంలు,ఆశా వర్కర్ లు, వైద్య,ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకాల విజయోత్సవం

**పాల్గొన్న ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ**




**అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి.గన్నవరం నియోజకవర్గంలో రైతుల ఆనందో త్సాహం నెలకొంది. పి.గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ %-% పీఎం కిసాన్ పథకాల కింద రైతులకు మొదటి విడతగా ?7,000 చొప్పున నిధులు జమ అయ్యాయి. మొత్తం 23,727 మంది రైతుల ఖాతాల్లో ?16.31 కోట్ల రూపాయలు నేరుగా జమ చేయబడ్డాయి ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నిధులను మంజూరు చేయడంతో, స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రైతులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. సుమారు 100 ట్రాక్టర్లతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి అంబాజీపేట మార్కెట్ యార్డ్ వరకు ర్యాలీ ఉత్సాహంగా సాగింది. “అన్నదాత సుఖీభవ” అంటూ నినాదాలతో రైతులు హోరెత్తించారు. ఈసందర్భంగా రైతులు, ఎన్నికల హామీ నిలబెట్టుకుని అన్నదాత సుఖీభవ పథకం కింద తొలివిడతగా ?7,000 చొప్పున జమ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , జనసేన అధినేత పవన్ కళ్యాణ్ , కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ: అన్నదాతకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. సంక్షోభంలోనూ సంక్షేమం, అభివృద్ధే మా ధ్యేయం. రైతులు లేకపోతే ప్రభుత్వం లేదు, జీవనం లేదు. రాష్ట్ర అభివృద్ధి అన్నదాత సంతోషంతోనే సాధ్యమవుతుంది అని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయంతో రైతులు అప్పుల బారిన పడకుండా ధైర్యంగా సాగు చేసుకునే పరిస్థితి ఏర్పడిందని, భవిష్యత్తులో ఇంకా ఎక్కువ సాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కోటమ్మ నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రెవిన్యూ లో కాసుల దేవుడు

**బర్త్ అండ్ డెత్ లో దొరికిన శ్రీనివాసుడు**

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అమలాపురం మున్సిపాలిటీ లో అవుట్ సోర్సింగ్ పద్దతి పై పనిచేస్తున్న ఒక ఉద్యోగి నకిలీ జనన ధ్రువీకరణ పత్రాలను మరియు నకిలీ వెబ్ సైట్ ను తయారుచేసి వేలలో వసూలు చేస్తునట్లుగా సమాచారం. ఇదే విషయంలో గత కొన్ని నెలలుగా పదుల సంఖ్యలో నకిలీ జనన



మరియు మరణ ధ్రువీకరణ ప్రత్రాలు తయారు చేస్తునట్లు ఈ వ్యవహారంలో అనధికారుల కనుసైగలలో జరుగుచున్నదని పట్టణ ప్రజలు వాపోతున్నారు. గతంలో ఇదే ఉద్యోగిపై కలెక్టర్ వారి కార్యాలయం నందు అనేక ఫిర్యాదులు వచ్చి ఉన్నవి. మున్సిపల్ కార్యాలయంలో బర్త్ అండ్ డెత్ విభాగం మొత్తం ఔట్సోర్సింగ్ సిబ్బంది చేతిలోనే. కొన్ని రాజకీయ ఒత్తిడిల వలన అవుట్సోర్సింగ్ సిబ్బంది పై మున్సిపల్ అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. సదరు ఔట్సోర్సింగ్ ఉద్యోగిపై మున్సిపల్ అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకుంటారో ఎంతోమంది కమిషనర్లు వచ్చారు, వెళ్లారు,ప్రస్తుత డైనమిక్ కమిషనర్ ఈ వ్యవహారమును మరియు ఈ మున్సిపాలిటీను ఏ విధంగా ప్రక్షాళన చేస్తారో వేచి చూడాల్సి ఉన్నది.

## ఘనంగా మెర్నీపాడు సర్పంచ్ అశోక్ పుట్టినరోజు వేడుకలు....



**మండపేట మండలం... విశ్వం వాయిస్ న్యూస్...** మండపేట మండలం మెర్నీపాడు సర్పంచ్ గారపాటి అశోక్ కుమార్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మెర్నిపాడు లో అశోక్ యూత్ ఆధ్వర్యంలో వేడుకలు అభిమానులు నిర్వహించారు. ధవళేశ్వరం పలుకు ( మూగ, వినికిడి లోపం) పాఠశాలలో విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేశారు. అక్కడ విద్యార్థుల మధ్య పుట్టిన రోజు కేక్ కట్ చేసారు. గారపాటి అశోక్ కుమార్ 41వ పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వైసిపి నాయకులు పిల్లా వీరబాబు, వైసిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## డీఎస్సీలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ విద్యార్థిని దేవిశెట్టి దివ్య ప్రభ ప్రతిభ

**92.04 మార్కులతో ఉత్తీర్ణత సత్కరించి అభినందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేట స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ మెగా డీఎస్సీ కోచింగ్ తీసుకుని డీఎస్సీ ఫలితాలలో92.04 మార్కులతో ప్రతిభ క నపరిచిన దేవిశెట్టి దివ్య ప్రభను ఘనంగా సత్కరించి అభినందించి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆశీస్సులు అందజేశారు . ఈ సందర్భంగా దివ్య ప్రభ మాట్లాడుతూ పోలవరం నిర్వాసితుల మైన మాకు గోకవరం మండలంలో నిర్వాసితులుగా ఉంటున్నా మని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో జగ్గంపేట వచ్చినప్పుడు ఒక అమ్మాయి పెన్ను అందించి మీరు అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పెన్నుతో మెగాడీఎస్సి పై మొట్ట మొదటి సారి పెట్టాలని కోరడం జరిగిందని అందులో భాగంగా చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే మొదటి సంతకం గా మెగా డీఎస్సీ పై పెట్టడం జరిగిందని, ఇదే అవకాశంగా డీఎస్సీలో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరికతో ఆశగా ఎదురుచూస్తున్న నాకు సోషల్ మీడియాలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా మెగా డీఎస్సీ కి కోచింగ్ అందిస్తున్నారని తెలిసి అందులో చేరడం జరిగిందని, ఉభయ రాష్ట్రాల్లోని కార్పొరేట్ పేకాలిటీ, అనుభవజ్ఞులైన అధ్యాపకుల ను తీసుకొచ్చి అత్యుత్తమ కోచింగ్ అందించడమే కాకుండా జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా,టీచర్ ఎలిజిబిలిటీ టెట్, డీఎస్సీ మెటీరియల్ తోపాటు ఉచిత భోజనం వసతి కల్పించడం , ఇబ్బందులు లేకుండా బస్సు షెల్టర్ నిర్మించడం, ప్రతిరోజు ప్రైవేట్ క్లాసులు చెప్పించి మళ్లీ ప్రైవేటు బస్సులలో మా గమ్యస్థానాలకు చేర్చడం మే కాకుండా జ్యోతులనెహ్రూ ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణిమ్మ వచ్చి మా యోగక్షేమాలు, వసతులతో పాటు మాకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించారని అదేవిధంగా జ్యోతుల నవీన్ కుమార్ కూడా నిరంతరం మాపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి మాకు ఏమేమి కావాలో అవన్నీ సమకూర్చే వారిని ,ఈరోజు ఈ డీఎస్సీలో ఇన్ని మార్కులు సాధించానంటే అది ఒక జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ అందించిన కోచింగ్ వల్లే సాధ్యమైందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబు, కందుల చిట్టిబాబు, కంటే ఉదయభాస్కర్, తోలేటి సూర్యనారాయణ, నీలం చక్రధర్ రావు , పడాల బాలాజీ , ముమ్మిడివరపు సురేష్, గద్దే మారుతి , పురె సూరన్న తదితరులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ కాంటీన్‌లో అన్నదానం చేసిన జగ్గంపేట జనసేన నియోజక వర్గ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్

ప్రతి మంగళవారం నిర్విరామ సేవా కార్యక్రమం



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేట పట్టణంలోని పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ కాంటీన్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ చైర్మన్ మరియు జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై పేదలకు స్వయంగా అన్నం వడ్డించారు.జనసేన నాయకులు మాట్లాడుతూ, అందరికీ అన్నం పెట్టిన మహనీయురాలు డొక్కా సీతమ్మను ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకున్నట్లే, తుమ్మలపల్లి రమేష్ పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో గత ఎన్నికల అనంతరం నుండి ప్రతి మంగళవారం తన సొంత ఖర్చుతో నిరంతరం ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, కురుమళ్ళ నాగేశ్వరరావు, బుదిరెడ్డి శ్రీనివాస్, అంకం ఓం కృష్ణ, గంధం శ్రీను, ముత్యాల సుబ్బారా యుడు, మత్స తిరుపతి రాయుడు, చిరుత తాతజీ, యర్రా సాయి, సూరబతుల వీరబాబు, మండపాక శివ, అడబాల వీరబాబు, కాయల మణికంఠ, పాలెం బాబీ, కోలమూరి బుజ్జి, ఎలిగంటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గేదెల దొంగలను అరెస్ట్ చేసిన గండేపల్లి పోలీసులు

**జగ్గంపేట : విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా గండేపల్లి మండలం తాళ్లూరు%-%ఉప్పలపాడు రోడ్డులో, ఉప్పలపాడు గ్రామంలో నాలుగు పాడి గేదెల దొంగతనానికి పాల్పడిన నలుగురు ముద్దాయిలను గండేపల్లి ఎస్.ఐ. శివ నాగబాబు తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నారు.అశ్వరావుపేటకు చెందిన ఈ. చరణ్ (21), ఎన్.ఎన్. తిరుపతి (20), వి.ఆర్. కుమార్ (29), బి. వీరేంద్ర (19)లను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి దొంగిలించిన నాలుగు పాడి గేదెలు (విలువ సుమారు రూ.1,60,000), ఒక బడా దోస్త్ వాహనం, ఒక మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.

# మామిడాడ గ్రామంలో ఆయిల్ ఫామ్ తోటల విస్తరణ మహోత్సవం



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** ఆయిల్ పామ్ తోటల విస్తరణ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం మామిడాడ గ్రామంలో మంగళవారం ఉద్యాన శాఖ, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ పామ్ ఆయిల్ కంపెనీ వారి ఆధ్వర్యంలో గ్రామం లోని రైతులకు పామ్ ఆయిల్ మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిప్యూటీ జనరల్ మేనేజర్ ఏఎస్ ప్రకాష్ ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ పామ్ ఆయిల్ తోటల సాగులో జగ్గంపేట మండలం లోని రైతులు అత్యధిక సంఖ్యలో ఆసక్తి చూపిస్తున్నారని, అధిక సంఖ్యలో రైతులు 30 నెలలకే గెలలు కొడుతున్నారని, క్రొత్త విధానాలు అవలంబించడం, సాగులో యాంత్రీకరణ పద్ధతులు తీసుకురావటం వలన రైతులు అత్యధిక ఆదాయం పొందుతున్నారని మరియు ఇక్కడి సారవంతమైన నేలలు పామ్ ఆయిల్ పంటకు అత్యంత అనుకూలంగా ఉంటాయి అని చెప్పారు అదేవిధంగా పామ్ ఆయిల్ పంట అందరి రైతులకు అనుకూలమైన పంట అని, మన సంస్థ పరిధిలో అర్ధ ఎకరా రైతు నుండి 100 ఎకరాలు పైబడి సాగు చేస్తున్న రైతులు ఉన్నారని తెలియజేశారు.కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ రాయితీలను గురించి వివరించారు. దేశంలో పామాయిల్ వినియోగంలో పోలిస్తే పండించే పంట 25%కు మించట్లేదని అందువలన పామ్ ఆయిల్ పంట అవసరం దేశానికి ఎక్కువగా ఉందని తెలియజేశారు. దేశంలో పామ్ ఆయిల్ సాగులో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉంటుందని, ఈ పంట వల్ల చాలా మంది రైతులు లబ్ధి పొందుతున్నారని తెలియజేశారు.హార్టికల్చర్ అధికారి శ్రీమతి ఎ .శ్రీవల్లి గారు మాట్లాడుతూ గండేపల్లి మరియు జగ్గంపేట మండలలో 150 హెక్టార్లలో పామ్ ఆయిల్ మొక్కలు ప్రస్తుత 2025 - 26 సంవత్సరంలో నాటి ఉన్నారని, ప్రభుత్వం1 హెక్టార్లలో మొక్కలు కు 29000 రూపాయలు, ఎరువులు రూపంలో మొదటి నాలుగు సంవత్సరాలకు 21000 రూపాయలు అందచేస్తున్నదని మరియు అంతరపంటల రూపంలో మరియొక 21000 రూపాయలు అందచేస్తోందని చెప్పారు. ఇతర ఉద్యాన పంటలకు ఉన్నటువంటి సబ్సిడీలు కూడా పూర్తిగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యాన సహాయకురాలు ఆర్ .సీత , మాజీ ఎంపీటీసీ పెంటకోట సత్యనారాయణ,దేశెట్టి శ్రీనివాసరావు, ఇర్రిపాక మాజీ సర్పంచ్ కొండ్రపు సూర్యారావు , కొండ్రపు సూరిబాబు మరియు ఆయిల్ పంప్ కంపెనీ సిబ్బంది టెక్నికల్ ఆఫీసర్ సిహెచ్ దుర్గాప్రసాద్, జగ్గంపేట క్లస్టర్ ఇంచార్జ్ కె .రామకృష్ణ జీ. మారావు మరియు అధిక సంఖ్యలో పామ్‌ఆయిల్ రైతులు పాల్గొన్నారు.

# రైతులు వ్యవసాయ ఆధునీకరణ యంత్రాలు అందిపుచ్చుకోవాలి

**ఆధునిక యంత్రాలతో వ్యవసాయం లాభసాటి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేట వ్యవసాయాన్ని లాభసాటి చేయాలని దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 80% రాయితీతో రైతులకు డ్రోన్లు అందిస్తోంది ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట ఎమ్మెల్యే క్యాంప్ లో కిర్లంపూడి మండలం వీరవరం, తామరాడ గ్రామాలకు చెందిన శ్రీ సత్య ఆగ్రో సి హెచ్ సి గ్రూప్, ముద్దు కృష్ణ డ్రోన్ సి హెచ్ సి రైతు గ్రూపులకు రెండు డ్రోన్ లు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏపీలో వ్యవసాయ పెట్టుబడులను తగ్గించడానికి సకాలంలొ పురుగు మందులు మరియు సూక్ష్మ ఎరువులను పంటలకు అందించడానికి వ్యవసాయ డ్రోన్ పరికరాలను వినియోగించేలా సబ్సిడీపై వాటిని ప్రభుత్వం సరఫరా చేస్తుందనివాటితో అన్నదాతలు ఎరువులు, పురుగుమందులు పిచికారీ చేసేలా చర్యలు తీసుకుంటోంది. సాగుకు సాంకేతికతను జోడిస్తే ఖర్చులు ఆదా అవుతాయని, సేద్యం లాభసాటిగా మారుతుందని ఈ ఏడాది ప్రభుత్వం జిల్లాల వారీగా పరిమితంగా రైతు గ్రూపులకు డ్రోన్లు అందిస్తుందని అందులో భాగంగా వీరవరం, తామరాడ గ్రామాలకు చెందిన ముద్దుకృష్ణ డ్రోన్ సిహెచ్ శ్రీ గ్రూప్, శ్రీ సత్య ఆగ్రో సిహెచ్ సి రైతు గ్రూపు లకు అందించామని అన్నదాతలనుప్రోత్సహించడానికి రాష్ట్రానికి 875 యూనిట్లు మంజూరు చేసింది. ఐదుగురు రైతుల గ్రూపును లబ్ధిదారులుగా గుర్తించింది. జిల్లాల వారీగా ఎంపిక పూర్తి చేసి వ్యవసాయ శాఖతో వారికి శిక్షణ ఇప్పించింది. ఈ డ్రోన్లు అందిస్తున్నామని రూ.8 లక్షల రాయితీతో : ఒక్కో యూనిట్ ధర రూ.9.80 లక్షలు. ఇందులో రైతుల వాటా రూ.1.80 లక్షలు. మిగిలిన రూ.8 లక్షలు ప్రభుత్వమే భరిస్తుంది. రైతుల వాటాను బ్యాంకుల ద్వారా రుణమిప్పించి డ్రోన్ కంపెనీలకు చెల్లించేలా చర్యలు తీసుకుంది. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ సందర్భంగా కిర్లంపూడి మండల వ్యవసాయ అధికారి ణి నాగం సుధా మాధురి మాట్లాడుతూ కిర్లంపూడి మండలంలో ఇప్పటికే 3 డ్రోన్లు అందించామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్, ఎంపీపీ తోట రవి, మండల టిడిపి అధ్యక్షులు, వీరం రెడ్డి కాశి బాబు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, అనుకుల శ్రీకాంత్, గుడాల రాంబాబు, ఏ ఈ ఓ సురేష్, వి ఏ ఏ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# అవయవ దాన దినోత్సవం "అనుసరించు పిలుపు"

**కాకినాడ సిటీ, విశ్వంవాయిస్:** అవయవ దాన దినోత్సవం ప్రతి సందర్భంగా ఈ ఏడాది థీమ్"అనుసరించు పిలుపు ఈ థీమ్ ఉద్దేశం ౦ అవయవ మార్పిడి కోసం ఎదురుచూస్తున్న వేలాది మంది పిలుపుని గమనించి, తక్షణమే ముందడుగు వేయడం, అవయవ దానం ద్వారా వారి జీవితానికి వెలుగుని, ఆశను అందించడం కార్యక్రమండా .డి వి ఎస్ సోమయాజులు (నెఫరాలజిస్ట్ మరియు కిడ్నీ ట్రాన్స్ప్లాంట్ ఫిజిషియన్) ట్రస్ట్ హాస్పిటల్స్ అధ్యర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ



ప్రజల్లో అవగాహన కోసం ప్రశ్న%-%సమాధానాలు:

ప్రశ్న 1: అవయవ దానం అంటే ఏమిటి?
సమాధానం: మరణానంతరం లేదా జీవితకాలంలో ఇతరులకు అవసరమైన అవయవాలు లేదా గుడ్డులు ఇవ్వడం ద్వారా వారికి ప్రాణదానం చేయడం.

ప్రశ్న 2: ఎవరు అవయవ దాతలు కావచ్చు?
సమాధానం: ఆరోగ్యంగా ఉన్నవారు జీవితకాలంలో కొన్ని అవయవాలు (ఉదా: ఒక కిడ్నీ, కాలేయ భాగం) దానం చేయవచ్చు. బ్రెయిన్ డెత్ లేదా మరణం తర్వాత అనేక అవయవాలు మరియు గుడ్డులు దానం చేయవచ్చు.

ప్రశ్న 3: ఏ అవయవాలు దానం చేయవచ్చు?
సమాధానం: గుండె, కాలేయం, రెండు కిడ్నీలు, ఊపిరితిత్తులు, ప్యాంక్రియాస్, కర్ణపుటం (కోర్నియా), చర్మం, ఎముకలు మొదలైనవి.


ప్రశ్న 4: అవయవ దానం వల్ల ప్రయోజనం ఏమిటి?
సమాధానం: ఒక దాత కనీసం 8 మంది ప్రాణాలను కాపాడగలరు, 50 మందికి పైగా వారి జీవన నాణ్యతను మెరుగుపరచగలరు.

ప్రశ్న 5: ఎక్కడ నమోదు చేసుకోవాలి?
సమాధానం: రాష్ట్ర అవయవ మార్పిడి సంస్థలు, గుర్తింపు పొందిన ఆసుపత్రుల ద్వారా నమోదు చేసుకోవచ్చు.

ప్రశ్న 6: ప్రజలకు మీ సందేశం ఏమిటి?
సమాధానం: ప్రతి అవయవ దాత నిర్ణయం అనేది ఒక పిలుపుకు స్పందించడం. ఇది మరణానంతరం కూడా వెలుగుని, ఆశను అందించే అత్యున్నత మానవీయ సేవ
అవయవ దానం ఒక సదాచారం మాత్రమే కాదు అది ఒక ప్రాణదానం అన్నారు. ఈ అవయవ దాన దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ ఈ పిలుపుని వినాలి, స్పందించాలి, నమోదు చేసుకోవాలి అవగాహన కల్పించి ప్రజలను సూచించారు.

## ఎమ్మెల్యే జ్యోతుల ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేసిన నాయి బ్రాహ్మణ సంఘం

**నాయి బ్రాహ్మణ కుటుంబాలకు అండగా సెలూన్ షాపులకు 200 యూనిట్ల ఉచిత కరెంట్ పై హర్షం వ్యక్తం చేసిన నాయి బ్రాహ్మణులు**



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేట స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ కార్యదర్శి సాంబేరపు వరప్రసాద్ ఆధ్వర్యంలో జగ్గంపేట నాయి బ్రాహ్మణ సంఘం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను కలిసి ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ముందుగా టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయనందమూరి తారకరామారావు కి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపి బిసి సెల్ కార్యదర్శి ఎస్ వి ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నాయి బ్రాహ్మణులు తెలుగుదేశం పార్టీ అండగా ఉన్నారని నాడు ఎన్టీఆర్, నేడు చంద్రబాబు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మా అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అందులో భాగంగా సెలూన్ షాపులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించి నాయి బ్రాహ్మణుల కుటుంబాలను ఆదుకున్నాయని అదే విధంగా ఆదరణ పథకం కూడా అందించి మాకు ఎప్పుడు అండగా ఉంటున్న టిడిపి మా కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కూడా ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, మల్లువలస ఈశ్వరరావు, ఎస్ వెంకటేశ్వరరావు, కే నూకరాజు, కే రాముడు (కృష్ణ), ఎం సుందరం, ఎస్ వీరకుమార్, ఎం మణికంఠ, కే జగదీష్, జి సతీష్, ఏ ప్రసాద్, కే శ్రీను, ఆర్ రమేష్, ఏ బుజ్జి, ఏ రాజేష్, ఎం రాజారావు, ఎం బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## మండల టిడిపి అధ్యక్షులు జీను మణి బాబును ఘనంగా సత్కరించిన ఆర్ఎంపీ డాక్టర్ అసోసియేషన్



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేట నూతనంగా జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షుడిగా నియమితులైన జీనుమణి బాబును స్థానిక శ్రీరామ నగర్ లో జగ్గంపేట కమ్యూనిటీ పారామెడికల్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మూర్తి, గండేపల్లి మండల అధ్యక్షులు ఎస్కే నూరుద్దీన్ భాష ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మణి బాబు మాట్లాడుతూ పేదవారు అనారోగ్యంగా ఉంటే నిత్యం అందుబాటులో ఉంటూ ప్రాథమిక వైద్య సేవలు అందించే ఆర్ఎంపీ డాక్టర్స్ కి ప్రభుత్వం నుండి ఈ సహాయ సహకారాలు కావలసిన అందిస్తానని అన్నారు. ఆర్.ఎం.పి డాక్టర్ల అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ తమ అసోసియేషన్ కి సొంత స్థలం ఉంది భవన నిర్మాణానికి ప్రభుత్వం నుండి సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దీప్తి స్కానింగ్ అధినేత వెలిశెట్టి బుజ్జి, దేవరపల్లి మూర్తి, పిలా మహేష్, చెలికాని హరిగోపాల్, మండల పిఎంపి ప్రెసిడెంట్ ఎస్.కె నూరుద్దీన్ భాష సెక్రటరీ జగతా బాబ్జి ట్రెజరర్ ఏ సత్యనారాయణ గౌరవ అధ్యక్షులు నాగరాజు దిడ్డిసుబ్బారావు కే కృష్ణ జగదీష్ శివ శ్రీనివాస్ ఎస్ కే వలి షా వీరబాబు ఏ సత్యనారాయణ చిన్న బాబు సభ్యులందరూ సన్మానించడం జరిగినది జగ్గంపేట గండేపల్లి మండలాల యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 150 ట్రాక్టర్లతో అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ

**హాజరైన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్**

ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. జగ్గంపేట రావులమ్మ ఆలయం వద్ద నుంచి 150 ట్రాక్టర్లతో బయలుదేరిన ర్యాలీని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. నియోజవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ టాక్టర్ నడుపుతూ ర్యాలీ పద్మనాభ నగర్ కోనేటి వీధి మెయిన్ రోడ్డు మీదుగా గండేపల్లి మండలం మురారి వెళ్లి అక్కడ నుండి గండేపల్లి ఎన్టీఆర్ విగ్రహం వరకు నిర్వహించారు. చైతన్య రథం పై రైతు వేషధారణలో ఎమ్మెల్యే నెహ్రూ యాత్రలో పాల్గొన్నారు. యాత్రలో 150 ట్రాక్టర్లు పాల్గొన్నాయి. రైతు కూలీలను పలకరించారు. జయకృష్ణ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులను అన్ని విధాల ఆదుకునేందుకు విత్తనాల పంపిణీ నుంచి ఎరువులు, సాగునీరు తదితర విషయాల్లో రైతులకు మేలు చేసే విధంగా చర్యలు చేపడుతోందని అన్నదాత సుఖీభవ తో రైతులకు మరింత మేలు జరిగిందని ఆగస్టు 15 నుండి స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరుగుతుందని సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని ఎమ్మెల్యే నెహ్రూ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, ఎస్వీఎస్ అప్పలరాజు, కోర్పు లచ్చయ్య దొర, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు, జీను మణిబాబు, పోతుల మోహనరావు, వీరం రెడ్డి కాశి బాబు, పిల్ల చంటిబాబు, మారిశెట్టి భద్రం, ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ లు అడబాల భాస్కరరావు, బస్వా వీరబాబు, ఉంగరాల రాము, సొసైటీ చైర్మన్ కంటిపూడి సత్యనారాయణ, కందుల చిట్టిబాబు, జాస్తి వసంత్, బొల్లా%శీ%రెడ్డి రామకృష్ణ పాండురంగ రాంబాబు, అధిక సంఖ్యలో రైతులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# నేషనల్ సీనియర్ బేసిక్ స్కూల్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం





**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** నేషనల్ సీనియర్ బేసిక్ స్కూల్ నకు నూతనంగా ఏర్పాటైన కమిటీ సభ్యులు స్కూల్ ఆవరణలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 ఇండోమెంట్ కమిటీల్లో ప్రస్తుతం 8 కమిటీలు ప్రకటించడం జరిగిందన్నారు. త్వరలోనే ఆ కమిటీలు కూడా ప్రమాణ స్వీకారం చేస్తామన్నారు. మిగిలిన కమిటీలు కూడా త్వరలోనే ప్రకటించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి గౌరవం దక్కుతుందన్నారు. గత పాలకులు ఈ స్కూల్ గురించి ఏం పట్టించుకోలేదన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాక నేషనల్ సీనియర్ బేసిక్ స్కూల్ ని ఉన్నత పాఠశాలగా మార్చామన్నారు. ఐ డి బి ఐ బ్యాంకు సి ఎస్ ఆర్ నిధులు 2 లక్షలతో విద్య సౌకర్యాలు సంకుర్చామని గుర్తు చేశారు. రూ. 250 కోట్లతో నగరంలో అభివృద్ధి పనుల చేపట్టడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా ఇలానే పని చేస్తామన్నారు. మా భవాని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకున్న దేవిచౌక్ నకు చెందిన ఒకరు ముందుకు వచ్చి జాంపేట లూథరన్ స్కూల్లో విద్యార్థుల కోసం రూ. 20 లక్షలతో డైనింగ్ హాల్ నిర్మించేందుకు ముందుకు వచ్చి దాని పనులు కూడా తన చేతులు మీదుగానే ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. నూతన కమిటీ చైర్మన్ గా చింతా జోగినాయుడు, డైరెక్టర్లుగా కర్రి గాయత్రి, మారిశెట్టి శ్యామ్ కుమార్, చొక్కకుల రమణి కుమారి, అడపా శివ కుమార్, పొట్నూరి సత్యనారాయణ, కోళ్ల శ్రీనివాసరావు, దోమాడ భాగ్యలత, పాలేపు సాయి రమణి కుమారి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవము లో కూటమి నాయకులు వర్రే శ్రీనివాసరావు, దొండపాటి శంకరావు, మజ్జి రాంబాబు,వై శ్రీను,బుడ్డిగ రాధా, నల్లం శ్రీను, సనపతి సత్తిబాబు, కొల్లి బుజ్జి, ద్వారా పార్వతి సుందరి, కోసూరి చండిప్రియ,కప్పల వెలుగు కుమారి, మీసాల నాగమణి, కర్రి కాశి, వీరా రాము, బర్ల గిరిజ, మళ్ల వెంకట రాజు, అధిక సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం

చంద్రబాబు చిత్రపటానికి నాయీ బ్రాహ్మణుల పాలాభిషేకం

అన్ని వర్గాలకు సంతృప్తికరమైన పాలన అందిస్తున్నాం

ఎమ్మెల్యే ఆదిరెడ్డి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఎన్నికల సమయంలో నాయి బ్రాహ్మణులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ నాయి బ్రాహ్మణుల షాపులకు 200 యూనిట్ల వరకు విద్యుత్ బిల్లును ఉచితం చేస్తూ మాట నిలబెట్టుకున్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని ఆయన ఆలోచన విధానంతో అన్ని వర్గాలకు సంతృప్తికరమైన పాలన అందిస్తున్నారని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. నాయి బ్రాహ్మణులకు 200 యూనిట్లకు ఉచిత విద్యుత్తును పెంచుతూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సాధికారిక సమితి–రాజమహేంద్రవరం సిటి నాయి బ్రాహ్మణుల సంఘీయుల ఆధ్వర్యంలో గోకవరం బస్టాండ్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం ఉదయం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పాల్గొని పాదాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తున్నారని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని అన్నారు. నాయీ బ్రాహ్మణుల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచేందుకే 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును అందిస్తున్నారని, నాయీ బ్రాహ్మణులు కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు.రాజమహేంద్రవరం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దాస్యం ప్రసాద్,తెలుగు యువత నగర కార్యదర్శి కందికొండ అనంత్,సాధికారిక సమితి నగర అధ్యక్షుడు అలజంగి దేవుడు మాట్లాడుతూ తొలి నుంచి నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేసేది చంద్రబాబు నాయుడు ఒక్కరేనని, కూటమి ప్రభుత్వంలో కూడా ఉచిత విద్యుత్ 200 యూనిట్లకు పెంచి తమ జీవితాలను వెలుగులతో నింపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు తాడి దుర్గాప్రసాద్, నాయి బ్రాహ్మణ సాధికారిక సమితి నాయకులు కోటిపల్లి చంద్రశేఖర్, పెండ్యాల నాగేశ్వరరావు, కోరిపల్లి నాగేశ్వరరావు, బలగం కిరణ్, జామి ప్రసాద్,పాతర్లపల్లి సురేష్, రాజన్న సత్తిరాజు, కరాసి శ్రీను, చిట్టాబత్తుల వరబాబు, ముక్కాల సందీప్, యానాపు మధు, ఇనపగుత్తి ఈశ్వరరావు,రాలి పైడ్రాజు, రాలి సత్తిరాజు, అప్పలరాజు,విజయ శేఖర్ పాల్గొన్నారు.డ్ చేశారు.

# సెయింట్ ఫాల్స్ లూథరన్ చర్చి నందు నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ కొవ్వూరు నియోజకవర్గం నూతన కార్యవర్గ పదవీ ప్రమాణ స్వీకారం



**కొవ్వూరు, విశ్వం వాయిస్ న్యూస్** భారతదేశంలో క్రైస్తవ సంఘాల అభివృద్ధి క్రైస్తవుల ఐక్యతే లక్ష్యంగా నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ పనిచేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జార్జి ముల్లర్ అన్నారు. మంగళవారం కొవ్వూరు పట్టణం మెరక వీధి నాలుగో వార్డ్ నందు ఉన్న సెయింట్ ఫాల్స్ లూథరన్ చర్చి నందు నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ కొవ్వూరు నియోజకవర్గం నూతన కార్యవర్గ పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఎన్సిసి రాష్ట్ర పొలిటికల్ వింగ్ అధ్యక్షులు రెవరెండ్ డాక్టర్ కే సాక్షి బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గ నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ నూతన అధ్యక్షులుగా రెవరెండ్ వీ జీ విల్సన్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా హిజ్కియా రాజు, ఉపాధ్యక్షులుగా ఎం రాజారావు, ప్రధాన కార్యదర్శిగా రెవరెండ్ అబ్రహం, సహాయ కార్యదర్శిగా రెవరెండ్ సంతోష్ కుమార్, కోశాధికారిగా ఎం మోహన్ రావు, లతోపాటు నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ వింగ్స్ అధ్యక్షులుగా 15 మంది, మెయిన్ కేటగిరి సభ్యులుగా 17 మందిని ఎంపిక చేసి పదవి బాధ్యతలను అప్పగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిషప్ డాక్టర్ ఎం విలియమ్స్ మాట్లాడుతూ పదవులు అలంకారప్రాయానికి కాకుండా బాధ్యతగా సంస్థ అభివృద్ధికి పని చేయాలన్నారు నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ లో కొవ్వూరు నియోజకవర్గం పరిధిలో పదవులు పొందిన సభ్యులందరినీ అభినందించారు. క్రైస్తవుల అభివృద్ధికి సామాజిక బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓ మనోజ్ బాబు, రాష్ట్రకార్యదర్శి డేవిడ్ రాజు, రాష్ట్ర కోశాధికారి ఏడిపి ప్రసాద్ రాష్ట్ర పొలిటికల్ వింగ్ అధ్యక్షులు కే సాయిచి బాబు ఏ శ్యాంబాబు బ్లెస్సింగ్ రాజు డాక్టర్ మధు తదితరులు పాల్గొన్నారు

## బార్బర్ పోస్టు పునరుద్ధరించాలి..

– మంత్రి సత్యకుమార్ కి యానాపు ఏసు వినతి



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులలో బార్బర్ పోస్టు పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖమంత్రి సత్య కుమార్ యాదవ్ కు రాష్ట్ర నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు విజ్ఞప్తి చేశారు. మంగళవారం నగరానికి విచ్చేసిన మంత్రికి ఆయన ఒక వినితి పత్రం సమర్పించారు. ప్రభుత్వ వైద్య ఆసుపత్రులలో రోగులకు వైద్య సేవలలో భాగంగా తప్పనిసరిగా క్షౌర సేవలు చేయడానికి బార్బర్ ఉండేవాడని, అయితే గవర్నమెంట్ ఆసుపత్రులలో కాలక్రమేనా ఈ పోస్టును తొలగించారని వినతిపత్రంలో పేర్కొన్నారు. అసలే అంతంత మాత్రంగా ఉన్న నాయి బ్రాహ్మణ క్షవరవృత్తిదారులకు ఉపాధి అవకాశాలు దీనివలన మరింత దెబ్బతిన్నాయని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు కొండంత అండగా ఉన్న తరుణంలో ప్రభుత్వ ఆసుపత్రులలో బార్బర్ పోస్టులు పునరుద్ధరించాలని ఏసు కోరారు.తద్వారా నాయి బ్రాహ్మణులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

# నూలిపురుగుల నివారణ దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు





**కొవ్వూరు, విశ్వం వాయిస్ న్యూస్** బాలబాలికల్లో నూలిపురుగుల సమస్య నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతి ఏటా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తుందని కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం కొవ్వూరు పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్ నందు అంతర్జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం సందర్భంగా గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రెండు విడతల్లో నూలి పురుగుల నివారణ మాత్రలు విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేస్తుందని అన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి, మున్సిపల్ మాజి చైర్మన్ సూరపనేని చిన్ని, ద్వి సభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ, కొవ్వూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాయన రామకృష్ణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుమక జయరాజు మరియు టిడిపి నాయకులు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు

# పైడిమెట్ట మండల పరిషత్ బేసిక్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం



**కొవ్వూరు, తాళ్లపూడి– విశ్వం వాయిస్ న్యూస్ :** పైడిమెట్ట మండల పరిషత్ బేసిక్ ప్రాథమిక పాఠశాల లో మంగళవారం జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది పాఠశాలకు విచ్చేసి నులి పురుగులు అంటే ఏమిటి ? వాటి వల్ల వచ్చే నష్టాలు వివరించారు. ఎం ఎల్ హెచ్ పి సుధారాణి విద్యార్థులకు వివరిస్తూ, ఫిమేల్ ఎం పి హెచ్ ఎ కె .విజయ కుమారి చేతులను శుభ్రపరచు కొనుట వలన కలిగే లాభాలు, చేతులను శుభ్రం చేయుటకు గల ఏడు విధానాలను వివరించారు. భోజనం అనంతరం ప్రధానోపాధ్యాయుని చేతుల మీదుగా విద్యార్థులకు నులి పురుగుల నిర్మూలన కొరకు మాత్రలను నమిలి మింగించారు. మాత్రలు మింగిన తర్వాత గంట వరకు ఆరోగ్య సిబ్బంది విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఏ మేల్ వర్కర్ వెంకటేశ్వర రావు ఆశ వర్కర్ వసంత తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాయామ,విద్య ఉపాధ్యాయుల సర్వసభ్య సమావేశం

జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘ ఎన్నికలు ఏకగ్రీవం..

అధ్యక్షుల ఎస్.నాగరాజు, ప్రధానకార్యదర్శి ఎస్.వీరబాబు, కోశాధికారిగా జయకుమార్ ఎన్నిక

పలువురు ప్రముఖులు,హెడ్మాస్టర్ అసోసియేషన్, పి ఈ టిలు అభినందన



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సర్వసభ్య సమావేశం మరియు జిల్లా నూతన కార్యవర్గ ఎంపిక సోమవారం ఉదయం స్థానిక కందుకూరి వీరేశలింగం గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో ఎన్నికలకు ఎన్నికల అధికారిగా ఏలూరు జిల్లా నుంచి వచ్చిన సాయి శ్రీనివాస్, ఇందుకూరి రమేష్ రాజు ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా 19 మండలాల నుండి వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుల సమక్షంలో జరిగిన ఎన్నికలు ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షులుగా ఎస్.నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా ఎస్.వీరబాబు, కోశాధికారిగా జై కుమార్ ఎంపికయ్యారు.వీరికి పలువురు ప్రముఖులు,హెడ్మాస్టర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు యుటిఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు,ఎస్ టి యు పి ఆర్ టి యు అధ్యక్ష, కార్యదర్శులు వీరికి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## ఫ్యాన్లు ,బీరువాలను చున్నీలాల్ జాజూ హైస్కూలుకు బహూకరించిన చాంబర్ ట్రస్టు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రి వర్తకుల స్వచ్ఛంద సేవా సంస్థ చాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్టు (గౌతమ ఘాట్) ఉచిత సేవా కార్యక్రమాల్లో భాగంగా కంబాలపేట చున్నీలాల్ జాజూ రోటరీ మున్సిపల్ హైస్కూలు అభ్యర్థన మేరకు స్కూలు విద్యార్థులకు అవసరమైన 10ఫ్యాన్లు, రెండు బీరువాలను అందజేసారు. వీటి విలువ రూ 30వేలు ఉంటాయి. స్కూలు హెడ్మాస్టర్ ఆర్ సీతామహలక్ష్మికి ట్రస్టు ఉపాధ్యక్షులు మద్దుల మురళీకృష్ణ,గౌరవ కార్యదర్శి బాలనాగు బలేష్ గుప్తా సహాయ కార్యదర్శిలు దేవత సుధాకర్, యలమర్తి వెంకటేశ్వరరావు, డైరెక్టర్ లక్కోజు వీరభద్రరావు (లక్కోజి),సభ్యుడు శిఘాకొల్లి సీతారామాంజ నేయులు చేతుల మీదుగా వీటిని మంగళవారం అందజేసారు.ఈ కార్యక్రమంలో స్కూలు సిబ్బంది కె రత్తయ్య, సిహెచ్ స్వామి, టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారని బాలనాగు బలేష్ గుప్తా తెలిపారు.

## కారం తమ్మన్నదొర పేరుతో రంపచోడవరం కేంద్రంగా జిల్లా ప్రకటించాలి.

– ఏపీ ఆదివాసీ జేఏసీ డిమాండ్.



**దేవీపట్నం,విశ్వంవాయిస్ న్యూస్.** రంపచోడవరం కేంద్రంగా కారం తమ్మన్న దొర పేరుతో జిల్లా ప్రకటించాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 244,5 (2) ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతంలోని ఆదివాసీ హక్కులు,చట్టాలకు విరుద్ధంగా మరియు రాష్ట్రాలు, జిల్లాలు,మండలాలు గాని విభజన చేయాలంటే రాష్ట్రపతి నుంచి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు.ఈ నిబంధనలకు విరుద్ధంగా సోషల్ మీడియాలో కొత్త జిల్లాల వీలినం పై వైరల్ అవుతున్న విషయంపై ఏపీ రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలన్నారు. రంపచోడవరం నియోజకవర్గం లోని వై.రామవరం మండలాన్ని రెండు మండలాలుగా విభజించడానికి హర్షిస్తున్నామన్నారు.ఏపీ రాష్ట్ర ప్రభుత్వం అల్లూరి సీతారామరాజు జిల్లాగా ఏర్పాటు చేసినప్పటి నుండి ఆదివాసీల అభివృద్ధి,సంక్షేమం పై దృష్టి పెడుతున్న సమయంలో మరల కొత్త జిల్లాల విభజన త్వరలో ప్రారంభం అవుతుందని సోషల్ మీడియాలో వైరల్ అవుతుందన్నారు.ఇదే నిజమైతే రంపచోడవరం నియోజకవర్గం లోని ఏజెన్సీ మండలాలు మరియు పోలవరం ఏజెన్సీ మండలాలు కలిపి షెడ్యూల్డ్ ప్రాంతంలో ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు బ్రిటిష్ వారితో పోరాడి అమరవీరులయ్యారన్నారు.అలాగే మొట్టమొదటి ఆదివాసీ స్వాతంత్ర్య సమర యోధుడు1839 సంవత్సరంలో రంపచోడవరం కేంద్రంగా చేసుకొని బ్రిటిష్ వారితో పోరాడిన పోరాట యోధుడు కారం తమ్మన్న దొర పేరుతో రంపచోడవరం కేంద్రంగా జిల్లా ప్రకటించాలని శేఖర్ డిమాండ్ చేశారు.

## తిరుపతిలో దాడికి గురైన పవన్ ను పరామర్శించిన కేఎస్ జవహర్

దళితులపై దాడి చేస్తే ఉపేక్షించేది లేదు

ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్




**విశ్వం వాయిస్ - కొవ్వూరు** దళితులపై ఎవరు దాడి చేసిన ఉపేక్షించేది లేదని మాజీ మంత్రి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్ అన్నారు. తిరుపతిలో రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దళిత యువకుడు పవన్ ను కేఎస్ జవహర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులపై దాడి చేస్తే సహించేది లేదని, వారిపై కఠిన శిక్షలు విధించే విధంగా అధికారులకు సూచిస్తానన్నారు. ఇప్పటికే 16 మందిని అరెస్టు చేశారని మిగిలిన వారికి కూడా శిక్షపడేలా చూస్తానని కేఎస్ జవహర్ అన్నారు. కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుంచి న్యాయం జరిగేలా చూస్తామని, కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు.

# భరత్ చేసిన అభివృద్ధి పనులు కనిపించడం లేదా

**– వైసిపి నాయకుడు మజ్జి కౌంటర్**

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు దగ్గర మెప్పుకోసమో మరొకటి కోసమో అనవసరంగా మార్గాని భరత్ పై విమర్శలు చేయవద్దని వైసిపి మున్సిపల్ వింగ్ ప్రెసిడెంట్ మజ్జి అప్పారావు అన్నారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని, ఎవరూ శాశ్వతంగా అధికారంలో ఉండరని గ్రహిస్తే మంచిదని అన్నారు. నిన్నటి రోజున టిడిపి నాయకులు భరత్ పై విమర్శలు చేసిన నేపథ్యంలో మజ్జి అప్పారావు స్థానిక ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఉదయం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దాదాపు 18లక్షల ఓటర్లు గల పార్లమెంట్ నియోజక వర్గంలో 11లక్షల ఓట్లు పోలయితే అందులో లక్షా 20వివేల ఓట్లకు పైగా మెజార్టీతో భరత్ 2019లో నెగ్గారని గుర్తుచేసారు. ఏడు నియోజక వర్గాల పరిధిగా గల పార్లమెంట్ నియోజకవర్గం నుంచి భరత్ నిగ్గుతే అందులో ఒక ఒక నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా వాసు నెగ్గారని ఆయన అన్నారు.ఓడిపోయినంత మాత్రాన ఏదో పోయినట్టు కాదని మజ్జి అప్పారావు అన్నారు. రౌతు సూర్యప్రకాశరావు ఎమ్మెల్యేగా ఉండగా విజిటబుల్ మార్కెట్ తరలించాలని చూస్తే అప్పుడు అడ్డుకున్నది తెలుగుదేశం నాయకులు కాదా అని మజ్జి అప్పారావు ప్రశ్నించారు. అవలోకి తరలిస్తుట్నే, అప్పట్లో అభాండాలు వేసి అడ్డుకున్నారని, అలాగే ఆ తరవాత తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా మార్కెట్




తరలింపు కోసం లక్షలు చేతులు మారాయని గొడవ జరిగింది కదా అని ఆయన ప్రశ్నించారు. భరత్ ఎంపీ అయ్యాక ఆయన ద్వారా మార్కెట్ తరలించాలని రౌతు ప్రయత్నిస్తే, అంతదూరం వెళ్లలేమని మజ్జి రాంబాబు తదితరులు వచ్చి మొరపెట్టుకుంటే యధాతథంగా ఉంచారని ఆయన పేర్కొన్నారు. ఇదంతా మర్చిపోయి, ఇప్పుడు ఎమ్మెల్యే తన అనుయా యులను వెంటవేసుకుని వెళ్లి పర్యవేక్షణ పేరుతొ చేస్తున్న హంగామా చేస్తున్నారని మజ్జి అప్పారావు విమర్శించారు. ఇసుక వైసిపి హయాంలో ఒకటిరెండేళ్లు ఇబ్బంది వచ్చినా ఆతర్వాత అందరికీ ఇసుక దొరికేదని , ఇప్పుడు ఉచిత ఇసుక అని చెప్పి టీడీపీ వాళ్ళు చెప్పిందే వేదంలా ఇసుక రేట్లు ఉంటున్నాయని ఆయన వివర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక మద్యం తాగి ఎందరు చనిపోతున్నారో , అంతకుముందు వైసిపి హయాంలో ఎంతమంది చనిపోయారో లెక్కలు తీయాలన్నారు. లేనిపోని విమర్శలు చేయడం సరికాదన్నారు. భరత్ గురించి అనవసరంగా విమర్శించడం మానుకోవాలని, అసలు భరత్ స్థాయి వాసుకి రాదని మజ్జి అప్పారావు అన్నారు. రోడ్లమీద ఫ్లెక్సీలు కట్టి నెలరోజులైనా తీయకపోవడం టిడిపి అభివృద్ధిలో భాగమా అని ఆయన ప్రశ్నించారు. భరత్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు కళ్ళకి కన్పించడం లేదా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటివరకు ఎవరు నెగ్గినా సరే, అంతకుముందు వాళ్ళు చేసిన అభివృద్ధిని కొనసాగించేవారని, ఇప్పుడు అందుకు విరుద్ధిగా ఎమ్మెల్యే వాసు వ్యవహరిస్తున్నారని, భరత్ చేసిన అభివృద్ధిని నిర్దాక్షిణ్యంగా నాశనం చేసేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈట్ స్ట్రీట్ శుభ్రం చేయడం లేదని, హ్యాపీ స్ట్రీట్ సందడి ఇప్పుడు పోయిందని ఆయన ప్రస్తావించారు. అధికారం ఉందని, ఏది అంటే అది చెల్లుబాటు అవుతుందని ఇష్టం వచ్చినట్లు చేయడం సరికాదన్నారు. ఎవరూ శాశ్వతం కాదని గ్రహించి నడుచుకోవాలని అన్నారు. విలేకరుల సమావేశంలో జిల్లా వైఎస్ఆర్సిపి సంస్థాగత కార్యదర్శి ముప్పన శ్రీను, జిల్లా వైఎస్ఆర్సిపి సెక్రటరీ ధమదాసు శ్యామ్ సుందర్, రాజమండ్రి సిటీ వైఎస్ఆర్సిపి బూత్ కమిటీ ప్రెసిడెంట్ సీరపు గణేష్, సిటీ వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి మహ్మద్ షబీర్, సిటీ వైఎస్ఆర్సిపి నాయకులు సూరిబాబు, శివ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్యలో ఘనంగా ఎస్సార్ రంగనాథన్ జయంతి

**– సందర్భంగా గ్రంథాలయ అధికారుల దినోత్సవం"**

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ పక్కన ఉన్న ఆదిత్య డిగ్రీ కళాశాలలో రంగనాథన్ జయంతి సందర్భంగా గ్రంథాలయ అధికారుల దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి తొలి పలుకులు గ్రంథాలయ అధికారి సిహెచ్ సుధాకర్ పలికి, వ్యాఖ్యాతగా నిర్వహించడం జరిగింది.ముందుగా గణేష్ ప్రార్ధనను బి.సి.ఎ- సి కి చెందిన విద్యార్థినిల మహాగణపతి పాటతో కార్యక్రమం మొదలైనది.జ్యోతి ప్రజ్వలన చేశారు.తదుపరి వందేమాతరం గేయం విద్యార్థులు ఆలపించారు. అనంతరం విద్యార్థులు థర్డ్ బీఎస్సీ చెందిన ప్రవీణ్ కుమార్, థర్డ్ బీకాం పి ఇస్సాకు జాసన్ లు గ్రంథాలయ ప్రాముఖ్యత గురించి ఎస్సార్ రంగనాథ జీవిత విశేషాలు గురించి ప్రస్తావించారు. వారికి గణితశాస్త్రంలో అత్యంత ఇష్టం ఉన్నప్పటికిని గ్రంథాలయంలో కూడా అనేక పత్ర సమర్పణలు చేయడం వలన మద్రాసులో సీటు వచ్చి గ్రంథాలయ నిర్వహణలో కృషిచేసి ఎంతో సేవ చేసిన విషయాలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రోటరీ క్లబ్ లో చురుకుగా అనేక కార్యక్రమాలు జరుగుతూ సేవ చేస్తున్న రోటరీ క్లబ్ కు చెందిన ఆర్.టి. ఎన్. అక్కల వీర దీపిక హాజరయ్యారు విద్యార్థులకు గ్రంథాలు చదవవలసిన ఆవశ్యకతను, సృజనాత్మకతను పెంపొందించే అవకాశం పుస్తక ప ఠనం వల్లనే కలుగుతుందని, ఊహాలోకాల్లో విహరించే ఓ అద్భుతమైన అవకాశం వస్తుందని ఆమె చెప్పారు. ఆదిత్య విద్యా సంస్థ అన్ని రంగాలలో ముందు ఉంటుందని తాను కూడా ఇంటర్మీడియట్ డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ఆదిత్య విద్యార్థిని గా ఉండడం గర్వకారణమని తెలియజేశారు. సర్వ సమగ్రాభివృద్ధి ఆదిత్యలోనే జరుగుతుందని సాంస్కృతిక కార్యక్రమాలు, సమాజ సేవ ఈ ఒక్క కళాశాలలోనే



ఉన్నదని విద్యార్థులకు స్ఫూర్తివంతమైన ఉపన్యాసం ఇచ్చారు,నెలకు ఒక పుస్తకమైనా పూర్తి చేయమని, చరవాణి వలన అనారోగ్యమే తప్ప వేరే ప్రయోజనం లేదని, చదువుకు సంబంధించిన విషయాలలో ఎంతవరకు ఉపయోగించుకోవాలో అంతవరకు ఉపయోగించుకోండి అని, వేగవంతమైన జీవితంలో సమయం లేకపోతే ఒక యాప్ డౌన్లోడ్ చేసుకుంటే ఎన్నో పుస్తకాలు వినికిడి వలన కూడా మనం తెలుసుకోవచ్చని ఆమె విద్యార్థులకు ప్రేరణ ను ఇచ్చారు. రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పి గంగిరెడ్డి మాట్లాడుతూ అన్ని ప్రక్రియలు రాసిన కందుకూరి వీరేశలింగం పలికిన "చినిగిన చొక్కా తొడుక్కో ఒక పుస్తకం కొనుక్కో" అనే మాటను ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్యార్థులకు గ్రంథ పఠనం అనేది చాలా అవసరమని తమ సంస్థ చైర్మన్ ఏ పుస్తకం కావాలంటే ఆ పుస్తకం క్షణాలు తెప్పిస్తారని తాను బాల్యంలో మిగిలిన సమయం గ్రంథాలయంలోనే ఉండేవాడిని తెలియజేశారు. డాక్టర్ జీవీఎస్ నాగేశ్వరావు మాట్లాడుతూ ఈ కళాశాలలో తాను 2003 నుండి ఉన్నానని, తమ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి ఆండాళమ్మ కళాశాల లో లైబ్రేరియన్ గా ప్రారంభించి, వటవృక్షంలా నేడు ఆదిత్య విద్యా సంస్థ లు విస్తరించడానికి, వారు ఎదగడానికి ,వారి కృషితోపాటు గ్రంథ పఠనం కూడా ఒక కారణమని తెలియజేశారు. అనంతరం డాక్టర్ బి హెచ్ వి రమాదేవి మాట్లాడుతూ గ్రంథ పఠనం వలన అంతర్గతంగా ఉన్న నిగూఢమైన శక్తి, వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో పాల్గొనడానికి కావలసిన మేధాశక్తినిస్తుందని, జీవితంలో ఎన్ని కష్టనష్టాలు ఒడిదుడుకులు ఎదురైన జయించుకుని పోవచ్చని, ఆవేశపూరిత నిర్ణయాలు తీసుకోకుండా ఉండడానికి గ్రంథ పఠనం చాలా ఉపయోగపడు తుందని చెప్పారు. నాయకత్వ లక్షణాలు రావడానికి అద్భుతమైన ఉపన్యాసకులుగా మారడానికి గ్రంథాలయం ఉపయోగపడుతుందని ఆమె ఈ సందర్భంగా చెప్పారు.ఎందరో ప్రాచీన కవులు ఆధునిక కవులు రచనలు చదవడం వలన వ్యక్తిత్వ వికాసం అభివృద్ధి చెందుతుందని, శ్రీశ్రీ.కాళోజి ఇస్మాయిల్ శేషేంద్ర శర్మ ప్లస్ పూర్తి వర్తమైన కవితలు ఆమె చెబుతూ,నేటి యువతకు కావలసిన మానసిక దృఢత్వాన్ని ఇస్తాయని ఆమె ఈ సందర్భంగా చెప్పారు. అది చిన్న పిల్ల డిగ్రీ కళాశాల గ్రంథాలయ అధికారిణి జీ. వరలక్ష్మి మాట్లాడుతూ తమ అధినేత విద్యార్థులు గాని ఉపాధ్యాయులు గాని ఏ పుస్తకం అడిగినా కూడా వెంటనే తెప్పిస్తారని తెలియజేశారు. వక్త ల యొక్క సూచనలు విద్యార్థిని విద్యార్థులు గుర్తుపెట్టుకోవాలని ఆమె సందర్భంగా చెప్పారు. చివరిగా కళాశాలకు విచ్చేసిన ముఖ్య అతిథి దీపిక, తదితర వేదిక వేదిక మీద ఉన్న అధ్యాపకులు,డైరెక్టర్ఎస్పీ గంగిరెడ్డి తదితరులను ప్రస్తావిస్తూ వందన సమర్పణ చేశారు.

# అన్నదాత సుఖీభవ ,కిసాన్ పథకానికి వ్యవసాయ శాఖ సిబ్బంది ప్రత్యేక చొరవ చూపాలి

**కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్**

**అమలాపురం జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ ఆగస్టు 12:** అన్నదాత సుఖీభవ సీఎం కిసాన్ పథకానికి సంబంధిం చి ఆధార్ మిస్ మ్యాచింగ్ క్రాస్ వెరిఫికేషన్ వంటి ఐదు రకాల అంశాల తనిఖీపై రెవెన్యూ వ్యవసాయ శాఖ సిబ్బంది ప్రత్యేక చొరవ చూపుతూ మొదటి విడత నిధులు మంజూరుకు పాటుపడాలనీ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం అమరావతి నుండి రాష్ట్ర భూ పరిపాల న ముఖ్య కమిషనర్ జి జయలక్ష్మి మరియు కార్యదర్శి ఎన్ ప్రభాకర్ రెడ్డిలు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అన్నదాత సుఖీభవబి పిఎం కిసాన్ పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీకై సబ్ రిజిస్టర్ కార్యాలయాల రికార్డులతో పట్టాదారు పాస్ పుస్తక వివరాలు విచారణ పంపిణీకై సన్నద్ధత, కుల ధ్రువీకరణ పత్రాలు సుమో టాగా ధ్రువీకరణ రెగ్యులర్ విచారణ ప్రక్రి యలో పురోగతిపై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులు ఉద్దేశించి మాట్లాడుతూ విచారణ అధికారుల నుండి పెండింగ్లో ఉన్న సాధారణ విచారణ నివేదికలను తెప్పించుకుని గడువు లోగా ప్రక్రియను పూర్తి



చేయాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలు జారీలో ఒకటికి రెండుసార్లు క్షేత్రస్థా యిలో వంశవృక్షం కుటుం బ పెద్ద వివరాలు ఆధా రంగా విచారిస్తూ అర్హత కలిగిన కుల ధ్రువీ కరణ పత్రాలు నిర్దేశిత గడువు లోగా మంజూరు చేయా లన్నారు.జాయింట్ %ఖాావీ% విభజన ప్రక్రియలో అభ్యం తరాలు లేని వాటికి తొలి దశలో విభజన ప్రక్రియ పూర్తి చేసి పథకాలు అమ లుకు చొరవ చూపాలన్నా రు. పెండింగ్ అంశాలపై విచారణపై దృష్టి పెట్టి రెండ వ దశలో అర్హులకు న్యా యం చేకూర్చాలన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాల విచారణ వీఆర్వోలకు లక్ష్యాలు నిర్దేశించి సమ న్వయంతో ప్రక్రియ పూర్తి అయిన పిదప ముద్రింప బడిన పాస్ పుస్తకాలు సంబంధిత ప్రజా ప్రతిని ధుల సమక్షంలో పంపిణీకై చర్యలు చేపట్టాలన్నారు ఈ ప్రాధాన్యత అంశాల పై ప్రభుత్వం స్పష్టమైన సూచనలను జారీ చేసిందన్నారు ఆ ప్రకారం సిబ్బంది నడుచుకోవాలని లేని పక్షంలో క్రమశిక్షణా చర్యలు గైకొనడం జరుగు తుందని హెచ్చరించారు వేగవంతం చేయడానికి సమయ షెడ్యూల్ ఇవ్వా లని ప్రభుత్వం ఆదేశించింద న్నారు నిర్ణీత వ్యవధిలోపు విచారణ పూర్తి చేయడంలో విఫలమైనందుకు విచారణ అధికారులు క్రమశిక్షణా చ ర్యలకు బాధ్యత వహిం చాల్సి ఉంటుందన్నారు. సమస్యలు పరిష్కారంలో ఉన్న అభ్యంతరాలు కారణాలపై వివరణాత్మక నివేదికలను రిమార్క్స్ కాలంలో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తీ, డిఆర్ఓ కే మాధవి, ఆర్డీవోలు పి శ్రీకర్ డి అఖిల, జిల్లా వ్యవ సాయ అధికారి బోసు బాబు, సర్వే ఏడి కే ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసిన డి ఎం హెచ్ ఓ

**అమలాపురం జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ ఆగస్టు 12:** పిల్లలలో వచ్చే రక్తహీనత, పోషకాహార లోపం, శారీరక, మానసిక ఎదుగుదల లోపం వంటి సమస్యలను నివారించ డం జాతీయ నులిపురుగుల దినోత్సవం కార్యక్రమ ప్రధాన లక్ష్యమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గా రావు దొర అన్నారు. స్థానిక కొమనాపల్లి జవహర్ లాల్ నెహ్రూ మున్సిపల్ ఉన్నత పాఠశాల నందు నులిపురుగుల దినోత్సవ కార్యక్రమాన్ని ఆల్బెం డజోల్ మాత్రలు పంపిణీ చేసి విద్యార్థుల చేత మ్రింగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులి పురుగుల దినోత్సవం కార్య క్రమాన్ని భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి, ఆగస్టు నెలల్లో రెండుసార్లు నిర్వహిస్తో దన్నారు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం 1 నుండి 19 సంవత్సరా ల వయస్సు గల పిల్లలలో నులి పురుగులను నిర్మూ లించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వ హిస్తున్నామన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య విద్యాశాఖలు సంయు క్తంగా ఇతర ప్రభుత్వ విభాగాలు కలిసి సమన్వయంతో ఈ కార్య క్రమాన్ని నిర్వహించడం జరిగిం దన్నారు.పాఠశాలలు ప్రభుత్వ, ప్రైవేటు అంగ న్వాడీ కేంద్రాలు, జూనియర్ కళాశాలలు ఇతర విద్యా సంస్థల ద్వారా మాత్రలు పంపిణీ చేశారన్నారు.1 నుండి 19 సంవత్సరాల మధ్య వయ స్సు ఉన్న పిల్లలందరికీ అల్బెం డజోల్ మాత్రలు ఉచితంగా అం దించి మ్రింగించారన్నారు. 1 నుండి 2 సంవత్సరాల పిల్లలకు సగం మాత్రను పొడి చేసి నీటిలో కలిపి ఇచ్చారన్నారు.2 నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఒక పూర్తి మాత్రను నమిలి లేదా చప్పరించి వేసుకోమని ఇచ్చామన్నారు. మాత్రలు వేసుకోలేని పిల్లల కోసం కొన్ని రోజుల తర్వాత మాప్-అప్ డే ఏర్పాటు చేశామన్నారు. ఆ రోజు మిగిలిపోయిన పిల్లలకు మాత్రలు పంపిణీ చేస్తార న్నారుఈ కార్యక్రమంలో భాగంగా నులిపురుగుల వల్ల కలిగే నష్టాలు, పరిశుభ్రత ప్రాముఖ్యత గురించి అవ గాహన కల్పించడం జరిగిం దన్నారు.భోజనం చేసే ముందు, మరుగుదొడ్డి ఉపయోగిం చిన తర్వాత చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం,గోళ్లు కత్తిరించు కోవడం.చెప్పులు ధరించ డం శుభ్రమైన నీటిని తాగ డం. పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవడం. నులి పురుగుల వల్ల పిల్లలలో వచ్చే రక్తహీనత, పోషకాహార లోపం, శారీరక, మానసిక ఎదుగుదల లోపం వంటి సమస్యలను నివారించడంలో ఈ




కార్యక్రమం ప్రధాన భూమిక పోషిస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ మల్లేశ్వరి డాక్టర్ ఎమ్ సుమలత ఉపాధ్యా యులు వైద్య సిబ్బంది పాల్గొ న్నారు.

## ఎస్.వి.వి.పి.స్కూల్ నిర్మాణంకు శంఖుస్థాపన



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** మండపేట పట్టణంలో 20వ వార్డు లో మున్సిపల్ సాధారణ నిధులు రూ.15.00 లక్షలతో అసంపూర్తి నిర్మాణంలో ఉన్న శ్రీ సర్దార్ వేగుళ్ళ వీర్రాజు ప్రైమరీ స్కూల్ నిర్మాణం కు రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మంగళవారం శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండపేట పురపాలక సంఘం చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి,మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, పట్టణ టీడీపీ అధ్యక్షులు మచ్చా నాగు, మేడింటి సూర్యప్రకాష్, కొవ్వాడ అప్పన్నబాబు, శెట్టి రవి, గండి నాగేశ్వరరావు, కట్టుమేను రామకృష్ణ, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముక్త కంఠంతో విలీనం కోరుతూ పలు ప్రజా సంఘాల విన్నపాలు



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** మండల కేంద్రమైన రాయవరంలో మంగళవారం రాయవరం గ్రామంలోని రైతు భరోసా కేంద్రం నందు గ్రామపంచాయతీ సెక్రటరీ దాసరి సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించగా, ఈ కార్యక్రమంలో పలు సమస్యలు, వాటి పరిష్కారం గూర్చి చర్చించారు. ముఖ్యంగా రాయవరం మండలాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి వేరుచేసి, రాజమహేంద్రవరం కేంద్ర స్థానంగా గల తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేయాలని, ముక్తకంఠంతో విన్నపాలు తో కూడిన పత్రాలను పలు ప్రజా సంఘాల కార్యకర్తలు, గ్రామ పంచాయితీ సెక్రటరీ దాసరి సత్యనారాయణ కు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య, వైద్య , వాణిజ్య అవసరాలకు అనుగుణంగా ఉంటూ, ప్రయాణానికి అనుకూలంగా ఉండే రాజమహేంద్రవరం లో తమ మండలాన్ని మమేకం చేయాలని, కోనసీమ జిల్లా కేంద్రంగా గల అమలాపురం వెళ్లి రావడం వలన అధిక వ్యయ, ప్రయాసలకు గురవుతున్నామని వాపోయారు, వృద్ధులు, వికలాంగులు ఇతర శరీర దౌర్బల్యం కలిగిన వారు అంత దూరం ప్రయాణం చేయడం కష్టతరంగా ఉందని, ఏదైనా సర్టిఫికెట్ లేదా అర్జీల సమర్పణ కోసం కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి రావాలంటే ఒకరోజు సమయం పడుతుందని, ముఖ్యంగా వర్షాకాలంలో మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. దీనికి పరిష్కారంగా రాయవరం మండలాన్ని తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేయడం ద్వారా, ఆ శ్రమ కొంతమేర తగ్గుతుందని, అధికారులు స్పందించి సత్వర సహకారం అందించేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రాలను అందించారు.

## ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులి పురుగులను నులిమిద్దాం

**ఐసీడీఎస్ కాకినాడ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆర్. లక్ష్మి**

**జగ్గంపేట : విశ్వం వాయిస్ న్యూస్**



కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రాజెక్ట్ పరిధిలోని 182 అంగన్వాడీ కేంద్రాల్లో 1 నుండి 5 సంవత్సరాల వయసున్న బాలబాలికలకు ఆల్బెండాజోల్ 400 మిల్లీగ్రామ్ మాత్రలను వేయడం జరిగింది. ఇందులో భాగంగా మంగళవారం జగ్గంపేట శెట్టిబలిజపేట అంగన్వాడీ కేంద్రంలో తల్లుల సమావేశాన్ని సీడీపీఓ ఎం. పూర్ణిమ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆర్. లక్ష్మి హాజరై మాట్లాడుతూ
నులి పురుగులు ఉన్న పిల్లలు రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి మందగించడం, నీరసం, కడుపు నొప్పి, వికారం, వాంతులు వంటి సమస్యలకు గురవుతారని తెలిపారు. వీటిని నివారించడానికి డీవార్మింగ్‌తో పాటు తల్లిదండ్రులు కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుందని సూచించారు.

**ఆమె వివరించిన సూచనలు:**

చేతి గోళ్లను చిన్నగా కత్తిరించుకోవాలి.
చేతులు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలి.
కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలి.
వండిన ఆహారాన్ని మూతపెట్టి ఉంచాలి.
కూరగాయలు, పండ్లు శుభ్రంగా కడిగి వాడాలి.
ఏదైనా తిన్న తరువాత, టాయిలెట్ వాడిన తరువాత చేతులు సబ్బుతో కడగాలి.
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి.

అంగన్వాడీ కేంద్రాల్లో 1%-%3 సంవత్సరాల చిన్నారులకు ఆల్బెండాజోల్ 400 మి.గ్రా మాత్ర సగం ముక్కను పౌడర్ చేసి తినిపించగా, 3%-%5 సంవత్సరాల పిల్లలకు ఒక మాత్రను నేరుగా మింగేలా ఇచ్చారు. ప్రతి చిన్నారికి మందు అందజేశారు. మాత్రను సరిగా నమిలి తింటేనే మంచి ఫలితాలు వస్తాయని సూచించారు.అనారోగ్యం కారణంగా మందు వేయలేని చిన్నారులకు ఆగస్టు 20న జరగనున్న మాప్-అప్ డేలో ఇవ్వాలని అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సునీత, అంగన్వాడీ టీచర్ సీత, చెల్లయమ్మ, ఆయాలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# పచ్చ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన ఎం దుర్గారావు దొర

**అమలాపురం, జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ ఆగస్టు 12** హెచ్ ఐ వి,ఎయిడ్స్ మరియు డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం హెచ్ ఐ వి ,ఎయిడ్స్ మరియు లైంగిక వ్యాధులపై అవగాహనా పెంచు కుందాం మరియు డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం బాధ్యతయితమైన యువ సమాజాన్ని కాపాడుదాం అంటూ అంతర్జాతీయ యువజన దినోత్సవం పుర్స్కుంచుకొని, ఇంటెన్సిఫైడ్ ఐ ఈ సి కాంపెయిన్ లో భాగంగా డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఏం. దుర్గారావు దొర ముఖ్య అతిధిగా విచ్చేసి స్టానిక ఏరియా ఆసుపత్రి నుండి నిరహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించటం జరిగింది ఈసంధర్భంగా కోనసీమ జిల్లా అదనపు వైద్యాధికారి అయినా డాక్టర్ భారత లక్ష్మి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు జాతీయ ఎయిడ్స్ నీయంత్రణ కార్యక్రమలు అమలులో భాగంగా మరియు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఆగష్టు 12 నుండి అక్టోబర్ 12 వరకు 8 వారాలపాటు కోనసీమ జిల్లా వ్యాప్తంగా 160 గ్రామాలు పట్టణాలు లో ఉన్న హైరిస్క్ ఏరియాస్ లో ఉన్న,




హాట్ స్పాట్స్,ఉన్నత పాఠశాలల్లో లేదా కళాశాలాలు యువతకు హెచ్ ఐ వి,ఎయిడ్స్ మరియు డ్రగ్స్ వాడటం వల్ల కలిగే అనర్థ లను గురించి అవగాహనా కార్యక్రమం లు నిర్వహించ టం జరుగుతుంది అని, ఈ ఇంటెన్సిఫైడ్ ఐ సి కాంపెయిన్ అమలులో భాగంగా గ్రామాల్లో మిగిలిన డిపార్మెంట్స్ సహకారంతో పబ్లిక్ మీటింగ్స్, ర్యాలీస్, హౌస్ హెూల్డ్ విజిట్స్, కాలేజ్ అవేర్నెస్ ప్రోగ్రామ్స్, స్కూల్ ఔట్రీచ్ ప్రోగ్రామ్స్ ఐ ఈ సి మెటీరియల్ పంపిణి చెయ్యటం మొదలగు కార్యక్రమం లు నిర్వహించడం జరుగుతుంది అని వివరించటం జరిగింది అనంతరం ఏరియా హాస్పిటల్ నుండి నల్ల వంతెన వరకు ర్యాలీ నిర్వహించటం జరిగింది అంతేకాకుండా ర్యాలీ లో స్లొగన్స్ దొర యువజన దినోత్సవం ప్రాముఖ్యత మరియు యువతను ఏకం చేయడం, సామాజిక, ఆర్థిక, అన్ని రకాల అభివృద్ధిలో వారి సహకారాన్ని గుర్తించి డ్రగ్స్ తీసుకోవడం వల్ల వచ్చే దుష్ పరిణామాలు తెలిజేయాలని, అదేవిధంగా యువత ద్వారానే సమాజంలో డ్రగ్స్ వాడకం వల్ల కలిగే అనారోగ్యలు, ఆరోగ్య సమస్యలు తెలిజేయాలజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏరియా హాస్పిటల్ హెచ్ ఐ వి / ఎయిడ్స్ విభాగంలో పని చేస్తున్న సిబ్బంధితో పాటు స్టానిక ఎన్జీవో జనకళ్యాణ్ మరియు విహాన్, ఎల్ డబ్ల్యూ ల సహకారంతో ఏరియా ఆసుప్తు నుండి నల్ల వంతెన మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో కన్సుల్టేన్ట్ స్క్రియాటిక్ డాక్టర్ సౌమ్య, డాక్టర్ సాయిరాం,డిస్ ఆర్ సి కౌన్సిలర్ కవిత, ఏఆర్టీ డాక్టర్ డేటా ఆపరేటర్ సుమిత్ర, జంకళ్యాణ్ నుండి మేనేజర్ జి. శ్రీను, విహాన్ సిబ్బంది, లింక్ వర్కర్స్ సిబ్బంది మిరియం కాలేజ్ విద్యార్థులు పాల్గొనటం జరిగింది

# జనం మరువని రాజకీయ నేతకు మాటలు కరువాయే

అంగరంగ వైభోగంగా తారక రాముడు నూతన విగ్రహం ఆవిష్కరణ.. నూతన విగ్రహం పెట్టి,ఒక పూల దండ వేస్తే సరిపోతుందా
రాజకీయ చరిత్రలో చరిత్ర సృష్టించిన నేత ఎన్టీఆర్.. ఆనాడు అన్నం పెట్టిన దేవుడుగా భావించిన ఆంధ్రప్రదేశ్ ప్రజలు
అలాంటి మహానేత కోసం మాట్లాడటానికి మాటలు కరువాయ్యే.. ముఖ్య అధితిగా వచ్చిన వ్యక్తి పట్టుమని పది నిమసాలు మాట్లాడని వైనం
కార్మిక మంత్రి కూడా అదే పరిస్థితి .. బాలయ్య బాబు,నారా లోకేష్ రాని లోటు కనిపించిందంటున్న తెలుగు తమ్ముళ్లు
కొనసీమ యూత్ సమ్మిట్ మీట్ అన్నారు.. యువత భవిష్యత్ కోసం సందేశాలు ఏమి లేవు
కాని సుందరకాండ చినిమా ప్రమోట్ చేసుకున్నారనుకుంటున్నారు .. కనీసం మీడియాకు కూడా అవకాశం ఇవ్వని వైనం
ఎలాగూ సొంత సోషల్ మీడియా ఉంది కదా అని ధీమా

**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-** ఆంధ్రప్రదేశ్ ప్రజలు మనసులో ముద్ర వేసుకున్న మరువని రాజకీయ నేతలలో ఇద్దరే ఇద్దరు.అందులో ఒకరు ఆనాడు అన్నం పెట్టిన దేవుడిగా ఆంధ్రప్రదేశ్ ప్రజలుకు గుర్తుండిపోయే రాజకీయ నేత స్వర్గీయ నందమూరి తారక రామారావు.ఇంకొకరు ఆరోగ్య పరంగా అనేక జబ్బులకు ఉచిత వైద్యం అందించిన డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి.విషయం లోకి వెళ్ళితే రామచంద్రపురం పట్టణంలో స్థానిక పసలపూడి బైపాస్ రోడ్డు కూడలిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక మంత్రి సుభాష్ ఆదేశాలు మేరకు సత్యం వాసంశెట్టి పౌండేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మాజి ముఖ్య మంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహం నూతనంగా ఏర్పాటు చెయ్యడం జరిగింది.మంగళవారం అంగరంగ వైభోగంగా విగ్రహ ఆవిష్కరణ జరిగింది.ఈ విగ్రహ ఆవిష్కరణకు ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబానికి చెందిన ప్రముఖ చిని నటుడు నారా రోహిత్ ముఖ్య అధితిగా వచ్చిన విషయం అందరికి తెలిసిందే.ఆయనతో పాటు రామచంద్రపురం నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, గద్దం పల్లంరాజు మరియు అతిరధి మహారదు లు పాల్గొన్నారు.అయితే విగ్రహ ఆవిష్కరణ అనంతరం ముఖ్య అధితిగా వచ్చిన నారా రోహిత్ పట్టుమని పది నిమషాలు కూడా నంద మూరి తారక రాముడు చరిత్ర కోసం మాట్లాడలేక



పోవడంతో ఎన్టీఆర్ అభిమానులలో ఎక్కడో ఒక వెలితిగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నిజానికి అలాంటి మహనీయుడు విగ్రహం ఓపినింగ్ సందర్భంగా అయన కోసం మాట్లాడే మాటల కరువాయ్యే.అయన సంగతి పక్కన పెడితే మంత్రి సుభాష్ కూడా అదే తీరు కనబరిచారు.ఇలాంటి సందర్భాలలో కార్యకర్తలును ఎన్టీఆర్ సంబందిన సరైన సందేశం అందలేదని ఆందోళనలతో లోలోపల బాధపడుతూ గుసగుసలు. నిజానికి ఎంతో అద్భుతమైన రీతిలో అంగరంగ వైభోగంగా ఏర్పాట్లు చేసి,కంగారు కంగారుగా ఏదో వచ్చాము,వెళ్ళాము అనే విధంగా వ్యవహరించరేనా గాని నియమానిబంధనలు పాటించలేకపోయారు అనే వాదన తెలుగు తమ్ముళ్లు లలో ప్రశ్నలు మొదలైయాయి.ఇదే కార్యక్రమనికి నందమూరి బాలయ్య బాబు మరియు నారా లోకేష్ వస్తే సుమారు ఒక గంట ప్రసంగం ప్రత్యేకంగా ఉండేదేమో అని ఆశభావం వ్యక్తం చేస్తున్న రామచంద్రపురం నియోజకవర్గ తెలుగు తమ్ముళ్లు.ఇది ఇలా ఉండగా ఇంత పెద్ద కార్యక్రమంలో ప్రజలకు సమాచారం అందించే కీలకమైన పాత్ర మీడియాదే.అయితే మీడియా ముందుకు వచ్చి కనీసం రెండు నిమషాలు కూడా మాట్లాడటానికి టైమ్ ఇవ్వలేదంటే అర్థం చేసుకోవాలి.వస్తావనికి మంత్రి ఆదేశాలు ఇస్తే వెంటనే పోలీస్ సిబ్బంది జనాలను క్లియర్ చేసే వారేమో కాని టైమ్ ఇవ్వకపోవడం ఎంత వరుకు కరెక్ట్ అనేది ఆలోచించాలి.ఇంకో విషయం ఇక్కడ మంత్రి సుభాష్ కు సొంత సోషల్ మీడియా ఫాలో ఉంది అనే దిమాతో ఉన్నారేమో?. ఇకపోతే ఈ విగ్రహ ఆవిష్కరణ అనంతరం విజయ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన కొనసీమ యూత్ సమ్మిట్ మీట్ ఏర్పాటు చేశారు. ఇందులో కొనసీమ జిల్లాలో పలు ప్రాంతాల కళాశాలకు చెందిన అనేక మంది విద్యార్థుల పాలొగొన్నారు.ఇందులో విద్యార్థుల భవిష్యత్తుకు సంబందించిన విషయాలు ప్రస్థావించకుండా నారా రోహిత్ నటించిన సుందరకాండ చినిమా మంత్రి సమక్షంలో ప్రమోట్ చేసున్నారనుకుంటున్నారు. కాని యూత్ సమ్మిట్ మీట్లో భాగంగా విద్యార్థులు వివిధ కళలు రూపంలో అనేక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

# రైతులుగా మమ్మల్ని గుర్తించడండి ఆవేదన వ్యక్తం చేసిన దళితులు

**యానాం,విశ్వంవాయిస్:** స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ వారి కార్యాలయంలో జరిగిన సమావేశంలో యానాం కనకాల పేట, భీమ్ నగర్ గ్రామాల్లో ఉన్న దళితులకు ఎన్నో సంవత్సరాలు క్రితం వారికి మార్కెట్ వెనక ఉన్న ప్రాంతంలో వారికి సొసైటీ భూములు కేటాయించడం జరిగింది.పూర్వం అదే భూమిలో వరి సాగు చేసుకోవడం జరిగేదని కాలక్రమేనా కొంత మంది తమ స్వార్థ రాజకీయాల కోసం ఆ భూములకు సాగు నీరు అందించడంలో ప్రభుత్వం కుంటిసాకులు చెప్పి కాలయాపన చేస్తున్నారని గత రెండేళ్ల క్రితం స్థానిక ఎమ్మెల్యే సారధ్యంలో పరిపాలన అధికారి కి నివేదిక ఇవ్వడం జరిగిందని అదే సమయంలో ప్రజాపనుల శాఖ అధికారులకు కూడా నివేదిక ఇవ్వడం జరిగింది. కాలం గడుస్తున్న కానీ రైతులకు సాగు నీరు అందించలేకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం దళితులపై వివక్ష చూపించడం తగదని, అధికారులు




తీరు కూడా మరిచుకోక పోతే తీవ్ర పరిణామాల ఎదుర్కోవాల్సి వస్తుంది స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ సమక్షంలో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం దళిత రైతులు తెలిపారు. అంతేకాకుండా రెండు సంవత్సరాలుగా దళిత గ్రామాల్లో ఆది ద్రావిడ శాఖ నుండి విడుదల చేసిన నిధులను పనులు మొదలు పెట్టకుండా కాంట్రాక్టర్లు ఇబ్బంది పెట్టు రీ టెండర్లు వేసే విధంగా చేయడం ఆ పనులు జరగకుండా కేవలం ఒక రాజకీయ నాయకుడుకి కొమ్ము కాస్తున్న పరిపాలన అధికారి తీరు చూస్తుంటే దళిత గ్రామాల్లో అభివృద్ధి చెందకూడా చేయాలనే సంకల్పం తో ఉన్నట్టు తెలుస్తుంది. ఇలాంటి వారిని యానం నుండి ఎందుకు బదిలీ చేయకుండా మాజీ ఎమ్మెల్యే కొమ్ము కాస్తున్నారని గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ అన్నారు. మరో నెల రోజుల్లో దళిత రైతులకు సాగు నీటి సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటాం అని అధికారులు తెలిపారు. ఈ సమావేశములో పరిపాలన అధికారి ఆర్ మునిస్వామి.ప్రజా పనుల శాఖ ఇంచార్జ్ ఈ ఈ కాళ్ళ నాగరాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపద సమయంలో శక్తి యాప్‌తో పోలీసుల సహాయం.

**- సెంట్రల్ జోన్ శక్తి టీం ఆధ్వర్యంలో మహిళలపై జరుగుతున్న నేరాలపై అవగాహన**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు రాజమహేంద్రవరం స్థానిక శ్రీరామ్ నగర్ బి.వి.ఎం హైస్కూల్ నందు సెంట్రల్ జోన్ శక్తి టీం ఆధ్వర్యంలో మహిళలపై జరుగుతున్న నేరాలపై అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్.బి.ఎం మురళీకృష్ణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ మహిళలు మరియు బాలికలపై జరిగే



లైంగిక దాడులపై వారిలో విస్తృత అవగాహన కల్పించారు. అదేవిధంగా మహిళలకు సెల్ఫ్ డిఫెన్స్, సైబర్ నేరాలు, సోషల్ మీడియా యొక్క నష్టాల గురించి, ఫోక్సో చట్టం,శక్తి యాప్ యొక్క ఉపయోగాల గురించి అవగాహన కల్పించి, మహిళలు అందరూ కూడా శక్తి యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలని, ఎవరికైనా ఎటువంటి ఆపద వచ్చినా, ఏ సమయంలో నైనా శక్తి యాప్ ద్వారా పోలీసుల సహాయం కోరవచ్చు అని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ తో పాటుగా, ఇన్స్పెక్టర్ (మహిళా పి.ఎస్) కే. మంగాదేవి, సెంట్రల్ జోన్ శక్తి టీం ఇన్చార్జ్ ఎస్.ఐ రామకృష్ణ మరియు సిబ్బంది,ఉపాధ్యాయులు,మహిళలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## అత్యాచారయత్నం ఘటనలో నిందితునికి రిమాండ్ విధించిన కోర్ట్

**కాట్రేనికోన విశ్వం వాయిస్ న్యూస్** రాత్రివేళ ఇంటిలో నిద్రిస్తున్న వివాహితపై ఓ వ్యక్తి అత్యాచారయత్నం చేయడం పై కేసు నమోదు చేసి అరెస్టు చేసి ముమ్మిడివరం జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టుకు రిమాండ్ కు పంపగా న్యాయమూర్తి



15 రోజు లు రిమాండ్ విధించారని కాట్రేనికోన ఎస్సై అవినాష్ తెలిపారు. రెండు రోజుల క్రితం చెయ్యేరులోనీ బ్రాహ్మణ చెరువులో ఇంట్లో నిద్రిస్తున్న మహిళలపై దార్ల అన్నవరంఏ చిన వీర వెంకట సత్యనారాయణ అనే వ్యక్తి, పిల్లలతో కలిసి నిద్రిస్తున్న వివాహితపై అత్యాచారయత్నం చేశారు. బాధిక మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం ముద్దాయినీ అరెస్టు చేసి గౌరవ ముమ్మిడివరం జె.ఎఫ్ సి ఎం కోర్టులో న్యాయమూర్తి ఎదుట ప్రవేశ పెట్టగా నిందితునికి 15 రోజులు రిమాండ్ విధించడంతో రాజమండ్రి సెంట్రల్ జైలు కు తరలించామని %ంఅ% అవినాష్ తెలిపారు.

## కలెక్టరేట్లో ఆర్డీవో, మండల తాసిల్దార్, సర్వేయర్లు తో సమావేశం నిర్వహించిన కలెక్టర్



**అమలాపురం, జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ ఆగస్టు 12:** జిల్లాస్థాయి అధికారులు ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల లక్ష్యసాధనలో కీలకంగా వ్యవహరించి నిర్దేశిత గడువులోగా లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు ఆర్డీవోలు మండల తాసిల్దార్లు మం డల సర్వేయర్లు తో సమావేశం నిర్వహించి అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్, తల్లికి వందనం పెండింగ్ అంశాలు షెడ్యూ ల్ కులాల వారికి బరియల్ గ్రౌండ్ కొరకు స్థల సేకరణ, మండలాల వారిగా పట్టాదా రు పాస్ పుస్తకాల వీఆర్వోల ద్వారా తనిఖీ, గ్రామ సర్వీస్ ఈనాం భూములకు సంబంధించి పత్రాలు లేని భూములను సబ్ రిజిస్టర్ భూ భూ రికార్డులతో 20 సంవ త్సరాల వ్యవధిలో సరిపోల్చి హక్కులు గుర్తించడం, లేఔట్లలో ఖాళీగా ఉన్న స్థలాలను గుర్తింపు, ఐవీఆర్ఎస్ మూడు ప్రశ్నల కు సంబంధించి నోటీ సులు జారీ కుల ధ్రువీకరణ విచారణ అంశాలపై సమీ క్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత పెండింగ్ అంశాలను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని జాయింట్ ఎల్పీఎంలు విభజనకు కుల ధ్రువీకరణ పత్రాల పెండింగ్ పరిష్కారానికి గ్రామ సర్వీస్ ఈ నామ్ భూముల హ క్కుల గుర్తింపుకు గడువు లను విధించారు. ఈ యొక్క గడువులలో టైం లైన్ ప్రకారం అన్ని ప్రక్రియలను పూర్తిచేసి నిర్దేశిత లక్ష్యాలను చేరు కోవాలని ఆదేశించారు ప్రభుత్వం నిర్దేశించిన నిబం ధనల మేరకు అన్ని రకాల ప్రక్రియలను నిర్వ హించా లన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి మాట్లాడుతూ వీఆర్వోలకు గ్రామాల వారీగా లక్ష్యాలను నిర్దేశించి సమ యపాలన పాటిస్తూ బృందాల ద్వారా విచారణ ప్రక్రియలను చేపట్టాలన్నా రు. ఐవిఆర్ఎస్ ప్రతిస్పంద నలపై ఎప్పటికప్పు డు నోటీ సులు జారీ చేస్తూ తప్పులు సరిదిద్దాలన్నారు. షెడ్యూల్ కులాల బరియల గ్రౌండ్లకు ప్రభుత్వ స్థలాలను ఎంపిక చేయాలని లేని పక్షంలో ప్రైవేటు భూములను అంచనా లతో ప్రతిపా దించాలని ఆదేశిం చారు అభ్యంతరాలు లేని ప్రభుత్వ భూములలో ఇల్లు నిర్మించుకున్న వారికి జీవో నెంబర్ 30 ప్రకారం హక్కు ల సంక్రమింపజేయాలని ఆదేశిం చారు. లేఔట్లలో ఖాళీ జాగాల రీ వెరిఫికేషన్ పూర్తి చేసి ఒకే చోట చేర్చిన పక్షంలో ప్రభు త్వపరంగా భవిష్యత్ అవ సరాలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఆ ప్రకారం తాసిల్దా ర్లు సాధ్యా సాధ్యాలను బట్టి యోచన చేయాలని సూచించా రు. కుల ధ్రువీకరణ విచారణను సుమోటాగా చేపట్టాలని హౌస్ హెూల్డ్ సర్వే రేషన్ కార్డు డేటా జనరల్ కేటగిరి అంశాలలో కరెక్ట్ గా విచా రించి మ్యాపింగ్ చేస్తూ కుల ధ్రువీకరణ పత్రాలను జారీ చేయాలన్నారు. దరఖాస్తు లను తిరస్కరించకుండా మరల మరొకసారి విచారణ చేసి అర్హత మేరకు పత్రా లు జారీ చేయా లన్నారు. ఆధార్ మిస్ మ్యాచ్ వంటి ఐదు రకాల పెండింగ్ అంశా లను కృతజ్ఞతలు పూర్తిచేసి అర్హులైన రైతాంగానికి మొదటి విడత అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధులు మంజూరుకు పాటుపడా లన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే మాధవి ఆర్డిఓ లు పి శ్రీకర్ డి అఖిల, ఏవో కాశీ విశ్వేశ్వరరావు, తాసిల్దార్లు సర్వేయర్లు పాల్గొన్నారు

## నాటుసారాయి రహిత గ్రామంగా సూర్యారావుపేట

**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్:** కాకినాడ జిల్లా, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్, కాకినాడ నార్త్ పరిధిలో కాకినాడ రూరల్ మండలం, సూర్యారావు పేట గ్రామం లో మంగళవారం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె. రామ్మోహన్ రావు



ఆధ్వర్యం లో సబ్ ఇన్స్పెక్టర్ బి ఎన్ ఎస్ వరహాలు, హెడ్ కానిస్టేబుల్ కే కనకారావు,గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్ వీ ఎల్ దేవి వి ఆర్ ఓ చిన్న మరియు పి రమేష్ మరియు దాసరి సరస్వతి మల్లె మురళీ గ్రామ కమిటీ సభ్యులు, మరియు గ్రామ ప్రజల తో కలిసి గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభ లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన "నవోదయం 2.%ూ%"పథకం పై విస్తృతంగా ప్రచారం నిర్వహించి, ఆ గ్రామంలో ప్రజలు నాటు సారాయి జోలికి వెళ్లకుండా ఇతర జీవన ఉపాధి కలిపిస్తున్నాము అనియు అన్ని ప్రభుత్వ శాఖలు సహకారం తో నాటు సారాయి ని నిర్మూలించినామని , అందుచే సూర్యారావు పేట గ్రామ కమిటీ ఆధ్వర్యం లో సూర్యారావు పేట గ్రామాన్ని "సారా రహిత గ్రామంగా" ప్రకటిస్తున్నట్లు . రామ్మోహన్ రావు తెలియచేశారు.

## వ్యవసాయ మార్కెటింగ్ కమిటీలో కాజులూరు నాయకులు

**టీడీపీ నుండి నలుగురు, జనసేన ఒకరు**
**వారిలో ముగ్గురు మహిళలు ఇద్దరు పురుషులు**

**విశ్వం వాయిస్ న్యూస్ కాజులూరు** ద్రాక్షారామవ్యవసాయ మార్కెటింగ్ కమిటీలో కాజులూరు మండలం నుండి ఐదుగురు నాయకులకు స్థానంకల్పించారు. వారిలో టీడీపీ నుండి నలుగురికి జనసేన నుండి ఒకరికి కల్పించారు. కాగా వైస్ చైర్మన్ సహా ముగ్గురు మహిళలకు ప్రాధాన్యత దక్కింది. వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ గా కాజులూరు మండలం మంజేరు గ్రామానికి చెందిన సబ్బతి నాగేశ్వరిదేవినాగార్జున ఎంపికయ్యారు. డైరెక్టర్లుగా తణుకువాడ గ్రామానికి చెందిన వల్లు దాక్షాయనిఅర్జునరావు, తనుమళ్ళకి







చెందిన ఖండవల్లి శ్రీనివాసరావు ఎంపికయ్యారు. జనసేన విభాగం నుండి బంధనపూడి మాజీ ఎంపీటీసీ సభ్యురాలు సలాది పుష్పావతి నియమితులయ్యారు. మార్కెటింగ్ కమిటీలో సోసైటీ చైర్మన్ల విభాగ డైరెక్టర్ గా అయితపూడి సొసైటీ చైర్ పర్సన్ కొల్లు వెంకటేశ్వరరావుని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ కమిటీ కి ఎంపికైన నాయకులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో పదవులు కేటాయించిన రాష్ట్ర కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ కు, వాసంశెట్టి సత్యం కు ధన్యవాదాలు తెలిపారు. సలాది పుష్ప మాట్లాడుతూ మంత్రి సుభాష్ తో పాటు జనసేన ఇన్చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ కి ధన్యవాదాలు తెలిపారు.

# బండి సంజయ్‌కు కేటీఆర్ లీగల్ నోటీసులు

**హైదరాబాద్ :** ఫోన్ ట్యాపింగ్ అంశంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్ లీగల్ నోటీసులు పంపించారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బండి సంజయ్ ఆరోపించారు. అప్పటి మంత్రి కేటీఆర్ ప్రోద్బలంతో పోలీసులు తన ఫోన్, తన భార్య ఫోన్ ట్యాపింగ్ చేశారని.. కుటుంబ వ్యక్తిగత ఫోన్ సంభాషణలు విన్నారని బండి సంజయ్ తీవ్ర ఆరోపణలు చేశారు. తన కుటుంబసభ్యులతో పాటు బంధువులు, ఇంట్లో పనిచేసే సిబ్బంది ఫోన్లు ట్యాపింగ్ చేసి వివరాలు తెలుసుకుని ఎన్నికల్లో లబ్ధి పొందాలని బీఆర్ఎస్ నేతలు చూశారని బండి సంజయ్ అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ అధికారులు దర్యాప్తు చేస్తున్న ఫోన్ ట్యాపింగ్ అంశంలో అడ్డగోలుగా ఆరోపణలు చేశారని పేర్కొంటూ బండి సంజయ్ సంజయ్‌కు కేటీఆర్ నోటీసులు ఇచ్చారు. ఎలాంటి ఆధారాలు లేకుండా అవాస్తవాలు ప్రచారం చేశారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 48 గంటల్లో క్షమాపణ చెప్పకపోతే న్యాయపరమైన చర్యలు తీసుకుంటానన్న కేటీఆర్ తాజాగా బండి సంజయ్‌కు లీగల్ నోటీసులు పంపించారు.ప్రస్తుత తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, తన ఫోన్ తో పాటు కుటుంబసభ్యులైన హరీష్ రావు, కల్వకుంట్ల కవితల ఫోన్లు కూడా ట్యాప్ చశారని పేర్కొన్నారు. మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్ ఆదేశాలతో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఫోన్లు ట్యాపింగ్ చేపించారని బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ చేయలేదని కేటీఆర్ ప్రజలకు నిరూపించుకోవాలంటే ఆలయానికి వచ్చి ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. తాను గతంలోనే ఆలయానికి





వెళ్లి తడి బట్టలతో ప్రమాణం చేశానని, ఎప్పుడు కావాలన్నా వచ్చి ప్రమాణం చేస్తాని బండి సంజయ్ అన్నారు. ఈ వ్యాఖ్యలు సీరియస్ గా తీసుకున్న కేటీఆర్.. అసత్యాలు ప్రచారం చేసినందుకు 48 గంటల్లో క్షమాపణ చెప్పాలని గడువిచ్చారు. కానీ నిర్ణీత సమయంలోగా బండి సంజయ్ చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకోకపోవడం, తనకు క్షమాపణ చెప్పని కారణంగా కేంద్ర మంత్రికి లీగల్ నోటీసులు ఇచ్చారు.కరీంనగర్‌లో ఇటీవల మీడియాతో మాట్లాడిన బండి సంజయ్... నేను ఏం తప్పు చేశాను. మీ చెల్లెలు కవిత కూడా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని చెప్పారు. ఆమెకు మీరు లీగల్ నోటీసులిస్తారా?. కేసీఆర్ చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశారని మాజీ పోలీస్ అధికారి రాధాకిషన్ రావు తన వాంగ్మూలంలో చెప్పడం నిజం కాదా. ఆయనకు కూడా కేటీఆర్ నోటీసులిస్తావా? అసలైన దోషులకు నోటీసులు ఇవ్వాలనుకుంటే తండ్రీకొడుకులు కేసీఆర్, ఆయన కొడుకు జీవితాంతం జైల్లోనే ఉంటారు. వాళ్లు మాట్లాడని బూతుల్లేవు. వాళ్లు చేయని తప్పులు లేవు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేయని అవినీతి లేదు. ఒక రాజకీయ నేతగా నిజాలు మాట్లాడిన తనకు నోటీసులిస్తే.. ఏం చేయాలో, వాటిని ఎదుర్కోవాలో తనకు తెలుసనని బండి సంజయ్ అన్నారు.

# సమీకరణాలు ముందు తెలియదా

**ఖమ్మంలో ముగ్గురు ఉన్నారు... నల్గొండలో ఉంటే తప్పేంటీ**

**కోమటిరెడ్డి హాట్ కామెంట్స్**

**నల్గొండ :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యవహారం కాంగ్రెస్ పార్టీలో, రేవంత్ సర్కార్‌లో తీవ్ర చర్చనీయాంశంగా మారుతోంది. గత కొంత కాలంగా మంత్రి పదవి కోసం పట్టుపడుతున్న ఆయన.. సీఎం రేవంత్ సహా.. పార్టీపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. తనకు ఎన్నికలకు ముందు మంత్రి పదవి ఇస్తామని చెప్పి మాట తప్పుతున్నారని.. తన నియోజకవర్గానికి నిధులు కూడా విడుదల చేయటం లేదని బహిరంగంగానే ఘాటు వాఖ్యలు చేస్తున్నారు. తాజాగా.. మరోసారి రాజగోపాల్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. మునుగోడు నియోజవర్గంలోని ఎలగలగూడెంలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. తన అన్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి మంత్రి పదవి ఉంటే తనకు మంత్రి పదవి ఇవ్వకూడదనే రూల్ ఉందా? అని రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు మాట ఇచ్చే టైంలో ఈ విషయం తెలియదా అని నిలదీశారు.'మునుగోడు ప్రజలకు అన్యాయం జరిగితే రాజగోపాల్ రెడ్డికి అన్యాయం జరిగినట్టే. నాకు అన్యాయం జరిగితే ఫర్వాలేదు కానీ మునుగోడు ప్రజలకు అన్యాయం చేయొద్దని గత ప్రభుత్వానికి చెప్పినా.. ఇప్పుడు కూడా చెప్తున్నా.. మీరు మాటిచ్చారు. ఇచ్చినప్పుడు ఇవ్వండి కానీ అప్పటి వరకు మాత్రం మునుగోడు అభివృద్ధికి సహకరించి ఒక్క రూపాయి కూడా నిధుల విడుదలను ఆపొద్దు. ఇస్తామన్నమాట ఆలస్యమైంది.. సమీకరణాలు కుదరడం లేదు అంటున్నారు. సమీకరణాలు ఎందుకు కుదరటం



లేదు?. ఎవరు అడ్డుకుంటున్నారు రాకుండా..? నన్ను పార్టీలోకి తీసుకున్నప్పుడు తెలియదా? మేము ఇద్దరం అన్నదమ్ములం ఉన్నామని' అని రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు.'పార్లమెంట్ ఎన్నికల సమయంలో రెండోసారి ప్రామిస్ చేసినప్పుడు మేమిద్దరం అన్నదమ్ములం ఉన్నామని తెలియదా? ఒడ్డు దాటే వరకు ఓడ మల్లయ్య.. ఒడ్డు దాటాక బోడి మల్లయ్య అన్న చందంగా ఉంది. 9 మంది ఎమ్మెల్యేలు ఉన్న ఖమ్మం జిల్లాకి ముగ్గురు మంత్రులు ఉన్నారు. 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న నల్గొండ జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండడం తప్పా?' అని రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు.'అన్నదమ్ముల్లో ఇద్దరం సమర్థులమే, ఇద్దరం గట్టి వాళ్లమే ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటి? ఆలస్యమైనా సరే నేను ఓపిక పడుతున్నా. ఈ ప్రాంతానికి అన్యాయం చేయొద్దు.. మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలి. భువనగిరి నుంచి ఎంపీగా పని చేశాను.. నల్గొండ జిల్లాకు ఎమ్మెల్సీగా పని చేశాను.. నల్గొండ జిల్లాలో ఉన్న నియోజకవర్గాలలో మునుగోడు నియోజకవర్గం వెనుకబడి ఉంది. ఆ భగవంతుడు ఏ పదవి ఇచ్చినా.. మునుగోడు ప్రజల కోసమే కానీ నా కోసం కాదు' అని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# మంథనిలో తీవ్ర యూరియా కొరత

**మందు బస్తా తీసుకుంటేనే యూరియా బస్తా ఇస్తాం**

**ఫెర్టిలైజర్స్ యజమానుల ఇష్టారాజ్యం**

**చోద్యం చూస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు**

**అధిక ధరలకు యూరియా విక్రయిస్తున్న ఫెర్టిలైజర్ దుకాణాలపై చర్యలేవి**

**మంథని :** ఒకవైపు ప్రభుత్వం యూరియా కొరత లేదు అని స్పష్టం చేసినప్పటికీ పెద్దపెల్లి జిల్లా మంథని లో మాత్రం దీనికి విరుద్ధంగా నడుస్తుంది . మంథని లో ఉన్న అన్ని ఫెర్టిలైజర్స్ దుకాణాలలో యూరియా కొరత ఉందని రైతులు లబోదిబోమని మొత్తుకుంటున్నారు . ఏదైనా ఒక మందు బస్తాను లేదా గంట మందును తీసుకుంటేనే యూరియా బస్తా ఇస్తామని షాప్ యజమానులు చెబుతున్నారని ఆ మందుతో అవసరం లేకున్నా కేవలం యూరియా కోసమే ఆ మందు వేల రూపాయలు పెట్టి కొనవలసి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూరియా కావలసిన రైతులు గత్యంతరం లేక షాప్ యజమానులు చెప్పిన విధంగా కొంటున్నారు . వ్యవసాయ శాఖ జిల్లా మండల సంబంధిత అధికారులకు ఈ విషయం తెలిసినా కూడా షాప్ యజమానులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యూరియా కొరతను ఉన్నట్లు సృష్టించి ఫెర్టిలైజర్స్ షాప్ యజమానులు లక్షల్లో ఆదాయం పొందుతున్నారు . ఫెర్టిలైజర్ షాపుల్లో నిల్వ ఉన్న



యూరియాను కూడా అధిక ధరలకు విక్రయించడం వలన రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద యూరియా కోసం పడికాపులు కాస్తున్నారు. ఇకనైనా రైతుల బాధను అర్థం చేసుకొని మంథనిలో యూరియా కొరత లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు

# మగ బిడ్డకు నాలుగున్నర లక్షలు,ఆడ బిడ్డకు 3 లక్షల ధర

**సృష్టి కేసు సిట్ కు బదిలీ**

**సికింద్రాబాద్ :** సికింద్రాబాద్ సృష్టి కేసును సిట్ కు బదిలీ చేశాం. జులై లో బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించాం. మొదటగా 8 మందిని తర్వాత 16 మందిని అరెస్ట్ చేశామని నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ అన్నారు. రెండో కేసులో చనిపోయిన బేబీ నీ చూపించి డబ్బులు వసూలు చేశారు. 10 నుండి 20 లక్షల వరకు డబ్బులు బాధితుల నుండి తీసుకున్నారు. నలుగురు వైద్యులు,మిగిలిన ఏజెంట్లను అరెస్టు చేశామం. విశాఖ లో బేబీ డెలివరీకి ఇచ్చారు. నమ్రత బ్యాంక్ ఖాతాలను నిలుపుదల చేశామని అన్నారు. గైనకాలజీ డాక్టర్ సూరి శ్రీమతి పేరు పై ఉన్న లైసెన్స్ నెంబర్ తో,లెటర్ హెడ్స్ తో అక్రమాలు చేశారు.ఆమె ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశాం. 25 మంది అరెస్ట్ అయిన వారిలో వైద్యులు,ఏజెంట్లు ఉన్నారు. సికింద్రాబాద్ సృష్టి సెంటర్ ను పేషంట్స్ వచ్చే వారికి కన్సల్టెన్సీ కేంద్రంగా ఉపయోగించారు. ఎలాంటి అనుమతులు లేకుండా నడిపిస్తున్నారు. సృష్టికి అనుమతులు రద్దయి చాలా రోజులైందని అన్నారు. ధన శ్రీ సంతోషి ప్రధాన ఏజెంట్ కాగా సబ్ ఏజెంట్లు నియమించుకుని నెట్ వర్క్ ను విస్తరించింది. ఈ కేసులో సరోగెట్ గా, అండ దానం ఇచ్చే వారిగా కొందరు మహిళా ఏజెంట్లు నటించారు. ల్యాబ్ టెక్నీషియన్ల,ఫార్మా వర్కర్లు ఈ కేసులో భాగస్వాములుగా ఉన్నారు. 9 నెలలు పూర్తవుతున్న గర్భవతులను గుర్తించి సరోగసి కోసం వచ్చిన తల్లి తండ్రులకు అప్పగించారు. మగ బిడ్డకు నాలుగున్నర లక్షలు,ఆడ బిడ్డకు 3 లక్షలకు ధర నిర్ధారించారు. ఇలాంటి సెంటర్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి,అనుమతులు ఉన్న వాటికే ప్రజలు సంప్రదించాలని అన్నారు.

## భక్తి చాటున అల్లరితో ఆటపాటలు చేస్తే ఉపేక్షించేదిలేదు.

- పోలీసువారి నియమ నిబంధనలను పాటించాలి
- పర్యావరణాన్ని పరిరక్షించేలా మట్టి విగ్రహాలను పూజించాలి
- భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు నిర్వహించుకోవాలి



**అనపర్తి, విశ్వం వాయిస్ న్యూస్:** భారతీయులు సాంస్కృతి సంప్రదాయాల కు నిలయమైన వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అనపర్తి ఎస్సై ఎల్ శ్రీను నాయక్ అన్నారు. మంగళవారం తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ పి నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు ఈస్ట్ జోన్ డిఎస్పి పి విద్య మరియు అనపర్తి సి ఐ సుమంత్ సూచనలతో పెడపర్తి కుతుకులూరు గ్రామంలో వినాయక కమిటీ వారితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై ఎల్ శ్రీనివాస్ నాయక్ కమిటీ సభ్యులతో మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలు భారతీయ సంస్కృతి సంప్రదాయాలు అద్దం పట్టే విధంగా జరుపుకోవాలని, భక్తి చాటున అల్లరితో కూడిన ఆటపాటలు చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. జాతి కుల మత వర్ణ భేదాలు వివక్షత లేకుండా భక్తిశ్రద్ధలతో వినాయక జరుపుకోవాలని అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను పూజించాలని తెలిపారు. మితిమీరిన సౌండ్ సిస్టం అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కమిటీ సభ్యులు తప్పక పోలీసువారి విధించిన నియమ నిబంధనలను పాటించాలని నిమజ్జన రోజున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, భక్తి శ్రద్దలతో వినాయక ఊరేగింపు జరుపుకోవాలని ఎస్.ఐ ఎల్ శ్రీను నాయక్ తెలిపారు.

## నేను జూపల్లి కృష్ణారావు మంత్రిని మాట్లాడుతున్న

**తల్లింద్రులపై బెంగతో ఉన్న చిన్నారి బాలిక తల్లిదండ్రులకు ఫోన్ చేసిన మంత్రి**

**చిన్నారిని చూసి వెళ్లాలని సూచించిన మంత్రివి**

**ద్యార్థిని ఓదార్చి ధైర్యం చెప్పిన మంత్రి జూపల్లి**

**గురుకుల పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జూపల్లి కృష్ణారావు**

**కొల్లాపూర్ :** పట్టణంలోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నేరుగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇటీవల డైట్ చార్జీలు పెంచిన నేపథ్యంలో మెనూ అమలుపై విద్యార్థులను ఆరా తీశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ చేసి మీ పిల్లలకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందుతుందా అని మంత్రి అడిగారు. "మా పిల్లలకు నాణ్యమైన భోజనం అందుతోంది" అని తల్లిదండ్రులు సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలోని తరగతి గదిని సందర్శించారు. పర్యావరణం అంటే ఏంటని విద్యార్థులను ప్రశ్నించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఉద్బోదించారు. అనంతరం అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తి అయినప్పటికీ ఇంకా ఎందుకు ప్రారంభం కాలేదని టిజిఈడబ్ల్యుఐడిసి డీఈ వెంకట్ రెడ్డి, ఏఈ శ్రీనివాస్‌ను ప్రశ్నించారు. వెంటనే ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా టీచర్లు కాంపౌండ్ వాల్, క్రీడా ప్రాంగణం, బాత్రూమ్ వసతులను మెరుగు పరచాలని కోరగా, మంత్రి అక్కడికక్కడే జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ తో మాట్లాడి, డీఎంఎఫ్‌టీ నిధుల ద్వారా బాత్రూమ్ ల సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే, కాంపౌండ్ వాల్‌కు నిధులు ఇప్పటికే మంజూరైన నేపథ్యంలో పనులను వేగంగా పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఏఈ కి ఆదేశాలు ఇచ్చారు

**తల్లితండ్రుల మీద బెంగతో రోదించిన బాలికను ఓదార్చిన మంత్రి జూపల్లి**

నాగర్ కర్నూల్ మండలం పెద్దాపురం గ్రామానికి చెందిన బాలిక తల్లిదండ్రుల మీద బెంగతో రోదిస్తూ.. మంత్రి కంటపడ్డారు. దీంతో మంత్రి ఆ చిన్నారిని వద్దకు వెళ్లి ఓదార్చి, బాగా చదవుకొని ఉన్నతస్థాయికి చేరుకోవాలని ధైర్యం చెప్పారు. వెంటనే బాలిక తల్లిదండ్రులకు ఫోన్ చేసి విషయాన్ని మంత్రి వారికి వివరించారు. ప్రతీ శనివారం లేదా ఆదివారం స్కూల్ ను సందర్శించి మీ పాపతో రెండు గంటల పాటు గడిపి వెళ్లాలని కోరారు. పాఠశాలకు వచ్చి ఆ విద్యార్థిని చూసి వెళ్లాలని సూచించారు. పాపతో వారితో మాట్లాడించారు. మంత్రి నుంచి ఫోన్ రావడంతో వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు

## జిల్లాలో పోలాలు ఎండుతున్నాయి

**వందలాది టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయి**

**మంత్రులకు సోయి లేదు : మాజీ మంత్రి జగదీష్ రెడ్డి**

**నల్గొండ :** నాగార్జునసాగర్ నుంచి వందల టీఎంసిల నీరు సముద్రంలో కలుస్తున్నా జిల్లాలో సాగు నీరు లేక పంటలు ఎండిపోతున్నాయని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి విమర్శించారు. ఏఎంఆర్పీ కాలువ కింద చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందడం లేదు. జిల్లా మంత్రులకు చిత్తశుద్ధి లేదు. ఏపీ కి నీళ్లు వదిలేంత ఆతృత, జిల్లాలో రైతులకు నీళ్లు ఇవ్వాలనే తపన లేదని అన్నారు. మా పాలనలో వరుసగా 8 ఏళ్లు చెరువులు నిండుగా ఉంచి? ప్రతి ఎకరాకు సాగునీరు ఇచ్చాం. ఏఎంఆర్పీ లిఫ్ట్ కింద డి25, డి26, డి29, డి31, డి39, డి0 డిస్ట్రిబ్యూటరీల కింద 70 వేల ఎకరాలకు నీళు అందించిన ఘనత బీఆర్ఎస్ దే. కోమటిరెడ్డి మంత్రి అయిన తర్వాత మళ్లీ పొలాలు ఎండిపోతున్నాయి. హెలికాప్టర్ల ఆర్భాటాలు, కమిషన్ దందాలు తప్ప రైతుల పట్ల ప్రేమ లేదని అన్నారు. గోదావరి నీటిని ఆంధ్రకు కట్టబెట్టే యత్నాలు జరుగుతున్నాయి. రైతులు ధర్నా చేస్తే కేసులు పెట్టడం దుర్మార్గం. కనీసం ఉదయ సముద్రం నింపడంలేదని అన్నారు. కోమటిరెడ్డి ? ఉత్తమ్ ఇద్దరూ అసమర్థులే. కృష్ణ జలకళ ఉన్నా, జిల్లాలో చెరువులు ఎండిపోయి కనిపిస్తున్నాయి, గత సంవత్సరం కూడా ఇదేవిధంగా పంటలు ఎండబెట్టారు. వెంటనే పూర్తిస్థాయిలో సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేసారు. నల్గొండ గెస్ట్ హౌస్ను మంత్రి సొంత క్యాంపు ఆఫీస్గా మార్చడం అధికార దుర్వినియోగం. నల్గొండ ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమే. కోమటిరెడ్డి క్షుద్రపూజలు అని పిచ్చిపిచ్చి వ్యాఖ్యలు చేస్తున్నారు. కోమటిరెడ్డి కి మంత్రి పదవికి అర్హత లేదని అన్నారు.

## వరంగల్ జిల్లా వ్యాప్తంగా వాన దంచికొట్టిన వాన

**సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు కురిసిన భారీ**


**స్తంభించిపోయిన జనజీవనం.. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం**

**అత్యధికంగా సంగెం మండలంలో 178.4 మి.మీ. వర్షపాతం నమోదు**

**వరంగల్ :** వరంగల్ జిల్లా వ్యాప్తంగా వాన దంచికొట్టింది. సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు కురిసిన భారీ వర్షానికి (ఊవజీలఎ ఖీజీతిని) జనజీవనం స్తంభించిపోయింది. ఎడతెరిపి లేకుండా కురిసిన కుండపోత వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. నగరంలోని చెరువులు, కుంటలు పొంగిపొర్లడంతో వరద నీరు ఇళ్లను ముంచెత్తింది. పలు మండలాల్లో వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించింది. అత్యధికంగా సంగెం మండలంలో 178.4 మి.మీ. వర్షపాతం నమోదైంది. అలాగే ఖిలావరంగల్‌లో 155.0 మి.మీ., వరంగల్‌లో 148.8 మి.మీ., వర్ధన్నపేటలో 125.4 మి.మీ., ఖానాపూర్‌లో 108.8 మి.మీ. అతి భారీ వర్షం కురిసింది. వర్షపాతం నమోదైంది. అలాగే గీసుగొండలో 90.4 మి.మీ, దుగ్గొండిలో 84.2 మి.మీ, నల్లబెల్లిలో 66.4 మి.మీ, నర్సంపేటలో 86.4 మి.మీ, చెన్నారావుపేటలో 85.4 మి.మీ, రాయపర్తిలో 90.8 మి.మీ, పర్వతగిరిలో 88.6 మి.మీ, నెక్కొండలో 82.4 మి.మీ భారీ వర్షం నమోదైనట్టు వాతావరణ శాఖ వెల్లడించింది. జిల్లా మొత్తం సగటు వర్షపాతం 107.0 మి.మీగా నమోదైంది.


## బిజినెస్ వాయిస్

### నాలుగేళ్లలో రూ.4..48 లక్షల కోట్ల ఎన్‌పిఎలు రద్దు




గడిచిన నాలుగేళ్లలో ప్రభుత్వ రంగ బ్యాంక్ (పిఎస్‌బి)ల్లో రూ.4.48 లక్షల కోట్ల మొండి బాకీలు రద్దు అయ్యాయి. అప్పులు తీసుకున్న సంస్థలు, వ్యక్తులు వడ్డీ లేదా మూలధనం చెల్లింపులను నిలిపివేస్తే.. వాటిని పారు బకాయిలు (ఎన్‌పిఎ)లుగా పరిగణిస్తారు. ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఇటీవల రాజ్యసభకు ఇచ్చిన సమాచారం ప్రకారం.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఆర్థిక సంవత్సరం 2021-22 నుంచి 2024-25 మధ్య అత్యధికంగా రూ.80,197 కోట్ల ఎన్‌పిఎలను రద్దు చేసింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 68,557 కోట్లతో రెండవ స్థానంలో ఉండగా.. పంజాబ్ నేషనల్ బ్యాంక్ రూ. 65,366 కోట్లతో మూడవ స్థానంలో, బ్యాంక్ ఆఫ్ బరోడా రూ. 55,279 కోట్లతో, కెనరా బ్యాంక్ రూ. 47,359 కోట్లతో, ఇండియన్ బ్యాంక్ రూ. 29,949 కోట్ల రద్దుతో వరుస స్థానాల్లో ఉన్నాయి. మొత్తం 12 ప్రభుత్వ బ్యాంకులు రూ. 4.48 లక్షల కోట్ల మొండి బాకీలను రద్దు చేశాయి. అయితే 2021 మార్చినాటికి ప్రభుత్వ రంగ బ్యాంక్‌ల్లో 9.11 శాతంగా ఉన్న మొండి బాకీలు.. 2025 మార్చి నాటికి 2.58 శాతానికి తగ్గాయి.

### అమెరికా నుంచి చైనాకు మళ్లీ శక్తిమంత చిప్‌లు



అమెరికా నుంచి చైనాకు అత్యాధునిక కంప్యూటర్ చిప్‌లను ఎగుమతి చేసే విషయంలో కీలక ముందడుగు పడింది.చైనాలో విక్రయాలపై తమకు వచ్చే లాభాల్లో ట్రంప్ సర్కారుకు 15% వాటా చెల్లించేందుకు అమెరికా చిప్ కంపెనీలైన ఎన్‌విడియా, ఏఎండీ అంగీకరించాయి. దీంతో చిప్ ఎగుమతులు తిరిగి ప్రారంభం కానున్నాయి. భద్రతా కారణాలను చూపుతూ చిప్ ఎగుమతులను అమెరికా నిలిపివేయగా.. ప్రతిగా చైనా అరుదైన ఖనిజాల ఎగుమతిపై ఆంక్షలు విధించింది. ఈ నేపథ్యంలో లాభాల్లో వాటా తీసుకుని చిప్‌ల ఎగుమతికి అమెరికా ప్రభుత్వం అంగీకరించడం గమనార్హం. చైనాకు అత్యాధునిక చిప్‌లను ఎగుమతి చేయడంపై బైడెన్ హయాంలో అమెరికా ఆంక్షలు విధించింది. దీంతో చైనా మార్కెట్ కోసం ఎన్‌విడియా అత్యాధునిక హెచ్20 చిప్‌లను రూపొందించింది. ట్రంప్ అధికారంలోకి వచ్చాక వాటిపైనా ఆంక్షలు విధించడంతో ఎగుమతులు పూర్తిగా నిలిచిపోయాయి. ఫలితంగా ఎన్‌విడియా భారీగా ఆదాయం కోల్పోవాల్సి వచ్చింది. దీంతో ఎన్‌విడియా సీఈఓ జెన్‌సెన్ హువాంగ్ అటు వాషింగ్టన్‌తోనూ ఇటు బీజింగ్‌తోనూ సంప్రదింపులు జరిపారు. డొనాల్డ్ ట్రంప్‌తో గత వారం సమావేశం తర్వాత ఎన్‌విడియా చిప్‌ల ఎగుమతిపై కీలక ప్రకటన చేశారు.

# ఐసీఐసీఐ విషయంలో జోక్యం చేసుకోలేమన్న ఆర్‌బీఐ




బ్యాంకు పొదుపు ఖాతాల్లో కనీస సగటు బ్యాలెన్స్ (మినిమమ్ బ్యాలెన్స్) పరిమితిని నిర్ణయించుకునే స్వేచ్ఛ పూర్తిగా ఆయా బ్యాంకులకే ఉంటుందని భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పష్టం చేశారు. ఈ విషయం తమ నియంత్రణ పరిధిలోకి రాదని ఆయన తేల్చిచెప్పారు. దేశంలోని రెండో అతిపెద్ద ప్రైవేట్ బ్యాంక్ అయిన ఐసీఐసీఐ, కొత్త ఖాతాదారులకు కనీస బ్యాలెన్స్ పరిమితిని భారీగా పెంచిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సోమవారం గుజరాత్‌లో జరిగిన ఒక ఆర్థిక సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న సంజయ్ మల్హోత్రా, ఐసీఐసీఐ బ్యాంక్ కొత్త నిబంధనలపై మీడియా అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. 'కనీస బ్యాలెన్స్‌ను ఎంత ఉంచాలనేది బ్యాంకుల విచక్షణకే వదిలేశాం. కొన్ని బ్యాంకులు ఈ పరిమితిని రూ.10,000గా నిర్ణయిస్తే, మరికొన్ని రూ.2,000గా ఉంచాయి. చాలా బ్యాంకులు ఈ నిబంధనను పూర్తిగా తొలగించాయి కూడా,' అని ఆయన వివరించారు. ఐసీఐసీఐ బ్యాంక్ జారీ చేసిన కొత్త నిబంధనల ప్రకారం, ఆగస్టు 1 తర్వాత ఖాతా తెరిచిన వారు భారీ మొత్తంలో కనీస సగటు బ్యాలెన్స్‌ను పాటించాల్సి ఉంటుంది. మెట్రో, పట్టణ ప్రాంతాల కస్టమర్లు నెలకు సగటున రూ. 50,000 నిర్వహించాలి. సెమీ-అర్బన్ (పట్టణాలకు సమీప ప్రాంతాలు) కస్టమర్లు రూ. 25,000 పాటించాలి. గ్రామీణ ప్రాంతాల వారు రూ. 10,000 కనీస బ్యాలెన్స్ కలిగి ఉండాలి. అయితే, పాత కస్టమర్లకు మునుపటి నిబంధనలే వర్తిస్తాయి. మెట్రో, పట్టణ ప్రాంతాల్లో రూ.10,000, గ్రామీణ, సెమీ-అర్బన్ ప్రాంతాల్లో రూ.5,000గా పాత పరిమితులు కొనసాగుతాయి. కనీస బ్యాలెన్స్ పాటించని వారి నుంచి తగ్గిన మొత్తంలో 6% లేదా రూ. 500 (ఈ రెండింటిలో ఏది తక్కువైతే అది) జరిమానాగా వసూలు చేస్తారు. అంతేకాకుండా, నెలకు మూడుసార్లు మాత్రమే ఉచితంగా నగదు డిపాజిట్ చేయవచ్చని, ఆ తర్వాత ప్రతి లావాదేవీకి రూ.150 ఛార్జీ విధిస్తామని బ్యాంక్ ప్రకటించింది. దేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) 2020లోనే కనీస బ్యాలెన్స్ నిబంధనను రద్దు చేసింది.

# అమెరికా కార్పొరేట్ దిగ్గజాలకు ఆర్థిక నష్టాలు!



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ మీద సుంకాల దాడి చేస్తున్న సంగతి విదితమే. అంతే కాకుండా భారత ఆర్థిక వ్యవస్థపై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. కొన్నిసార్లు భారతదేశాన్ని 'టారిఫ్ కింగ్' అంటూ పిలిచిన ట్రంప్.. మరికొన్నిసార్లు 'డెడ్ ఎకానమీ' అంటూ విమర్శలు గుప్పించారు. అయినా సరే రెండు దేశాల మధ్య వాణిజ్య, పెట్టుబడి సంబంధాలు బలంగానే ఉన్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్యం 131.84 బిలియన్ల డాలర్లకు చేరింది. ఇందులో భారత్ 86.51 బిలియన్ డాలర్ల విలువైన సరుకులు అమెరికాకు ఎగుమతి చేయగా..45.33 బిలియన్ డాలర్ల విలువైన సరుకులు దిగుమతి చేసుకుంది. భారతదేశం చేసిన ఎగుమతుల్లో ఔషధాలు, రత్నాలు, ఆభరణాలు, ఐటీ ఉత్పత్తులు ఉంటే, దిగుమతులు చేసుకున్న వాటిలో ముడి చమురు, బొగ్గు, విమాన భాగాలు ఉన్నాయి.అయితే ట్రంప్ కొత్తగా ప్రకటించిన 50 శాతం సుంకాలు విషయానికి వస్తే.. అందులో 25 అదనపు జరిమానాలు ఉన్నాయి. ఇవి భారత ఎగుమతులకు పెద్ద అడ్డంకి కావచ్చు. ముఖ్యంగా ఆయన తరచూ భారత్ రష్యాతో చమురు, ఆయుధాల వ్యాపారం చేస్తోందని విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ పరిస్థితిలో భారత్ కూడా ప్రతీకారం తీర్చుకువాలనుకుంటే ఈ అమెరికన్ కంపెనీలు పెద్ద ప్రమాదంలో పడతాయి. ఈ టాప్ కంపెనీలకు పరిమితులుతో పాటు సుంకాలు విధిస్తే ఆ కంపెనీలకే కాకుండా అమెరికా ఆర్థిక వ్యవస్థకు కూడా అది గట్టి షాక్ అవుతుంది. ఇంకా చెప్పాలంటే..అమెరికన్ కంపెనీలు భారత మార్కెట్‌లో ప్రతి రంగంలో గట్టిగా పాతుకు పోయాయి. ఈ-కామర్స్ నుంచి ఫాస్ట్ ఫుడ్, సాంకేతికత నుంచి బ్యాంకింగ్ వరకు అన్నింటిలో ఆ కంపెనీలు ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. అమెజాన్ ఇండియా ఇప్పటికే దేశంలోని 97 శాతం పిన్‌కోడ్లను చేరుకుని దాదాపు ప్రతి ఇంటికి యాక్సెస్ సాధించింది. ఇక ఆపిల్ భారతదేశాన్ని ఐఫోన్‌ల కోసం వేగంగా పెరుగుతున్న మార్కెట్‌గా మలుచుకుంది. టెక్ దిగ్గజాలు గూగుల్, మైక్రోసాఫ్ట్ తమ డేటా సెంటర్లు, క్లౌడ్ సేవలు, సాఫ్ట్‌వేర్ లైసెన్సింగ్ ద్వారా విస్తారమైన ఆదాయం భారత్ నుంచి సంపాదిస్తున్నాయి.సోషల్ మీడియా రంగంలో దూసుకుపోతున్న ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, ట్విట్టర్ వంటి ప్లాట్‌ఫామ్‌లు కోట్లాది భారతీయుల రోజువారీ జీవితంలో భాగమైపోయాయి. భారత్ వీటికి ఏదైనా పరిమితి విధిస్తే.. నేరుగా ప్రకటనల ఆదాయంపై తీవ్ర ప్రభావం ఉంటుంది.

# బ్రెవిస్ అజేయ శతకం.. ఆస్ట్రేలియాపై రికార్డు స్కోర్ బాదిన సఫారీలు

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ విజేత దక్షిణాఫ్రి పొట్టి క్రికెట్‌లోనూ రికార్డులు తిరగరాస్తోంది. లార్డ్స్ మైదానంలో ఆస్ట్రేలియాను చిత్తు చేసి తొలిసారి ఐసీసీ టైటిల్ గెలుపొందిన సఫారీ టీమ్ ఈసారి ఆసీస్‌పైనే రికార్డు స్కోర్ బాదింది. టీ20ల చరిత్రలో అత్యధిక స్కోర్ నమోదు చేసింది మర్కరమ్ బృందం. యువకెరటం డెవాల్డ్ బ్రెవిస్ విధ్వంసక శతకంతో చెలరేగగా 218 పరుగులు చేసింది ప్రొటీస్ టీమ్. గతంలో కంగారూ జట్టుపై 204 అత్యధికంగా ఉండేది. డార్విన్ మైదానంలో మంగళవారం జూనియర్ డివిలియర్స్ వీరకొట్టుడు కొట్టడంతో 9 ఏళ్లుగా చెక్కుచెదరకుండా ఉన్న ఈ రికార్డు తుడిచిపెట్టుకుపోయింది. ఈ రోజుల్లో పొట్టి క్రికెట్‌లో రెండొందలు కొట్టడం సాధారణం అయిపోయింది. ప్రతి సిరీస్‌లో ఒక్క మ్యాచ్‌లోనైనా 200 ప్లస్ స్కోర్ నమోదవుతోంది. డబ్ల్యూటీసీ ఛాంపియన్ దక్షిణాఫ్రికా ఈసారి తుఫాన్ ఇన్నింగ్స్ ఆడడంతో కొండంత స్కోర్ చేసింది. దిగ్గజ బ్యాటర్ డివిలియర్స్‌ను తలపడించే ఆటతో ఈ యంగ్‌స్టర్ 56 బంతుల్లోనే 12 ఫోర్లు, 8 సిక్సర్లతో శతకగర్జన చేశాడు. ట్రిస్టన్ స్టబ్స్(31) మెరుపులు తోడవ్వడంతో ప్రొటీస్ జట్టు నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి భారీ స్కోర్ చేసింది. గతంలో రెండు పర్యాయాలు కంగారూలపై రెండొందలు కొట్టింది దక్షిణాఫ్రికా. 2016లో జొహన్నెస్‌బర్గ్ మైదానంలో 204 -7, ఇదే గ్రౌండ్‌లో 2006లో 201-4 స్కోర్ బాదింది సఫారీ టీమ్.



విధ్వంసక ఆటతో 218 రన్స్ బాదింది. బలమైన బౌలింగ్ లైనప్ కలిగిన ఆస్ట్రేలియాపై డెవాల్డ్ బ్రెవిస్ (125 నాటౌట్)

# ఇయర్ ఫోన్స్ పెట్టుకోండి... వారిద్దరి సలహాల వల్లే..: యువీ

గెలిస్తే పొంగిపోవద్దు.. ఓటములకు కుంగిపోవద్దు.. గెలిచినపుడు ఆకాశానికి ఎత్తిన వాళ్లే.. కీలక సమయాల్లో ఓడిపోతే విమర్శలు, తిట్లతో ఆటగాళ్ల ఆత్మవిశ్వాసం అధఃపాతాళానికి జారుకునేలా చేస్తారు. అయితే, అలాంటపుడే రెట్టించిన ఆత్మవిశ్వాసంతో గోడకు కొట్టిన బంతిలా తిరిగి వస్తే.. సూపర్ కదా! 2011లో తాము కూడా ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొన్నామని టీమిండియా మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ అన్నాడు. వన్డే వరల్డ్‌కప్ టోర్నమెంట్లో తాము చేసిన తప్పిదాల వల్ల విమర్శల పాలయ్యామని.. అయితే, సచిన్ టెండుల్కర్ వాడ్‌కోచ్ గ్యారీ కిర్‌స్టన్ తమ స్ఫూర్తిదాయక మాటలతో ఆత్మవిశ్వాసం నింపారని తెలిపాడు.

**ఈసారి ఎలాగైనా కప్ గెలవాలి**

కాగా మహిళల ఐసీసీ వన్డే వరల్డ్‌కప్-2025కి ఈ ఏడాది శ్రీలంకతో కలిసి భారత్ ఆతిథ్యం ఇస్తున్న విషయం తెలిసిందే. సెప్టెంబరు 30- నవంబరు 2 వరకు జరిగే ఈ టోర్నీలో హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత జట్టు ఈసారి ఎలాగైనా కప్ గెలవాలనే పట్టుదలతో ఉంది. మన మహిళల జట్టు ఇప్పటి వరకు ఒక్క ఐసీసీ ట్రోఫీ కూడా అందుకోలేదు. 2005, 2017 వన్డే వరల్డ్‌కప్ టోర్నీల్లో ఫైనల్ వరకు చేరినా రన్నరప్‌తోనే సరిపెట్టుకుంది. అయితే, ఈసారి పాత తప్పిదాలు పునరావృతం చేయకుండా గెలిచి తీరతామని కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ధీమా వ్యక్తం చేసింది. ఈ మెగా టోర్నీ ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం జరిగిన ఈవెంట్లో యువరాజ్ సింగ్ కూడా పాల్గొన్నాడు.




**అప్పుడు మాపై తీవ్ర వ్యతిరేకత**

ఈ సందర్భంగా భారత మహిళా క్రికెట్ జట్టులో ఆత్మవిశ్వాసం నింపేలా.. 2011 నాటి పరిస్థితుల గురించి యువీ పంచుకున్నాడు. "అప్పటికి ఏ క్రికెట్ జట్టు కూడా సొంతగడ్డపై ఐసీసీ ట్రోఫీని గెలవనే లేదు. అంతేకాదు 28 ఏళ్లుగా భారత్ మళ్లీ వరల్డ్‌కప్ దక్కించుకోలేదు. కాబట్టి అప్పుడు మా పరిస్థితి ఎలా ఉండి ఉంటుందో మీరు అర్థం చేసుకోవచ్చు. ఇంగ్లండ్‌తో మ్యాచ్ టై చేసుకున్నాం.. ఈ తర్వాత సౌతాఫ్రికాతో గెలిచే మ్యాచ్‌లో ఓటమిపాలయ్యాం. అప్పుడు మాపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది.

**టీవీ చూడొద్దు.. హెడ్‌ఫోన్లు ఆన్‌లో పెట్టుకోండి**

ఆ సమయంలో సచిన్ టెండుల్కర్, కోచ్ గ్యారీ కిర్‌స్టెన్ చెప్పిన మాటలు నాకు ఇంకా గుర్తున్నాయి. 'మనం ఈ టోర్నమెంట్లో విజయం సాధించాలంటే ఈ పనులు తప్పక చేయాలి.. మొదటిది.. ఎవరూ కూడా టీవీ చూడొద్దు. అంతేకాదు.. ఎవరూ వార్తా పత్రికలు చదవొద్దు. అంతేకాదు గ్రౌండ్‌కు వెళ్లే సమయంలో మీ హెడ్‌ఫోన్లు ఆన్‌లో పెట్టుకోండి. కేవలం ఆట మీద మాత్రమే దృష్టి సారించండి. ఆ తర్వాత మళ్లీ డ్రెసింగ్‌రూమ్‌కు వెళ్లే సమయంలో హెడ్‌ఫోన్స్ ఆన్ చేసుకోండి.

**ధోని సేనదే ట్రోఫీ**

బయటి నుంచి వచ్చే మాటలను మీరు పట్టించుకోవద్దు. అలాంటపుడే మనం అనుకున్న ఫలితాన్ని రాబట్టగలుగుతాం' అని చెప్పారు" అని యువీ పేర్కొన్నాడు. ఇక దిగ్గజాల సూచనను పాటించిన ధోని సేన ఫైనల్‌కు చేరడమే కాదు.. శ్రీలంకను వాంఖడేలో ఓడించి నాటి వన్డే వరల్డ్‌కప్‌ను సొంతం చేసుకుంది కూడా!!.. నాటి ఈ టోర్నీలో యువీ ఆద్యంతం అద్భుతంగా ఆడి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు అందుకున్నాడు.

## క్రీడా వాయిస్

### టెస్ట్ క్రికెట్‌లో సరికొత్త చరిత్ర



డిజిటల్ వీక్షణకు సంబంధించి టెస్ట్ క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించబడింది. భారత్, ఇంగ్లండ్ మధ్య టెండూల్కర్-ఆండర్సన్ ట్రోఫీ-2025లో భాగంగా జరిగిన చివరి టెస్ట్ మ్యాచ్‌ను (చివరి రోజు ఓ దశలో) ప్రముఖ డిజిటల్ ప్లాట్‌ఫాం ద్వారా రికార్డు స్థాయిలో 13 మిలియన్ మంది వీక్షించారు. డిజిటల్ వీక్షణలో ఇది ఆల్‌టైమ్ రికార్డు. గతంలో ఏ టెస్ట్ మ్యాచ్‌కు ఒకేసారి ఇంత వ్యూయర్‌షిప్ దక్కలేదు. ఈ మ్యాచ్ డిజిటల్ వ్యూయర్‌షిప్ రికార్డులను తిరగరాసింది. నరాలు తెగే ఉత్కంఠ మధ్య సాగిన ఈ మ్యాచ్‌లో భారత్ ఇంగ్లండ్‌ను 6 పరుగుల స్వల్ప తేడాతో ఓడించి 5 మ్యాచ్‌ల సిరీస్‌ను 2-2తో డ్రా చేసుకుంది. చివరి రోజు (ఆగస్ట్ 4) ఇంగ్లండ్ గెలుపుకు 35 పరుగులు అవసరమైన దశలో (చేతిలో 4 వికెట్లు ఉండగా) భారత పేసర్ మహ్మద్ సిరాజ్ అద్భుతం చేశాడు. గెలుపు కోసం సర్వశక్తులు ఒడ్డి (3 వికెట్లు తీసి) టీమిండియాకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు.

**రికార్డులు బద్దలు**

టెండూల్కర్-ఆండర్సన్ ట్రోఫీ-2025లో ఒక్కో మ్యాచ్ ఒక్కో ప్రత్యేక అనుభూతిని మిగిల్చింది. ఈ సిరీస్‌లోని ఐదు మ్యాచ్‌లు చివరి రోజు వరకు ఉత్కంఠగా సాగాయి. టెస్ట్ క్రికెట్‌లో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ రాలేదు. దీన్ని బట్టి చూస్తే భారత్, ఇంగ్లండ్ మధ్య పోటీ ఏ రేంజ్‌లో సాగిందో ఇట్టే అర్థమవుతుంది. నువ్వా-నేనా అన్నట్లు సాగిన ఈ సిరీస్‌ను విశ్వవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు వేర్వేరు మాధ్యమాల ద్వారా రికార్డు స్థాయిలో వీక్షించారు. డిజిటల్‌కు సంబంధించి ఈ సిరీస్ ఆల్‌టైమ్ రికార్డులను బద్దలు కొట్టింది. ఈ సిరీస్‌ను జియో హాట్‌స్టార్ ద్వారా 170 మిలియన్లకు పైగా వీక్షించారు. డిజిటల్ ప్లాట్‌ఫాం చరిత్రలో ఏ టెస్ట్ సిరీస్‌ను ఇంత మంది వీక్షించలేదు. డిజిటల్‌లో అత్యధిక రీచ్‌ను దక్కించుకున్న సిరీస్‌గా టెండూల్కర్-ఆండర్సన్ ట్రోఫీ-2025 చరిత్రలో నిలిచిపోతుంది.



# ‘కోర్ట్’ శ్రీదేవికి పెళ్లయిపోయిందా? ఇది అసలు నిజం



ఈ ఏడాది వచ్చిన హిట్ సినిమాల్లో ‘కోర్ట్’ ఒకటి. తక్కువ బడ్జెట్‌తో తీసిన ఈ చిత్రం శ్రీదేవి అనే అమ్మాయి మంచి ఫేమ్ తెచ్చుకుంది. ఇప్పుడు అదే ఊపులో తమిళంలో ఒకటి, తెలుగులో ఒకటి రెండు చిత్రాలు చేస్తోంది. కొన్నిరోజుల క్రితమే సొంతంగా కారు కూడా కొనుక్కుంది. ఆ ఫొటోలు సోషల్ మీడియాలో బాగానే వైరల్ అయ్యాయి. ఇప్పుడు ఏకంగా ఈమెకు పెళ్లయిపోయిందనే టాక్ వినిపిస్తుంది. ఇంతకీ ఏంటి విషయం? శ్రీదేవి.. రీసెంట్‌గానే రాఖీ పండగని సెలబ్రేట్ చేసుకుంది. తన సోదరుడి చేతికి రాఖీ కట్టింది. ఆ వీడియోని తన ఇన్ స్టాలో పోస్ట్ చేసింది. అయితే నెటిజన్లు ఈ వీడియో చూసి ఊరుకోకుండా.. ఈమె మెడలో పసుపు తాడు ఉందేంటి అని మాట్లాడుకోవడం మొదలుపెట్టారు. ఏంటి ఈమెకు పెళ్లయిపోయిందా? ఇదెప్పుడు జరిగిందా? అని చాలా డిస్కషన్ నడుస్తోంది. అయితే అసలు సంగతి ఇది కాదు. రాఖీ పండగ శనివారం కాగా.. అంతకు ముందు రోజు తెలుగు రాష్ట్రాల్లో శ్రావణ శుక్రవారం సందడి కనిపించింది. అలా శ్రీదేవి ఇంట్లో కూడా వరలక్ష్మి వ్రతం చేసుకున్నారు. ఈ పూజ తర్వాత పసుపు తాడుకి కట్టిన కాసు(కాయిన్) మెడలో వేసుకుంది. అయితే దీన్ని తాళిబొట్టుగా పొరబడిన నెటిజన్లు.. పెళ్లయిపోయిందా అని కామెంట్స్ పెడుతున్నారు. ఇది అసలు సంగతి!



# ఎన్టీఆర్ విలన్ కాదా.. వార్2లో మరో స్టార్ విలన్.?

అగ్రనటులు ఎన్.టి.ఆర్, హృతిక్ రోషన్ కలిసి నటించిన ‘వార్ 2’ సినిమా మరో రెండు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ మూవీపై ఇప్పటికే భారీ అంచనాలు ఉండగా.. ఈ సినిమాతో ఎన్టీఆర్ బాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నాడు. అయితే ఈ సినిమాలో ఎన్టీఆర్ ప్రతినాయకుడి పాత్రలో కనిపించబోతున్నట్లు అందరూ అనుకుంటున్న విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ వైరల్‌గా మారింది. ఈ సినిమాలో హృతిక్‌తో కథానాయకుడిగా నటిస్తుండగా.. తారక్ విలన్ అని అనుకున్నారు. కానీ తారక్ కూడా మంచి షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. అలాగే ఈ చిత్రంలో ప్రధాన విలన్ పాత్రలో ‘యానిమల్’ సినిమాతో సంచలనం సృష్టించిన బాబీ డియోల్ నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఇదే నిజమైతే నందమూరి అభిమానులకు పండగే అని చెప్పవచ్చు. ఇన్నిరోజులు తారక్ విలన్ అని నిరాశలో ఉన్న అతడి అభిమానులు ఈ వార్తతో ఊపిరి పీల్చుకుంటున్నారు. అయితే దీనిపై క్లారిటీ రావాలంటే సినిమా వచ్చే వరకు వెయిట్ చేయాల్సిందే.



# అజయ్ దేవ్‌గన్ పిలిస్తేనే వచ్చాడు

## ధనుష్‌తో రిలేషన్‌షిప్ వార్తలపై మృణాళ్ ఠాకూర్

తెలుగు, తమిళంతోపాటు హిందీ భాషల్లో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న స్టార్ యాక్టర్ల జాబితాలో టాప్‌లో ఉంటారు మృణాళ్ ఠాకూర్, ధనుష్. ఈ ఇద్దరు ప్రస్తుతం తమ తమ సినిమాలతో బిజీగా ఉన్నారని తెలిసిందే. అయితే ఈ ఇద్దరూ డేటింగ్‌లో ఉన్నారంటూ కొన్ని రోజులుగా నెట్టింట పుకార్లు షికారు చేస్తున్నాయి. కొందరు సోషల్ మీడియా యూజర్లు ఏకంగా మృణాళ్ ఠాకూర్ %ూజూశీఱటఎ% మ్యూజిక్ ప్లేలిస్టును వీరిద్దరి లిలేషన్‌షిప్‌కు సాక్ష్యంగా చూపిస్తూ కామెంట్స్ చేస్తున్నారు. ఈ వార్తలపై ఫైనల్‌గా మృణాళ్ ఠాకూర్ స్పందించింది. కోలీవుడ్ మీడియాతో చేసిన చిట్‌చాట్‌లో డేటింగ్ వార్తలపై స్పష్టత ఇచ్చింది. తనపై వస్తున్న పుకార్ల గురించి తెలుసునన్న మృణాళ్ ఠాకూర్.. ఆ పుకార్లు చాలా ఎంటర్‌టైనింగ్‌గా, నవ్వొచ్చేలా ఉన్నాయని చెప్పింది. ‘మేమిద్దరం స్నేహితులం. ధనుష్ నాకు మంచి స్నేహితుడు. కేవలం అజయ్ దేవ్‌గన్ ఆహ్వానించడం వల్లే సన్నాఫ్ సర్దార్ 2 ఈవెంట్‌లో పాల్గొన్నాడని.. ధనుష్‌కు తాను ఇన్విటేషన్‌ను పంపలేదని స్పష్టం చేసింది మృణాళ్ ఠాకూర్. ఎవరూ కూడా ఆ విషయాన్ని అపార్థం చేసుకోవద్దని’ చెప్పింది. ఈ కామెంట్స్‌తో ఇద్దరి మధ్య ఎలాంటి రిలేషన్‌షిప్ లేదని క్లారిటీ ఇచ్చేసింది మృణాళ్ ఠాకూర్. మృణాళ్ ఠాకూర్ ప్రస్తుతం తెలుగు, హిందీ బైలింగ్యువల్ ప్రాజెక్ట్ డెకాయిట్ సినిమాలో నటిస్తోంది. దీంతోపాటు హిందీలో మూడు సినిమాలు, తెలుగులో మరో మూవీ చేస్తోంది. ఇటీవలే కుబేర సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ధనుష్.. ప్రస్తుతం ఇడ్లీ కడైతోపాటు పలు సినిమాలను లైన్‌లో పెట్టాడు. ధనుష్, ఆనంద్ ఎల్ రాయ్ కాంబోలో వస్తోన్న తేరే ఇష్క్ మే మూవీ షూటింగ్ ముగింపు పార్టీలో మృణాళ్‌ఠాకూర్ కనిపించడంతో మొదటిసారి ధనుష్‌తో ఈ భామ రిలేషన్‌షిప్‌లో ఉన్నట్టు వార్తలు తెరపైకి చ్చాయి. అయితే మరోసారి సన్నాఫ్ సర్దార్ 2 ఈవెంట్‌లో ధనుష్ కనిపించడంతో ఆ పుకార్లు మరోసారి హల్ చల్ చేశాయి.




# కింగ్డమ్’తో ఆకట్టుకున్నాడు.. ఇప్పుడు ఇలా

ప్రస్తుతం రాజమౌళితో సినిమా చేస్తున్న మహేశ్ బాబు.. ఆ బిజీలో ఉన్నాడు. మరోవైపు నిర్మాతగా కొత్త మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఈ మేరకు డీటైల్స్ బయటపెట్టారు. ‘కేరాఫ్ కంచరపాలెం’ ఫేమ్ వెంకటేశ్ మహా చాన్నాళ్ల తర్వాత మళ్లీ దర్శకత్వం చేస్తున్నాడు. ఇంతకీ ఈ మూవీ సంగతేంటి? హీరో ఎవరు? టాలీవుడ్‌లో హీరో కమ్ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా గుర్తింపు తెచ్చుకున్న సత్యదేవ్.. ఇటీవలే ‘కింగ్డమ్’లోనూ హీరోకి సరిసమానంగా ఉండే నెగిటివ్ టచ్ ఉన్న పాత్రలో ఆకట్టుకున్నాడు. ఇప్పుడు వెంకటేశ్ మహా దర్శకత్వంలో కొత్త సినిమా చేయబోతున్నాడు. దీనికి ‘రావు బహదూర్’ అనే టైటిల్ ఫిక్స్ చేయడంతో పాటు ఫస్ట్ లుక్ కూడా వదిలారు. సత్యదేవ్.. ‘రావు బహదూర్’ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో డిఫరెంట్‌గా కనిపించాడు. చెప్పాలంటే గుర్తుపట్టడం చాలా కష్టం. ముసలి రాజు గెటప్‌లో అస్సలు గుర్తుపట్టలేనట్లు ఉన్నాడు. ‘అనుమానం పెనుభూతం’ అనే ట్యాగ్ లైన్‌తో ఈ మూవీ తీస్తున్నారు. వచ్చే ఏడాది వేసవిలో రిలీజ్ చేస్తున్నట్లు కూడా ప్రకటించేశారు. గతంలో సత్యదేవ్-వెంకటేశ్ మహా ‘ఉమామహేశ్వర ఉగ్రరూపశ్య’ అనే మూవీ చేశారు. కాకపోతే అది రీమేక్. ఇప్పుడు ఒరిజినల్ కంటెంట్‌తో వస్తున్నారు. ఈసారి ఏం మ్యాజిక్ చేస్తారో చూడాలి?

# జాన్వీ కపూర్ ‘పరమ్ సుందరి’ ట్రైలర్ చూశారా.!

బాలీవుడ్ యువ నటులు జాన్వీ కపూర్, సిద్ధార్థ్ మల్హోత్రా జంటగా నటిస్తున్న తాజా చిత్రం ‘పరమ్ సుందరి’ ఈ సినిమాకు తుషార్ జలోటా దర్శకత్వం వహిస్తుండగా.. మ్యాడాక్ ఫిల్మ్స్ బ్యానర్‌పై దినేశ్ విజన్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 29న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే పంజాబీ, మలయాళీ ప్రేమకథాగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. ప్రస్తుతం ఆకట్టుకుంటున్న ఈ ట్రైలర్‌ను మీరు చూసేయండి. ఈ చిత్రంలో సంజయ్ కపూర్, మంజ్యోత్ సింగ్, రెంజి పనీకర్ వంటి నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.




VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com